


ఆంధ్రసచిత్రవార

పత్రిక

11-10-61



వరంగల్ వెయ్యిస్తంభాల మండపంలో నంది

ఫోటో:- వై. సావిత్రి (సికింద్రాబాదు)

ఉత్తరాలు

ఎప్పుడూ ఇంతే

నవ్వడం సులభమే నవ్వించడమే కష్టము కార్టూన్సు, అందులో హాస్యాన్ని పుట్టించే కార్టూన్సు వేయడం సహజాతమైన కళ. ప్రతిభావంతులైన శంకర్‌గారు 'శతకార్టూనోత్సవము' జరుపుకొన్న సందర్భములో మా అభినందనలే చిరు కానుకలుగా భావించాలని వారికి మనవి చేస్తున్నాము వారి కళా సృష్టిని పత్రికాముఖమున వెల్లడించి 'శత కార్టూనోత్సవము' జరిపిన ఆంధ్రుల అభిమాన వార పత్రికకు మా మనఃపూర్వక శుభాకాంక్షలనందజేస్తున్నాము

గొల్లపూడి రాఘవయ్య (విజయనగరం)

* * *

చిన్న సందేహము నన్ను పీడించుచున్నది ముఖచిత్రములో అణాఇచ్చినట్టు వ్రాసినారుకాని మధ్య పేజిలో అర్ధణా ఇస్తున్నట్టు వ్రాసినారు. మొదలు అణా ఇచ్చిన తరువాత మధ్యపేజిలో అర్ధణా ఇవ్వటము అర్ధము కావటములేదు ఇదిముద్రారాక్షసమా లేక శతకార్టూనోత్సవం సంతోషంలో మరచిపోయినారా

మోహన్ (విజయవాడ)

నిజమే సందోయ్! మాకూ అర్థం కావటం లేదు

* * *

ఏసిఏసిఏంది "ఎప్పుడూఇంతే"వి
ఇంకనైన చాలు శంకరయ్యా!
ఆడవాళ్ళగోడు అట్టిట్ట బోదయ్యా!
వదలబోము నిన్ను వంటపనికి!!

కుమారి పి ప్రమీల (కోట)

* * *

శంకర్ బ్రహ్మచారి అని మీరు వ్రాశారే? అదికాదు అనుకుంటె, ఆమె మరి బొమ్మలన్ని చూపెట్టి కేకలు ఎందుకు పెడ్తుంది

కె. రాంబాబు (మచిలీపట్నం)

* * *

శంకర్‌గారు ఆ చిత్రకారుడ్ని ఆ విధముగా బాధించుట నాకు చాలా విచారముగా ఉన్నది కాని ఇది చూచిన వడతులకు తృప్తిగా వుంటుందని నా భావన

బంకా అప్పారావు (విజయవాడ)

* * *

"తెలుగు వెలుగుల్ని" 75 తోనే విరమించినా "ఎప్పుడూఇంతే" శత చిత్రోత్సవం జరిపించిన శ్రీ శంకర్‌గారికీ, మీకూ శతాధిక వందనములు

చలమలసెట్టి పాండురంగారావు (చిలకలపూడి)

* * *

శంకర! పాటకలోక వ
ంకర! శ్రీకర! శుభకర! శతకార్టూన్ సా
శంకర! వనితాలోక భ
యలంకర! జోహారు లివిగో యనువమధీరా!

కె. రఘునాథన్ (నరసింగాపురం)

మనమూ-మనరాష్ట్రం

మంత్రివర్గము సమిష్టిబాధ్యత కలిగి ఉండవలెనని పార్లమెంటరీ ప్రజాస్వామ్యవద్ధతిలో నిర్దేశించబడినది. దీనికి వ్యతిరేకంగా ఆంధ్రలో మంత్రులు, ముఖ్యమంత్రిపై, ముఖ్యమంత్రి మంత్రులపై విభిన్న ప్రకటనలు కావించడం పరిపాటి ఈ పద్ధతి ఏ ఇతర రాష్ట్రాలలోనులేదు శ్రీకామరాజనాడార్, శ్రీ చావన్ మొదలైనవారు తమ ప్రభుత్వాలను కట్టుదిట్టంగా సాగిస్తున్నారు. ఆంధ్రలో పరిస్థితి భిన్నంగా వుంది మంత్రుల అభిప్రాయాలు ముఖ్యమంత్రిగాని, ముఖ్యమంత్రి అభిప్రాయాలు మంత్రులుకాని తెలుసుకోలేకపోతున్నారు మంత్రులందరిని ముఖ్యమంత్రి సమరసభావంతోచూడడంలేదేమో అనిపిస్తుంది

సుధాకర్ (హైదరాబాద్)

* * *

కాంగ్రెస్‌పార్టీ ఏది చేసినా ఆర్భాటంగా చేస్తుందని 'కౌండిన్య' రాశారు. 'కాంగ్రెస్' కూడా కేవలం ఒక రాజకీయపక్షం అనే విషయం గుర్తు ఉంచుకుంటె ఇంత వ్యంగ్యం అనవసరమేమో వదవిలో లేకపోతే ఎటువంటివారూ తమ ఆశయాలను నెరవేర్చలేరుకదా! ఏదోవిధంగా ఎన్నికలు గెలిచినట్లయితే, తర్వాత కార్యసాధనం సులభమవుతుంది మనదేశం స్వతంత్ర మవటానికిముందు ఉన్న 'కాంగ్రెస్'కీ నేడు మనం చూస్తున్న కాంగ్రెస్‌కీ భేదం ఉన్నది కాని జాగ్రత్తగా ఆలోచించిచూస్తే ఇది ఎంతైనా అవసరమనిపించకతప్పదు

వై. రామారావు (కడప)

చిత్రసమీక్ష

27—9—61 వ తేదీ సంచిక 49 వ పేజీలో "కలసివుంటే కలదుసుఖం" లో సావిత్రి, రామారావు అని వ్రాసినారు మూడవ వ్యక్తి డాక్టర్‌గారుగా ఎవరు? ఎ నాగేశ్వరరావా?

డి ఎ పాపన్నగుప్త (కడప)

కాదు

కార్టూన్లు

ఝుమిటీ—సీనియర్‌స్టార్‌గారా—నమస్తే—సలహో సరళంగా మనసుకునచ్చి మంది మెచ్చేదిగ వుందండోయ్

మల్కార్జున్, రఘు (కొంయిన్‌జార్)

* * *

తెలుగు వెలుగులు" అపేసినలోటు కార్టూన్‌లు తీర్చాయా అనిపించింది నిజానికి చిత్ర వ్యక్తులలో 'ఆర్క్' వెలిగే అధికం కాని కనీసం దానినైనా చూసే అవకాశం ఇంత చక్కటి బొమ్మల ద్వారా కలిగిస్తున్నందులకు శ్రీ బాపుగారికి అభినందనలు

పి సుబ్బారావు (అమలాపురం)

* * *

బ్రహ్మాండంగా ఉన్నాయి సినిమా 'ఫాన్'లకే గాక తదితరులకు కూడా ఇవి మనోల్లాసమును చేకూరుస్తాయనడంలో సందేహంలేదు కార్టూన్‌లకు నిజంగా 'ట్యూన్'లు కట్టే ఏర్పాటు చేస్తారా?

సి. హెచ్. యం అవధాని (చిత్తూరు)

* * *

ఉత్తరాలు

సినిమా ప్రముఖుల్ని పరిచయం చేయడానికిమీరు ప్రారంభించిన కార్టూన్యనులు శీర్షిక ఆకర్షణీయంగా ఉన్నది. కాని అదేంఖర్మోగాని బొమ్మకు 'క్రైటన్'గా వ్రాస్తున్న 'కవిత్వాన్ని'' అర్థం చేసుకోటం నాలాంటి వారికి సాధ్యం కావటంలేదు. ఏదో తమాషాగా చదువుకొని ఆనందించవలసిన దానికి నిఘంటువులు దగ్గరుంచుకోమంటే ఎలా చెప్పండి! ఇకనైనా కొంచెం సులభంగా ఉండేట్లు చూడగలరని ఆశిస్తున్నాను.

డి. అప్పలస్వామి (విజయనగరం)

* * *

కథలు

''శకటయోగం'' కథ చాల బాగుంది. అందులో నాగరాజువంటి నవయువకుడు బెంగుళూరువంటి మహానగరంలో సైకిలువంటి శకటం నేర్చుకొని మమ్మల్ని ఆశ్చర్యంలో ముంచేసాడునుండి. వాకాటి వారికి మా ధన్యవాదాలు. జై సైకిలు వాహనం.

కె వి డి వి రాన్స్ (భువనేశ్వరం)

* * *

ఆదివిష్ణుగారు వ్రాసిన ''పరాజిత'' కథారచన చక్కగాసాగింది. కావలసిన వానిని (బావయగురావును) కాలదన్ని విశ్వంను వివాహమాడిన పార్వతికి పట్టిన దుర్గతి ప్రేమలోకములో విహరించే కన్యారత్నము లకు మేలుకొలుపు గావించగలదనిభావించుచున్నాను.

వి. యం రావు (హైద్రాబాదు)

* * *

4–9–61 వ తేదీ పత్రికలో 'పాలకొల్లు' పాటకుడు 'స్నేహం' కథ గురించి కాఫీ త్రాగాక ఇడ్లీ తింటారా' అని వ్రాశారు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు అలాంటివాళ్ళు చాలామంది ఉన్నారు.

మంగళంపల్లి రామకృష్ణ (మద్రాస్)

* * *

చాలరోజులుగా శ్రీ సి. రామచంద్రరావుగారి రచనలకు ఎదురు చూస్తున్నాము. ఇన్నాళ్ళకి ఆయన రచన ''గాలిదేవర'' సాక్షాత్కరించింది. ఆయన ఇతర కథలు ''నల్లతోలు'' మొదలైనవాటి వలెనే ఇది కూడ అమోఘంగా ఉంది కాఫీ ఎస్టేట్‌ను కళ్ళకుకట్టినట్టు సహజంగా చిత్రీకరించారు. రచయిత రామచంద్రరావుగారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు

సి యస్. రావు (విజయవాడ)

* * *

''తెలిసిన రహస్యం'' కథ చాలా బాగుంది అత్తవారు అది పెట్టలేదు, ఇది పెట్టలేదంటూ పెళ్ళాలను సాధించే అల్లుళ్ళు, రామంలాంటివారినిచూసి మార్పుచెందితే బాగుండును.

శ్రీమతి రాధారాఘవ్ (రాజమండ్రి) ★

బుధవారం: 11-10-61
ప్లవసం॥ ఆశ్వయుజ శుద్ధ విదియ
సంపుటము : 54 సంచిక : 5

స్థాపితము:
1908

*

ముఖ్యసంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*


విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★

లోకంపోకడ



'మా పార్టీ ఎన్నికల ప్రణాళికనుగూర్చి నీ అభిప్రాయం ఏమిటి?'

"మన పెళ్లికిముందు మీరు నాకిచ్చిన వాగ్దానాలవంటివే అందులోనూ ఉన్నాయి. పెళ్లి అయిందే తడవుగా వాటిలో అధిక భాగం మీరు మర్చిపోయారు."

ఆంధ్రసచిత్రవారపత్రిక


వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు


విషయానుక్రమణిక

ముఖచిత్రం: హిందీతార మీనాకుమారి.

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి

'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి సెప్టెంబరు 30 వ తేదీనాటికి రు. 53,256=91 వసూలు అయింది. యథాశక్తి విరాళాలు ఇచ్చి, ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము.


అకాలీల వత్తిడి
వచ్చే ఎన్నికలు
వర్షాకాలంలో కప్పల బెక బెక
మన రాజకీయ పక్షాలు
ఎన్నికల ప్రణాళికలు
మీకే కాదు! మేమూ పట్టగలం
శ్రీ యం. ఎన్. ధేబర్ ఇటీవల సౌరాష్ట్రంలో మాజీ సంస్థానాధీశులను కలుసుకున్నారు
సౌరాష్ట్రంలోని మాజీ సంస్థానాధీశులు
ఆయన వెంట పడుతోంది!



న్యూఢిల్లీలో సెప్టెంబరు 28 నుంచి మూడురోజులపాటు జరిగిన జాతీయ సమైక్యతా మహాసభకు ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపారు.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

కటాంగా వ్యవహారంపై సమితివర్గాల వ్యాఖ్యానం: చక్కెరపరిశ్రమ 'బుద్ధిమంతుల' హిరణ్యాక్షవరాలు

విమానప్రమాదంలో, ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ హామర్‌షీల్డ్ మరణించారన్న వార్త న్యూఢిల్లీలో విభ్రాంతి కల్గించింది దురాలోచనలు కల కొన్ని పాశ్చాత్యదేశాలకు, కమ్యూనిస్టు రాజ్యాలకు తప్ప, హామర్‌షీల్డు మృతి ప్రపంచ మంతటికి విషాదహేతువు అయింది. శాంతి సంరక్షణకు ఆత్మబలిదానం చేసినవాడుగా శ్రీ హామర్‌షీల్డ్ చరిత్రలో నిలుస్తారు. కమ్యూనిస్టులుమాత్రం ఒక ప్రక్క అణ్వస్త్రాలు ప్రేలుస్తూనే శాంతికి జరగబోయే ప్రమాదాన్నిగూర్చి ప్రసంగిస్తుంటారు ప్రపంచశాంతికోసం, ముఖ్యంగా కాంగోపరిస్థితులు చక్కబెట్టడంకోసం హామర్‌షీల్డ్ తమ ప్రతిష్ఠను చివరకు ప్రాణాన్నికూడా ధారపోశారు మరి అన్నీ త్యాగంచేసిన మన ప్రధానిలాంటి ప్రముఖవ్యక్తికి, హామర్షెల్డ్ మృతిపట్ల అనిర్వచనీయమైన ఆఘాతం తగిలిందంటే ఆశ్చర్యమేముంది ?

హామర్‌షీల్డ్ కాంగోలో ఆవిధంగా మరణించాల్సి రావటం మరీ శోచనీయమైన విషయమని శ్రీ నెహ్రూ అన్నారు "ఈ సంఘటన నిజంగా ప్రమాదంవల్ల జరిగిందో లేక విద్రోహచర్యో నాకు తెలియదు. ఇప్పటి పరిస్థితినిబట్టి చూస్తే అక్కడ ఏమైనా జరగొచ్చనిపిస్తున్నది". ఈ ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకొన్న వ్యక్తి, విమానం కూలిపోకముందు విమానంలో అనేకం ప్రేలుడులు సంభవించాయని అన్నారు సమితి రక్షక దళోద్యోగి (పేరు తెలియదు) ఒకరు, విమానం కూలిపోయే ముందు ఒక పెద్ద ప్రేలుడు, తరువాత మరి కొన్ని చిన్నప్రేలుళ్ళు జరిగాయని అన్నారు.

వాషింగ్టన్‌లోని సమితి సమాచారశాఖ డైరెక్టరు ఇలా ప్రకటించారు : "కటాంగా స్వాతంత్ర్యాన్ని సంరక్షించేందుకు సామ్రాజ్యవాదశక్తులు కంకణం కట్టుకున్నవి వీరికి నాయకుడు సర్ రాయ్ వెలెన్‌స్కీ. ఈయన" బ్రిటను ఏర్పాటుచేసిన మధ్యాఫ్రికా సమావేశం ప్రధాన మంత్రి.

డైరెక్టరు ఇంకా ఇలా అన్నారు · "టాంగన్యీకా గనుల కంపెనీ, రొడీషియాలోను, దాని చుట్టుపట్లదేశాల్లో పనిచేస్తోంది అసలు ఈ సంస్థ మరొక కంపెనీకి అనుబంధసంస్థ అని చాలామందికి తెలియదు అమెరికా కోటీశ్వరులు చాలామంది ఈ కంపెనీలో వాటాదార్లు "

కాంగోలో బ్రిటిష్ గనుల కంపెలు బ్రిటిష్ ప్రజలలో పలుకుబడి సంపాదించటానికి ప్రయత్నిస్తున్నట్లుకూడా మన ప్రధానమంత్రి ఇటీవల పత్రికావిలేఖరుల సమావేశంలో సూచనప్రాయంగా పేర్కొన్నారు. వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలుకూడా ఈ విషయాన్నే బలపర్చాయి. టంగన్యీకా గనుల కంపెనీకి కటాంగాలో రాగి, వజ్రాల గనులున్నాయి. ఇప్పటి గంద్రగోళాని కంతటికీ ముఖ్యకారణం ఇదే. బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు కొందరు ఈ సంస్థలో వాటాదార్లుకూడా సమితిచర్యకు బ్రిటన్ చూపుతున్న ప్రాతికూల్యానికి కారణమేమిటో దీన్నిబట్టి ఊహించుకోవచ్చు "

కుట్రవల్ల అయితేనేమి, ప్రమాదవశాత్తు అయితేనేమి హామర్‌షీల్డ్ మరణించారు ఈ విమాన ప్రమాదానికి కారణా లేవైతేనేంగనక, దీనివల్ల రష్యా ఉద్దేశం నెరవేరింది హామర్‌షీల్డును తొలగించాలనేకదా అసలు, రష్యా ఉద్దేశ్యం ఇప్పుడు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు వ్యతిరేకులు, తటస్థులతో 'మూడుమొహాల' కార్యదర్శిని ఏర్పాటు చేయాలని రష్యా పట్టుబట్టవచ్చు అయితే ఈ కోరికకు బెల్‌గ్రేడ్ సమావేశం మద్దతివ్వలే దనేది అందరికీ తెలిసిందే

* * *

ఈవారం ఇక్కడ మూడు సమావేశాలు జరిగాయి మూడిట్లోను అవాస్తవికవాతావరణం కనిపించింది

ప్రస్తుతం ఉన్న పరిశ్రమల నిర్వహణకు కావలసిన యంత్రపరికరాలు దిగుమతిచేసుకోవాలా, లేక కొత్తపరిశ్రమల ఏర్పాటుకు కావలసినవాటివి

(62-వ పేజీ చూడండి)



ఇక్క ముక్కలో చంద్రశేఖరం సావిత్రిని ప్రేమించాడు. అది ఏమిటి—'తొలిచూపు' కన్నా ముందుగానే ప్రేమించాడు. అంటే అది మామూలు తరం ప్రేమలమీద కొన్ని ఆకులు ఎక్కువ చదువుకున్నటువంటి ఒకటోరకమైన ప్రేమ !

మొదటి ముక్కలోనే సంగతి అర్థమైపోయినా అది ఎట్లా జరిగిందో తెలుసుకోకపోతే బావుండదు!

ఒకనాటి ఉదయం స్నానంచేసి డాబామీద నిలుచుని సావిత్రి జుట్టు ఆరబెట్టుకుంటూ వుంటే—రెండు తల వెంట్రుకలు గాలికి ఎగిరి, గాల్లోంచి ఎగిరి, ఆ మూలాన తాను సైకిలుపై పోతున్న చంద్రశేఖరం చొక్కాకు కొట్టుకుని కాస్సేపు అక్కడే నివాసం ఉండి తర్వాత జేబులో పడ్డాయి ఈ తతంగం అంతా శేఖరానికి తెలియక పోలేదు. తాను సూటిగా రోడులో పోతూవుండగా రెండు తల వెంట్రుకలు తనను తాకటం అతను ప్రత్యక్షంగా చూచాడు. తీసి దూరంగా పారేదాం అని తెగ ప్రయత్నించాడు. కుడిచెయ్యి వదిలి వాటిని తియ్యబోతే, సైకిలుబండి బాలన్సు తప్పి, ప్రక్కనే పోతూన్న జట్కాబండిని కొట్టుకోబోయింది. అట్లా ఆ ప్రయత్నం విఫలమైంది. ఇంక మళ్లీ ప్రయత్నిస్తే తాను 'సైకిలు నృత్యం' చేస్తున్నట్టు ఈ బాటసారులంతా అనుమానించి, ఆగిపోయి, చూసి, తనను తెగ మెచ్చేసుకోవటంలో కూడా పడవచ్చును. అంతాటి తల వెంట్రుకలు తీసి పారెయ్యటం కోసం తాను నడివీథిలో ఉచితంగా ఇంత 'నృత్య ప్రదర్శనం' ఇవ్వటం అనవసరం ! కాకపోయినా అవి వచ్చిన గాల్లోనే తిరిగి వెళ్లిపోతాయని సంబాళించుకున్నాడు. ఐతే అవి పోలేదు—శేఖరం జేబులో మకాం చేశాయి. శేఖరం మహా చిరాకుపడ్డాడు. వెనకా ముందూ చూసుకోకుండా, తానెవరయినదీ తెలుసుకోకుండా ఈ తలవెంట్రుకలు తన జేబులో దూరేటంత హక్కు గలవి ఎట్లా ఐనై ? తన ఇంటి గుమ్మం చేరుతూనే సైకిలు ఆపి, కోపంగా జేబులో చెయ్యిపెట్టి ఆ వెంట్రుకలను నిష్కర్షగా బయటకు లాగాడు లాగుతూనే అవతల విసిరె—య్య .... లే .... దు ..! చెయ్యి బ్రేక్ వేసింది ఆ తలవెంట్రుకలను గాని అతను అటు పారేస్తే కథే లేదని ఆ చేతికి తెలుసు. శేఖరం ఆ కేశద్వయాన్ని విస్మయంతో చూశాడు—"ఆహా ! ఇవి తల వెంట్రుకలా ! ఏమిటింత మెత్తగా ఉన్నవి. పరి

దంపి కొండల రంప్ప

ముఖములను కూడా వెదజల్లుతున్న. అహ్ ! ఈ కేశములే ఇంత అందముగా నున్నవే. ఇవి ధరించిన ఆ వనిత ఎట్టి అందగత్తెయో కదా ! ఆ లలన ఎట్టి సుకుమారియో గదా !"

శేఖరం ఆ రెంటినీ చేతులో వేసుకున్నాడు సైకిలు నౌఖరుకు నవ్వుచెప్పి 'స్టాండు' వెయ్యమని ఆజ్ఞయిచ్చి చరచరా లోపలకు పోయి శయనాగారం చేరి, పాత గుడ్డపేలిక ఒకటి తీసి తలకు కట్టుకుని పందిరి మంచంపై పవ్వళించాడు ! అతనికి ఒకటే ఆలోచన ! ఆ కేశరాజము లెవరివో తెలుసుకోవాలి. తెలుసుకొని ఆ మనోహరిని వివాహం చేసుకోవాలి. అంతదాకా ఈ 'తలకట్టు' విప్పకూడదు. అంతలోనే శేఖరం ఆ కట్టు తీసి గట్టుమీద పెట్టేశాడు. ఎందుకంటే, శ్మశానవాటికలో హరిశ్చంద్రుడల్లే ఈ తలగుడ్డతో రాకు వెళ్ళి ఆ అంగనను చూస్తే ఆమె నవ్వి వక్కలోపలకు పోయి తలుపేసుకుంటుంది. కాక పోయినా ఆమెను వివాహం చేసుకునేంతవరకూ మాత్రం అనవ్యాకరమైన ఈ 'రాజమకుటం' తన కెందుకు ?—

శేఖరం వాళ్ళమ్మ భోజనానికి లెమ్మంది. 'నాకు ఆకలి లేదు', అన్నాడు. 'తలనొప్పా' అందామె. అతను మాట్లాడలేదు. తల నొప్పయితేనే కట్టు కుంటారా యేమిటి ఈ కట్టు ! కాటికాపరిగా జీవించినంతకాలం హరిశ్చంద్రుడు కట్టుకున్నాడంటే అతనికి తలనొప్పనా అర్థం ! .... ఇనా ... ఎందుకో తన తల కట్టుకోనా అనిపించి.

"నేను తిన్ను" అన్నాడు.

వాళ్ళ నాన్నొచ్చాడు—బతిమాలాడు

"నాకొద్దు" అన్నాడు.

ఈ కుమారరత్నం అలుగుతున్నాడని వాళ్ళ కర్థమైంది గాని, ఎందుకో మాత్రం కాలేదు.

"నే నెవరిమీదా అలగలేదు. నా మనస్సేం బాగు లేదు. నన్నిట్లా ఒంటరిగా ఉండనివ్వండి. మీరు వెళ్ళండి..... వెళ్ళండి .... " అని గభాలున లేచి చరచరా వెళ్ళి దభాలున తలుపులు మూసేశాడు. మూసేసి వెనక్కు తిరిగి చూడగా వాళ్ళిద్దరూ లోపలే కనుపించారు. శేఖరం క్రూరంగా చూసి వెళ్ళి మంచంమీద పడ్డాడు. 'ఈ ముసలి దంపతులిద్దర్నీ శిక్ష వేయించి బందిఖానాలో పెట్టించాలి' అని కూడా అనుకున్నాడు. ఇంకా నాన్నపటేనా భార్యాభర్తలిద్దరూ అక్కడే వింతనీ, నెమ్మదిగా తలుపు గడియ తీసుకుని బయటికి వెళ్ళిపోయారు.

శేఖరం ఆ తలవెంట్రుకలను మరోసారి పరి

(5వ పేజీ చూడండి)



కథ కాని కథ

అబ్బాయి అలవాటు

(మొదటి బహుమతి రు. 10 లు)

ఈమధ్య మేము నెల్లిమర్ల వెళుతున్నప్పుడు బస్సులో జరిగిన సంఘటన ఇది. రామభద్రపురములో సుమారు పది సంవత్సరాల అబ్బాయి, వాళ్ళ అక్కగారు బస్సు ఎక్కారు. వారు మా ఎదుటి సీట్లో కూర్చున్నారు. వారిప్రక్క ఒక బామ్మగారు కూర్చుని ఉన్నారు. ప్రయాణికుల మాటలతో బస్సులో గందరగోళముగాఉంది. ఇంతలో బామ్మగారు ఆవులించారు. ఆమె ఆవులించేసరికి అబ్బాయి చిటికె వేశాడు (ఆ అబ్బాయి అలవాటుట) చిటికె వేసినదే తడవుగా బామ్మగారు కోపగించుకొని ఆ అబ్బాయిమీద విరుచుకుపడ్డది అబ్బాయిఅక్క మంచి మాటలతో బామ్మగారిని సముదాయించింది. అప్పుడు బామ్మగారు శాంతించారు. బామ్మగారితోసహా బస్సులోని ప్రయాణికులంతా కడుపులు చెక్కలయ్యేటట్టు నవ్వారు.

కె. రాజామణి (సాలూరు)

* * *

నకిలీ రామలింగకవి

(రెండవ బహుమతి రు. 5 లు)

పూర్వం మా వూరిలో (పల్లెటూరు) ఒకాయన ఉండేవాడు. ఆయనకు తెనాలి రామలింగనివలె పేరు సంపాదించవలెనని ఉండేది. ఎల్లప్పుడు చిలిపిచేష్టలు చేద్దామని ప్రయత్నిస్తుండేవాడు. ఒకసారి ఆయన సాయంత్రము కొంచెము చీకటిపడ్డవేళ ఇంటిలో స్నానము చేస్తున్నాడు.

పల్లెటూరులో తోటకూర అవసరమైనపుడు దొరకదు. ఒకాయన తద్దినము కొరకై వీళ్ళయింటికి తోటకూర తీసికొని వెళ్ళుటకువచ్చి ఈయన లేకపోగా ఈయన భార్యను అడిగాడు. ఇంటి యజమాని స్నానము చేస్తున్నచోటికి కొంచెము దూరములో ఏదో ఆలోచించుకొంటూ కోసికొంటున్నాడు. ఇంటి యాజమానికి అసలు సంగతి తెలియదు. ఇది చూచి గుబురుగ ఉన్నందువల్లా, చీకటిపడుతున్నందు వల్ల దొంగ అనుకొని నీరు పుక్కిలించి వెయ్యసాగాడు. చివరకు వాళ్ళు కూడ విసిరి దొంగ! దొంగ! అని గోలపెట్టేశాడు. అందరూ వచ్చారు. ఆయన ఛవతలకు వచ్చాడు. హాహా రభస అయింది. చివరకు అసలు సంగతి తెలిసి "పులినిచూసి నక్క వాత పెట్టుకున్నట్లున్న"దంటూ నవ్వుకొని వెళ్ళిపోయారు.

జి. కృష్ణమోహనరావు (ఏలూరు)

* * *

'నీకేమి ఇస్తాం'

(రెండవ బహుమతి రు. 5 లు)

ఆనాడు ఆదివారం అందరం ఇంట్లో కూర్చొని బాతాకానీ కొడుతున్నాము. ఇంతలో ఓ భిక్షగాడు మా ఇంటికి "అమ్మా భిక్షం పెట్టండి తల్లీ" అని వచ్చాడు. మా తాతయ్య వాని మాటలు పూర్తి కాకమునుపే "మాకేలేదు నీ కెక్కడ పెడ్తాం. వెళ్ళు వెళ్ళు" అని కసురుకున్నాడు. ఇది మా తమ్ముడు (అయిదేండ్లవాడనుకోండి) అశోక్ విన్నాడు. ఆరోజే సాయంకాలము మరొక భిక్షగాడు మా ఇంటి ముందు నుంచొని "అమ్మా కళ్ళులేని కబోదిని కాస్త ...." అనబోతుండగనే మా అశోక్ "మాకేలేవు నీ కెక్కడి నుంచి తెచ్చిస్తాం" అన్నాడు. కడుపుబ్బనవ్వాము.

కె. యస్. మురళీమోహన్ (బెంగుళూరు)

* * *

అపరిచిత వ్యక్తి

(రెండవ బహుమతి రు. 5 లు)

ఆ సంవత్సరం మా క్లాసు విద్యార్థులమంతా (టెక్నికల్) ఎడ్యుకేషనల్ బయలు దేరాము. మా టూరులో మొదటి పట్టణం మన రాజధానినగరం. మొదటిరోజు విశేషాలను చూచిన తరువాత ఆ సాయంత్రము నేను, నా మిత్రుడు ఆ పూర్లోనే ఉంటున్న అతని బంధువు ఒకాయనతో కలిసి సినిమాకని బయలుదేరాము. మాతో వచ్చినాయన ఏదో పెద్ద ఉద్యోగంలో ఉన్నారు. మాకంతా క్రొత్తప్రదేశంకావటంచేత మాతోఆయన కూడ సినిమాకి వచ్చారు. సినిమాహాలు దగ్గరకు వచ్చేటప్పటికి నాకు కెమెరాఫిల్ము 'రీల్' కొనటం మరచానని జ్ఞాపకం వచ్చింది. మరుసటిదినం ఉదయాన్నే మేము గోల్కొండకు వెళ్ళబోతున్నాం. ఫిల్ము అవసరం. అందుచేత నా మిత్రుడు తన బంధువుతో చెప్పాడు. ఆయనకు సినిమా హాలు మేనేజరుతో పరిచయం ఉండటంమూలంగా, రీల్ తెప్పించమని మేనేజరుతో చెప్పారు. బజారుకు పంపటానికని మా దగ్గరకు ఒక వ్యక్తిని మేనేజరు పంపాడు. ఆ వచ్చిన వ్యక్తి చాల నిరాడంబరముగా కన్పించాడు. అతనికి తగు డబ్బు ఇచ్చిపంపి హాలులో కూర్చున్నాము. ఇంటరువెల్‌లో అతను ఫిల్మును మాకు తెచ్చియిస్తూ "దగ్గరలో దొరకలేదు. చాలదూరం వెళ్ళవలసి వచ్చిందండి, అందుచేత కొంచెం ఆలస్యమయింది" అంటూ వెళ్ళిపోయాడు. ఆయన మాటల్లో చాల మర్యాద చూపించాడు. సినిమా అయ్యాక మేము బయటికి వెళుతున్నప్పుడు నా స్నేహితుడి బంధువు మేనేజరుకు 'థాంక్సు' చెప్పారు. నిజంగా మేము చెప్పవలసినది థాంక్సు ఆ అపరిచిత వ్యక్తికి. కాని అప్పటికి ఆయన అక్కడలేడు. తరువాత మేనేజరు ద్వారా మాకు తెలియవచ్చిందేమంటే "ఫిల్ము" తెచ్చిన వ్యక్తి నాల్గవ సంవత్సరము మెడికల్ విద్యార్థని, చిన్నప్పుడే తల్లి దండ్రులను కోల్పోవటంచేత, విద్యాభ్యాసంకోసం, తన పోషణార్థం ఈ విధముగా తీరిక సమయాలలో చిల్లరపనులు చేస్తూంటాడని సినిమా మేనేజరుచెప్పే ఇతర చిన్న పనులను చేసిపెడుతుంటాడట. అందుకు ఏదో ప్రతిఫలంగా కొంచెము ఆయన సహాయం చేస్తూంటాడట. చదువుపై ఆసక్తి ఆ విద్యార్థికి హెచ్చు. క్లాసులో ప్రతి సంవత్సరం మొదటి తరగతిలో ఉత్తీర్ణుడవుతుంటాడట.

ఎ. టి. అనంతరావు (గజపతినగరం)


* * *

'మేము మగవారం'

(రెండవ బహుమతి రు. 5 లు)

ఒకరోజున నేను నా స్నేహితులు కలసి షికారుకు బజారువైపునకు వెళ్తున్నాం. సెంటరులో ఒక పోలీసు నిలుబడి వచ్చే పోయేకార్లకు, సైకిళ్ళకు లైను ఇస్తున్నాడు మేము వెళ్ళు సమయమున మా వెనుకగ కొన్ని సైకిళ్ళు వస్తున్నాయి ఆ సైకిళ్ళు మేము ఒకేసారిగా సెంటరులోనికి వచ్చాము. సైకిళ్ళకు లైను ఇస్తూ, మీసము మెలివేస్తూ "మేము మగవారం" అని ఎంతో ధీమాతో పోలీసు అన్నాడు అయితే ఇంతవరకు మీరు "ఆడవారా?" అని మేము అన్నాము. అప్పుడు పోలీసు మమ్ములను పిలిచి ఆ సైకిలుమీదవెళ్లేవారిలో ఒకరిని చూపిస్తూ వారి ఇంటిపేరు "ఆడారి"వారు, అందుచేత హాస్యానికి అలా అన్నాను, అని మాతో అన్నాడు.

ఎ. వి హెచ్ వి సుబ్బారావు (నగరం) ★



హైదరాబాదు కేంద్ర సహకార వాణిజ్యసంఘం తాలూకు కొబ్బరిపీచు పరిశ్రమ మండలి వస్తుప్రదర్శనశాలకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఇటీవల ప్రవేశోత్సవం జరిపారు.

మనమూ-మనరాష్ట్రం — **కౌండిన్య**

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి అల్ప సంతోషం: శాపపీడిత రాయలసీమకు మోక్షమార్గం

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమాభ్యుదయానికి రంగం సిద్ధమైందని 200 కోట్ల పెట్టుబడితో కొత్త పరిశ్రమలు ఏర్పాటుకాబోతున్నవని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య క్రితం వారం లఘు పరిశ్రమల కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు ఇందుకు ఉదాహరణగా హైదరాబాదులో భారీ విద్యుత్కర్మాగారం, సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, కొత్తగూడెం విశాఖలలో చెరి 25 కోట్లతో రెండు ఎరువుల ఫ్యాక్టరీలు, 10 కోట్లతో దుక్క ఇనుం ఫ్యాక్టరీ, బోధన్‌వద్ద 9 కోట్లతో కాగితం ఫ్యాక్టరీ ఈ మొదలైన వాటిని పేర్కొన్నారు ఇంత మాత్రంతోనే, ఇక ఒకదానివెంట ఒకటిగా పెద్ద పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, అందుకు అద్భుతమైన వాతావరణం ఏర్పడిందని అనుకోడం ఆయన అల్ప సంతోషిత్వానికి నిదర్శనం

వెనుకటినుంచీ, పారిశ్రామికంగా అభ్యుదయం పొందిన ప్రాంతాలతోగాకపోయినా, మన ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చిచూసుకున్నా మన పరిస్థితి చాలా అధ్వాన్నంగాఉందని, అందుకే ఏదో ఒకటి రెండు పరిశ్రమలు ఏర్పడినంతమాత్రాన పొంగిపోవలసిన పనిలేదని స్పష్టమౌతుంది భారత దేశపు పరిశ్రమరంగంలో మొత్తం జాతీయాదాయం 6600 కోట్లు కాగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆదాయం 85 కోట్లు ఏ మూల. రాష్ట్రాలవారీగా తీసుకున్నా గుజరాతు (258 కోట్లు) మహారాష్ట్ర (415 కోట్లు), పశ్చిమ బెంగాల్ (443 కోట్లు) లతో మనం పోలికకు రాగలమా మద్రాసురాష్ట్రం విస్తీర్ణం మన రాష్ట్రంలో దాదాపు సగం కూడా లేకపోయినా పారిశ్రామిక ఆదాయం మనకన్న రెట్టింపు

ఆంధ్రరాష్ట్రంలో లెక్కకు 4 వేల పైచిలుకు ఫ్యాక్టరీలున్నాయి కాని ఇందు 3 వేలు అందుకు మించి జనం పనిచేసేవి రెండుకన్నా ఎక్కువలేవు. తతిమ్మావాటిలో చాలాభాగం బియ్యం మిల్లులు, పిండిమరలు. ఈ దౌర్భాగ్యస్థితి తరించలేకపోవడానికి కారణం ప్రైవేటురంగం అశక్తత, కేంద్రం ప్రభుత్వం అలక్ష్యం ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో మనపై పూర్తిగా శీతకన్నువేసి, పారిశ్రామికంగా సంపన్నమైన రాష్ట్రాలకే చేయూత ఇచ్చింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో బెంగాల్ నూటికి 98 వంతులు, మహారాష్ట్ర 63 వంతులు, గుజరాతు 61 వంతులు తమ పారిశ్రామిక ఆదాయాన్ని పెంపొందించుకోగలిగాయంటే ఆ రాష్ట్రాలకు ఎంత ప్రోత్సాహం లభించిఉంటుందో వూహించవచ్చు

మూడవ ప్రణాళికలో వెనుకబడ్డ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పుతామని కేంద్రం అన్నదే కాని ఆంధ్రకు సంబంధించినంతవరకు అన్యాయమే జరిగింది. ఈ ప్రణాళికలో మనకు కేటాయించినవి సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, విశాఖలో డ్రైడాక్ నిర్మాణం, హిందూస్థాన్ నౌకా నిర్మాణసంస్థ అభివృద్ధి, ప్రాగాటూల్స్ ఇప్పుడు భారీవిద్యుత్కర్మాగారాన్ని ఇస్తున్నారు కాని అందులో కూడా సగం విడదీసి (బాయిలర్ యూనిట్) త్రిచ్చికి కేటాయించారు విదేశీద్రవ్యం లేదని విశాఖ డ్రైడాక్‌బుట్టదాఖల్ చేశారు. మన పొరుగున మద్రాసు రాష్ట్రానికి ఎన్ని ఇస్తున్నారో చూడండి బాయిలర్స్ ఫ్యాక్టరీ (30 కోట్లు) నైవేలి లిగ్నైట్ (70 కోట్లు) ఉక్కుఫ్యాక్టరీ (100 కోట్లు) సర్జికల్‌ప్లాంట్ హైటెంపరేచర్ కార్బొనైజేషన్‌ప్లాంట్, ఉక్కురేకుల మిల్లు టెలిప్రింటర్ ఫ్యాక్టరీ. ఇదివరకే ఇక్కడ బ్రహ్మాండమైన కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారన్న సంగతి మరువరాదు. కనుక ఆంధ్రకు ఒకే ఒక భారీ ఫ్యాక్టరీ (అదైనా ఒక యూనిట్) ఇవ్వటం గొప్ప ఏమీకాదు

అటు కేంద్రము, లేదా ఇటు ప్రైవేట్ పారిశ్రామికులు పూనుకుంటేగాని రాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధి జరగదు. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన శ్రద్ధగాని, శక్తిగాని లేదు. 305 కోట్ల ప్రణాళికలో పరిశ్రమలకు 19 కోట్లు కేటాయించడం బట్టి తెలుస్తునే ఉంది. పెట్టుబడి కార్పొరేషన్ను పెట్టిన మాట నిజమేకాని అవి ఇవ్వగల సహాయం చాలా

(55–వ పేజీ చూడండి)

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!

మనమూ మనదేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

ఈసొఫేగస్ : మరికొన్ని వ్యాధులు

మింగడం కష్టమైనప్పుడు రోగి గమనించి, వైద్యుడికి తెలియజేయవలసిన విషయములనుగురించి గతవారం తెలుసుకున్నాము ఈసొఫేగస్‌లో సాధారణంగా యేర్పడే వ్యాధులను గురించీ వాటి ప్రధాన లక్షణములనుగురించీ తెలుసుకోవడం అవసరం

ఈసొఫెజైటిస్ (Oesaphagitis) ఐటిస్ అంటే ఇన్‌ఫ్లమేషనని యిదివరకే తెలుసుకున్నాము ఈసొఫేగస్‌లో ఏర్పడే ఇన్‌ఫ్లమేషను ఈసొఫెజైటిస్ క్రిమిదోషంవల్లా, ద్రావకములు, క్షారద్రవ్యములు ఇటువంటి యిరిటెంట్సు మింగినప్పుడూ, రాళ్ళు, పటికెబెల్లంగడ్డలువంటి ఘన పదార్థములు—ఈసొఫేగస్‌లోనుంచి తేలికగాపోలేనివి మింగినప్పుడు, ఈసొఫేగస్‌మీది మ్యూకస్ మెంబ్రేనుచిట్లి, అక్కడ ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది వక్కముక్కలు కారాకిళ్లీ ద్రవం కూడా తరుచు యీ స్థితిని కల్పిస్తవి క్షయ, సిఫిలిస్, డిఫ్తీరియా, కేన్సరువంటి క్రిమిజనిత వ్యాధులలోనూ, టైఫాయిడ్, మశూచికం, మసెల్సువంటి విషజ్వరములలోనూ యీసొఫేగస్ ఇన్‌ఫ్లేం కావచ్చు అయితే యీ యిన్‌ఫ్లమేషన్ సాధారణంగా ఈసొఫేగస్ అంత్యభాగములలో యేర్పడుతూ ఉంటుంది ఆ స్థితిలో రోగిగుండెల్లో మంట, నెప్పి, ఏదో పట్టుకున్నట్లు, గుచ్చుకున్నట్లు వున్నది అని రోగి గోల చేస్తాడు. మింగినప్పుడల్లా ఆ నెప్పి అధికమౌతూవుంటుంది ఈ నెప్పి "స్టెర్నం" (రొమ్ము ఎముక) క్రిందుగా తెలుస్తుంది. హృద్రోగంలో కూడా స్టెర్నం క్రింద నెప్పి ఆరంభించవచ్చు ఆ స్థితిని కలిగించే కారణాన్నిబట్టి యీసొఫేగస్ మ్యూకస్ మెంబ్రేనుపొక్కి ఎర్రబడి రెండు మూడు రోజుల్లో మామూలు స్థితికి రావచ్చు లేదా వాచి చీము ఏర్పడి ప్రక్కనవున్న మెడియాస్టియాలో వున్న నిర్మితులలోకి కూడా ఇన్‌ఫ్లమేషన్ యేర్పడవచ్చును. మింగడం అసాధ్యమై రక్తమూ 'మ్యూకస్' చీమూ కలిసిన వాంతులు రావచ్చును పెద్ద పెట్టున జ్వరమూ, చలీ,నాలుకమీద కోటింగూ, సంధీ ఏర్పడవచ్చును. అతి త్వరితంగా తగిన చికిత్స జరగకపోతే ప్రాణహాని కలగవచ్చును ఈ స్థితి దీర్ఘమైనప్పుడు అక్కడ అల్సర్లు (Ulcers) ఏర్పడి, అవిమానినప్పుడు ఈసొఫేగస్‌యొక్క గుండ్రని ఆకృతి పోయి, ఆ ప్రదేశంలో కండరములు నశించి, యీసొఫేగస్ ద్వారం, శాశ్వతంగా చిన్నదైపోవచ్చును ఈ స్థితిని "స్టినోసిస్" అంటారు ఏ రంధ్రమయినా చిన్నదై పోవడమునూ స్టినోసిస్ (Stenosis) అనే అంటారు ఈ స్థితి జీర్ణకోశంలో చాలాచోట్ల ఏర్పడుతుంది ఈ స్థితిలో చికిత్స చేయవలసినవారు సమర్థులైన వైద్యులు. కాని మింగడంలో కష్టం యేర్పడగానే వైద్య సహాయం పొందాలి. దానికితోడు జ్వరమూ, చలీ ఏర్పడ్డవంటే వెంటనే పరిపూర్ణ విశ్రాంతి యివ్వాలి ఆహారం రక్తనాళంద్వారానూ, మలాశయం ద్వారానూ యివ్వాలి బలవంతంగా మింగడానికి ప్రయత్నించడం అపాయాన్ని ఆహ్వానించడం ఈ విషయం పరిచర్యచేసేవారు ముఖ్యంగా గమనించాలి

ఈసొఫేగస్‌లో ఆటంకములు


ఈ సొఫేగస్‌లో ఇన్‌ఫ్లమేషన్ దీర్ఘమైనప్పుడు దాని ద్వారం యిలకరుచుకునిపోయి స్టినోసిస్ ఏర్పడుతుందని తెలుసుకున్నాము ఒక్కొక్కప్పుడు ఈ స్థితి శిశువులో జన్మతోనే యేర్పడివుండవచ్చును అప్పుడు బిడ్డలు పాలుతాగరు తాగినా కక్కేస్తారు స్టినోసిస్ ఇరిటేట్‌చేసే పదార్థములు తీసుకున్నప్పుడు వాటి దుష్ఫలితముగా ఏర్పడవచ్చును ఈ సొఫేగస్ గోడలోనో, పరిసరావయవములలోనో కణుతులు యేర్పడి దానిని నొక్కినందున దాని ద్వారము చిన్నది కావచ్చును ఊపిరితిత్తులమీద వుండే పొరలమధ్య గుండెమీద పొరలలోనూ నీరు చేరినప్పుడు (గుండెనంజు) ఆ వత్తిడికి యీ సొఫేగస్ ద్వారం తెరుచుకోటానికి వీలులేకుండా మూసుకుని పోవచ్చును. గింజలు, రాళ్ళు, నాణేములువంటి పరాయివస్తువులు మింగినప్పుడు యీ ఆటంకం యేర్పడవచ్చును. వక్షభాగంలోవుండే లింఫుగ్లాండుల గుత్తులు పెద్దవై, యీ సొఫేగస్ ద్వారమును నొక్కివేయవచ్చును

ఒక్కొక్కప్పుడు పిండప్రవృద్ధిలో లోపముల వల్ల యీసొఫేగస్, ట్రాకియాతో కలిసి రెంటి మధ్య ద్వారం యేర్పడివుండవచ్చును అప్పుడు త్రాగిన పాలు వూపిరితిత్తులలోకిపోయి నెమోనియా ఏర్పడి ఒకటి రెండు రోజులలో శిశువులు దుర్మరణం పొందుతారు. ఈ సొఫేగస్‌లో స్పేజమ్ వల్ల అక్కడ తాత్కాలికమయిన ఆటంకం యేర్పడవచ్చును

స్పేజమ్ (Spasm) అంటే దీర్ఘమైన, బాధాకరమయిన కండర సంకోచముఅని యిదివరకే తెలుసుకున్నాము కండరముల సంకోచ వ్యాకోచములు మెదడునుంచి నరముల ద్వారా కండరములకుపోయే ఆదేశముల ననుసరించి జరుగుతూ వుంటవి ఆ కండరములు ఇచ్ఛాధీనములయినప్పుడు వాటి సంకోచవ్యాకోచములను మన యిష్టానుసారం జరిపించవచ్చును. కాని ఇచ్ఛాధీనకండరములలోనూ అనిచ్ఛాధీనకండరములలోనూ కూడా మన స్వాధీనంలోలేని కారణములవల్ల కండరములు బిగుసుకుపోయి స్పేజం యేర్పడుతూవుంటుంది. లోపల ఎక్కడయినా పుండు యేర్పడి, దానిమీదుగా ఏ పదార్థంపోయినా శరీరానికి అపాయం కలుగుతుందని తోచినప్పుడు యీ "స్పేజం" ఏర్పడవచ్చును అసలు అపాయకరమైన వస్తువు శరీరంలో ప్రవేశించినప్పుడే మెదడు యీ స్పేజమును కల్పించి అది క్రిందికిపోకుండా చూడవచ్చును ధనుర్వాతం (Tetanus) వంటి వ్యాధులలో క్రిమి జనితములయిన విషములవల్ల నరములు యిరిటేట్‌అయి కండరములు బిగుసుకుపోవచ్చును జీర్ణకోశంలోనూ, రక్త సంచారానికి కారణములయిన హృదయము, రక్తనాళములలోనూ, గర్భాశయంలోనూఉండే కండరములు అనిచ్ఛాధీనములు వాటి సంకోచ వ్యాకోచములు కేవలం మెదడునుంచివచ్చే ఆదేశములవల్ల జరుగుతవి ఈ సొఫేగస్‌లో క్రిందిభాగం, అనిచ్ఛాధీన కండరములతో యేర్పడిందని యిదివరకే తెలుసుకున్నాము ఈ ప్రదేశంలో స్పేజం యేర్పడ్డప్పుడు తీవ్రమయిన ఆటంకమే యేర్పడుతుంది. ఈ స్పేజం, పేరింగ్సు చివరిభాగమూ యీ సొఫేగస్ పై భాగమూ కలసినచోటవున్న 'స్ఫింక్టర్ల'లో తరుచు సంభవిస్తూవుంటుంది. ఆ స్థితిలో గొంతుకలో బంతివున్నట్లున్నదని రోగులు గోల చేస్తారు. పరీక్షిస్తే అందుకు కారణమేమీ కనిపించదు. కాని రోగికి బాధ తప్పదు మధ్య వయస్సుదాటిన స్త్రీలలో రక్త క్షీణతతోపాటు యీ స్థితి యేర్పడవచ్చును. ఆ స్థితిలో ద్రవ పదార్థం కూడా రోగి మింగలేక గుండెల్లో ఏదో బిగుసుకుని ఉండగట్టిందని చూచేవారు గల్లంతు పడిపోయేటంతగా బాధ పడవచ్చును. అప్పుడు వైద్యులు స్పేజమును తగ్గించే ఔషధములువాడి ఆ దుస్సంకోచమును తగ్గిస్తారు. ఆ స్థితి తీవ్రమయిన హృద్రోగంగా కనిపించి మరీ ఖంగారూ, ఖంగారుకు ఫలితంగా ఇంకా ఎక్కువ స్పేజమూ ఏర్పడవచ్చును హృద్రోగంలో నొప్పి, చెమటా అధికంగా వుంటవి ఇక్కడ రోగులు నొప్పి అని చెప్పరు. ఏదో ఉండ అడ్డంపడ్డట్లున్నదని మాత్రమే చెప్తారు చెమట అంతగా వుండదు. ప్రక్కనవున్నవారు ఖంగారు పడక, ధైర్యంచెప్పి సాధ్యమైనంత త్వరగా వైద్య సహాయం సమకూర్చాలి

మానసిక వ్యధలకు గురియైన వారిలో ముఖ్యంగా అటువంటి స్త్రీలలో ఈ సొఫేగస్ మధ్యభాగంలో స్పేజం తరుచు ఏర్పడుతూ వుంటుంది ఒక చదువుకున్న సంపన్న గృహస్థులయింటి ఆడపడుచుకు 35 సంవత్సరములు వచ్చినా బిడ్డలు కలగలేదు. ఆమెతోడికోడళ్ళకందరికీ బిడ్డలు కలిగారు. అత్తవారియింట్లో అందరూ ఆమెను గొడ్రాలు అని నిరసించారు ఆదిలో ఆమాట ఎవరయినా అన్నప్పుడూ, తర్వాత ఆమాట తలుచుకున్నప్పుడూ కూడా ఆమెకు యీ సొఫేగస్ బిగుసుకుపోయి, ఊరు వాడా ఏకమయ్యేది. ఎన్నిమందులిచ్చినా ఆ వ్యాధి

(54-వ పేజీ చూడండి)



కుర్తాళం జలపాతం దృశ్యం.

శ్రీ ఎన్. వి. ఆర్. స్వామి

కుర్తాళం జలపాతం

కుర్తాళం జలపాతం దక్షిణ రైల్వే (మద్రాసు— తిరువేంద్రం లైను)లోవున్న తెన్‌కాసి స్టేషనుకు 3½ మైళ్ళదూరంలో కుర్తాళమను ఒక చిన్న పట్టణము దగ్గర ఉన్నది ఇది దక్షిణ దేశములో ఆరోగ్య ప్రదేశంగా ప్రసిద్ధమైనది పది పదిహేనేళ్ళ క్రిందట కుగ్రామముగా ఉన్న ఇది నేడు యాత్రా యాత్రిక జన సందోహముతో అనుదినము ఒక పెద్దపట్టణంగా రూపొందుతున్నది పరమ రమణీయమైన ఇక్కడి జలపాతము మిగుల దర్శనీయమైనది

పడమటి కనుమలను అంటివుండే ఈ పట్టణము సముద్ర మట్టమునకు 500 అడుగుల పైన వున్నది ఈ నగరమునకు నలుదిక్కుల నుండియు చక్కని రాచబాటలు తీర్చిఉన్నవి ఈ జలపాతంచుట్టూ చక్కని వృక్షసంపదతో కన్నుల పండుగగా ప్రకృతి మనోహరంగా ఉంటుంది. జూన్‌మాసము మధ్యనుండి సెప్టెంబరు ఆఖరువరకు యిచ్చట శీతోష్ణస్థితి పరమ ఆహ్లాదకరంగా ఉంటుంది

300 అడుగుల ఎత్తునుండి క్రిందపడే జలపాతముక్రింద స్నానము మిగుల స్పృహనియమైనది ఈ జలపాతమువద్ద యాత్రికుల స్నానము కొరకై రెండు వందల మందికి అనువుగా ఒక రేవు కట్టబడిఉన్నది. యాత్రికులు చాలామంది దీనిని క్రీడా సరస్సుగా వాడుదురు స్త్రీ పురుషుల స్నానాలకు వేరు వేరు ఏర్పాట్లు కూడా కలవు ఈ జలపాతం నీటికి రోగాలను నిర్మూలించే శక్తివుందని చాలామంది గాఢ నమ్మకం కొండల్లోంచి, కోనల్లోంచి ప్రవహించే ఈ జలం అనేక విధములైన ఓషధులను తాకి వస్తూవుంటుంది అందుమూలంగా ఓషధుల ప్రభావం ఈ జలానికికూడ సంక్రమిస్తుందని ఒక నమ్మకం అందుకనే యిచ్చట వచ్చువారికి పరమ రమణీయ ప్రకృతి సౌందర్యదిదృక్షకంటె ఆరోగ్యసంపాదనాప్రవణతయే మెండని చెప్ప వచ్చు ఇక్కడి జనము రోజు కెన్నిసార్లు స్నానం చేస్తారో లెక్కలేదు ఇదికాక యింకో అయిదు చిన చిన్న జలపాతాలు కూడా ఉన్నవి అందులో ముఖ్యమైనవి "సిత్తరువు" "టైగర్" జలపాతాలు

కుర్తాళం ఒక గొప్ప పుణ్యక్షేత్రం కూడా! ఇచ్చట ఉన్న కుర్తాళనాదేశ్వరుని దేవళం తప్పక చూడదగినది. చిత్రసభ అనే మరొక దేవళం, అందలి దారుశిల్పమునకు ప్రసిద్ధమైనది ★

హరివంశము

హారీత శివశర్మ

సాందీపనిపర్వం - 30

కృష్ణ ప్రహోనందుడు విద్యామందిరమును చేరుకొన్నాడు. లోపల సాందీపని శిష్యులకు పాఠమును చెప్పుచున్నాడు. శిష్యులు సావధానులై వినుచున్నారు వారిని ఇప్పుడు తాను ఏల కదుపవలయును? మహోనందుడును అక్కడ కూర్చుండినాడు. సాందీపని చెప్పుపాఠమును తాను గూడ వినుచుకూర్చుండినాడు

సాందీపని శిష్యులకు గాయత్రిని వివరించుచున్నాడు

గాయత్రీవావ ఇదంగ్ం సర్వం భూతం, యదిదం కించ, వాగ్వై గాయత్రీ, వాగ్వాఇదగ్ం సర్వంభూతం, గాయతిచ, త్రాయతేచ సర్వ భూతములు గాయత్రి. స్థావరము జంగమము అయిన జగత్తు సర్వము గాయత్రిగా ప్రకాశించుచున్నది. ఏది ప్రత్యక్షముగ మున్నదో, అది యంతయు గాయత్రియే వాక్కే గాయత్రి. సర్వభూతములును వాగ్రూపమున వర్తించుచున్నవి. వాక్కే దీనినంతయు శబ్దించుచున్నది. రక్షించుచున్నది.

యావై సా గాయత్రీ ఇయంవాగ్ వసామేయం పృథివ్యస్యాగ్ం హీదన్త్ం సర్వంభూతం ప్రతిష్ఠితమేతామేవ నాతిశయతే. ఆ గాయత్రియే భూమి. భూమియే గాయత్రి భూమియందే సకల భూతములు వుంచబడినవి. భూమిని అతిక్రమించి అవతలకు పోవుటలేదు. భూమినిమించినదేదియులేదు

యావై వృధివీ సా ఇయంవావఅస్మిన్‌పురుషేయత్ ఇదం శరీరంసా. అస్మిన్‌హి ఇమేప్రాణా ప్రతిష్ఠితా ఏతత్ ఏవన అతిశీయన్తే పృథివియనునది యేదియో అదియే గాయత్రి ఈ పురుషునియందుండు శరీరము గాయత్రియే ఈ శరీరమునందు ప్రాణము లుంచబడియున్నవి. దీనిని మించినదిలేదు.

యద్వై తత్పురుషే శరీరమిదంవావ, తద్యదిదమస్మిన్నంత. పురుషే హృదయం, అస్మిన్ హీమే ప్రాణా.ప్రతిష్ఠితాః ఏతదేవ నాతిశీయన్తే. పురుషుని శరీరము గాయత్రియే. పురుషునిలోపల ని హృదయమున్నదో అదియు నిదియే. ఈ హృదయమునందే జీవులు ప్రతిష్ఠితులై వున్నారు. దాని నతిక్రమించి చనుటలేదు

సాఏషా గాయత్రీ చతుష్పదా షడ్విధా తత్ సతత్ అభిబుచా అనూక్తం ఆగాయత్రి నాల్గుపాదములు గలది. ఆరు విధములైనది. దీనినే బుక్కులు చెప్పుచున్నవి. బుక్కులు చెప్పిన గాయత్రియొక్క నాల్గు పాదములను సాందీపని శిష్యులకు చెప్పినాడు. మరి అది ఆరు విధములు కలదికదా! ఆ ఆరు విధములను వివరించినాడు. ఒకటి వాక్కు రెండు భూతము, మూడు పృథివి. నాలుగు శరీరము, ఐదు హృదయము. ఆరు ప్రాణము అని చెప్పినాడు. అప్పుడు హృదయమననేమో చెప్పినాడు. యతీవాఏతత్ బ్రహ్మఇతి ఏది బ్రహ్మమో అదే హృదయము పురుషాత్ బహిధార్ యు: ఆకాశ.వైస:. పురుషునకన్నను బహిర్భూతమగు ఆకాశము ఏదికలదో, అదియునదియే. పురుషుని లోపలకు ఆకాశమున్నది. అదియును బ్రహ్మమే అన్తర్హృదయయేయ: ఆయం ఆకాశ: స: అయమ్ ఏతత్ హృదయములోని ఆకాశమును బ్రహ్మమే. అది పూర్ణము. అప్రవర్తి. అది సర్వత్రనిండియున్నది ఒకప్పుడు చలించనది ఇప్పుడు తేలుచున్నదేమి ? హృదయమే పరబ్రహ్మము. హృదయమే సర్వమును ఆ హృదయము అను నామమునందు మూడు అక్షరములున్నవి హృ అనునది ఒక అక్షరము. కొందరు దీనినే బ్రహ్మముగా నుపాసించుచున్నారు. వారిని బంధువులును, జ్ఞాతులు పూజించుచున్నారు. ఇంద్రియములును, విషయములును, హృదయ పరబ్రహ్మముకొరకు తమ తమ కార్యములను పొందించుచున్నట్లు బంధువులును, జ్ఞాతులును వారికి పూజలను అర్పించుచున్నారు. హృదయము అనునామమందలి మరియొక అక్షరము 'ద' అనునది ఎవడు దీనికి తెలుసుకొని, అనగా అదియే పరబ్రహ్మమని ఉపాసించుచున్నాడో వానికి ఇంద్రియములును, విషయములును తమ శక్తులను ఇచ్చుచున్నవి. ఈ విషయమును వేదములే చెప్పుచున్నవి. "ద ఇత్యేకమక్షరం. దదత్యస్మైస్వాశ్చాస్యేచ య ఏవంవేద." మరి హృదయ నామమునందు మూడవ యక్షరము మిగిలియున్నది. "య మిత్యేక మక్షరం." అదియం, అనునది. దానిని బ్రహ్మముగా నుపాసించువానికెట్టి ఫలము కల్గుచున్నది? వేదము వానికి స్వర్గలోకమును పొందు ఫలము లభించుచున్నదని చెప్పుచున్నది: "య: ఏదంవేద, స స్వర్గలోకం ఏతి" అని చెప్పుచున్నది.

ఇప్పుడు హృదయము బ్రహ్మమని చెప్పబడినదిగదా! మరియు ఆ హృదయబ్రహ్మము ఎట్టిది? ఋషులు దానిని సత్యమే అనినారు. సత్యముయొక్క స్వరూపమే హృదయబ్రహ్మమనినారు సత్యమనగా నేమి? మూర్తస్వరూపములగు పృథివ్యప్తేజస్సులును అమూర్త స్వరూపములగు ఆకాశవాయువులును సత్యము. హృదయబ్రహ్మము ఇట్టి సత్యరూపముగానే ఉండెను ఋషులు ఈ మూర్తామూర్త స్వరూపమును అధికమును, పూజ్యమును, మొదట పుట్టినట్టి దానినిగాను, పరబ్రహ్మముగను తెలిసికొనినారు. ఆ తెలిసికొనినవారికి అంతకన్న నితరమైనదేమియులేకపోవుటవలన సర్వమును స్వాధీనమై, శత్రుద్రవ్యమన్నదిలేనివారై పోయినారు.

మరియు ఋషులు హృదయమును గుహతో పోల్చినారు హృదయమేగుహయనినారు హృదయమను గుహయందు మనోయముడు, మనస్సుచేత గ్రహింపదగినవాడు, అమృతుడు, హిరణ్యడు, అయిన పురుషుడు వున్నాడు. పురుషునకు కోటవలె హృదయమున్నది. ఆ హృదయాగ్రభాగమున సుషువ్నమున్నది. అది స్త్రీస్తనమువలె తాలుకములకు అంతరమున వ్రేలాడుచున్న మాంసపిండమునకు మధ్యముగా పోవుచున్నది. పోయి శిరస్సును తాకుచున్నది. శిరస్సును చీల్చుకొనిపోవుచున్నది. ఇది ఇంద్రయోని. ఇది బ్రహ్మమును సాధించుటకు మార్గము. మోక్షాధికారులకు నిర్గమనమార్గము. బ్రహ్మసాక్షాత్కారమునకు దివ్యపథము.

మరియు ఆ హృదయమునకు ఐదు రంధ్రములున్నవి. వేదము వానిని "పంచదేవసుషయః" యనుచున్నది. అవి దేవతాధిష్ఠానములగు రంధ్రములు. హృదయమునకు తూర్పు దిక్కున ఒక రంధ్రమున్నది. ఆ రంధ్రమే ప్రాణము. అదే చక్షురింద్రియము. అదియే ఆదిత్యుడు. అదియే తేజస్సు అన్నము మొదలైనవన్నియు నదియే. ఇట్టులుగా దీనిని తెలిసినవాడు తేజస్వి అన్నాదుడు అగుచున్నాడు.

హృదయమునకు దక్షిణమున మరియొక రంధ్రమున్నది. అది వ్యానము. అది శోత్రము. అదియే చంద్రుడు. దానిని ఋషులు శ్రీయని, యశస్సుఅని ఉపాసించినారు. ఇట్లు ఉపాసించినవారు శ్రీమంతులు యశస్వంతులు అయినట్లు వేదములు చెప్పుచున్నవి


హృదయమునకు పశ్చిమమున మరియొక రంధ్రమున్నది. అది అపానము అదే వాక్కు అదియే అగ్ని అదియే బ్రహ్మవర్చసము. అన్నాద్యము. దీనిని తెలిసినవాడు బ్రహ్మవర్చస్వి, అన్నాదుడు అగుచున్నాడు


అథయ.అస్య ఉదఙ్ సుషిః సఃసమానః సఃపర్జన్యః. తత్ మనః తత్ ఏతత్‌కీర్తిః వృష్టిః హృదయముయొక్క ఉత్తరపు రంధ్రము, లేకద్వారము సమానము. అది మేఘము అది మనస్సు. అది కీర్తి. అది కాంతి ఇట్లుగా దానిని గుర్తించినవాడు కీర్తిమంతుడు, వృష్టిమంతుడు అగుచున్నాడు.

ఊర్ధ్వమున మరియొక రంధ్రము లేక ద్వారము వున్నది అది దానము అది వాయువు అది ఆకాశము. అది ఓజస్సు అది మహత్తు. దానిని అట్టులుపాసించవలెను. ఎవడు దానిని నట్టులుపాసించుచున్నాడో, వాడు తేజస్వియగునని, మహస్వంతుడగునని ఋషులు చెప్పిరి.

ఈ ఐదు స్థానములయందునను ఐదుగురు అధిష్ఠాన దేవతలున్నారు వారు బ్రహ్మపురుషులు. స్వర్గమునకు వారు ద్వారపాలకులు వారిని అట్టి వారుగా తెలిసికొన్న యతడు స్వర్గమును పొందుచున్నాడు.

(54-వ పేజీ చూడండి)




ఆంతర్యం
రంగధామ

ప్రకృతినీ, మానవుణ్ణీ మనం రెండు విధాల అర్థంచేసుకోవచ్చు ఒకవిధంగా చూస్తే ప్రకృతిలో ఒక మంచివుంటే, మరొక చెడ్డ, దానితో జతచేయబడివుంటుంది అందమైన గులాబికి ముల్లూ, మంచి సువాసనగల మల్లెకు ఒక రాత్రే ఆ సౌరభం వుండి నశించిపోవడం, సముద్రపు నీటిలో ఉప్పదనం, అందమైన చందమామకు క్షయవృద్ధులూ, ఇలాటివెన్నో చూస్తూంటాం. మనుషుల్లో కూడా లక్ష్మీకటాక్షంవుంటే సరస్వతి దయచూపించకపోవడం, అందంవుండి గుణంలేకపోవడం, ధనంవుండి సంతానం లేకపోవడం, మొదలైనవి కన్పిస్తాయి

మరొకవిధంగా చూస్తే, ఆ చెడ్డ వుండబట్టే ఆ మంచిని దానికి జత కల్పేడేమో విధాత, లేకపోతే అవున్న చెడ్డనే దృష్టిలో పెట్టుకొని అందరూ వాటిని నిరసిస్తారేమోననిపిస్తుంది. ముల్లు వున్నప్పటికీ, అందం, సువాసన వుండబట్టికదా దాన్ని అందరూ మెచ్చుకుంటారు, గులాబీని. అలాగే క్షయవృద్ధులుకల చందమామ, తన వెన్నెలతో లోకుల హృదయాల్ని శాసించగలుగుతున్నాడు గనుకనే అందరికీ ప్రీతిపాత్రుడయ్యాడు. సరస్వతి కటాక్షం లేకపోబట్టే లక్ష్మీ కటాక్షంవల్లనైనా ఒక వ్యక్తి అందరి మన్ననల్ని పొందగలుగుతాడు

రాఘవయ్యగారికి, పెద్దబ్బాయిమీదవుండే ప్రేమని ఆ విధంగానే అర్థం చేసుకోవచ్చు లేకపోతే వట్టి వ్యర్థుడూ, అసమర్థుడూ, సోమరీ, బాధ్యతారహితుడూ అయిన జ్యేష్ఠపుత్రుడిమీద ఆయనకు అపారమైన అభిమానంవుండడం, అందులో పదోవంతైనా—అన్నివిధాలా సమర్థుడూ, వ్యవహారవేత్తా, మంచి ఆర్జనాపరుడూ అయిన—రెండో కుమారుడిపైన ఆయన చూపించకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది

ఒక్కొక్కప్పుడు రాఘవయ్యగారికి పెద్ద కొడుకు కాంతారావుమీదవున్న ప్రేమ హద్దులు దాటిపోతోందనిపిస్తుంది రెండోకొడుకు ధర్మారావుమీద ఆయనకేమైనా పగవుందా ? అనిపిస్తుంది. కాంతారావుకి ముప్పై ఆరేళ్ళొచ్చాయి వంటిమీదకు పనీపాటా ఏమీ చెయ్యడు. బీడీలుమీద బీడీలుకాలుస్తూ హాయిగాఇంట్లోకూచుంటాడు భార్యా ఆరేళ్ళ కొడుకూ ఎలా బ్రతకగలరా అన్న సమస్యే అతనికిలేదు. తన తండ్రి యిచ్చిన డబ్బులతో తన బీడీ ఖర్చూ, కాఫీ ఖర్చూ గడిచిపోతుంది ఇంటి విషయంగాని, తన భార్యాబిడ్డల విషయంగాని ఏనాడూ ఆలోచించి తన బుర్రపాడు చేసుకోలేదు.

రాఘవయ్యగారి భార్యపోయి చాలాకాలమైంది. ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరాడపిల్లల్నీ కని ఆమె సుమారు ఇరవైఏళ్ళక్రింద మరణించింది జాటు మిల్లులో గుమస్తా పని చేస్తూ, రాఘవయ్యగారు పిల్లల్ని జాగ్రత్తగా ఏ లోటూ లేకుండా పెంచుకొచ్చారు. పెద్ద కొడుక్కి మొదటినుంచీ చదువు సరిగ్గా అబ్బలేదు. స్కూలుఫైనల్ రెండుసార్లు తప్పాడు. తరువాత చదవడం మానేశాడు తండ్రి తననేమీ అనకపోవడం, అడపా తడపా తనకి కావలసి వచ్చినప్పుడల్లా డబ్బు లిస్తూండడంవల్ల కాంతారావుకి కష్టపడి పని చేసే ఉద్దేశంగాని, సంసార బాధ్యతను పెట్టించుకొనే అవసరంగాని లేకపోయింది.

ధర్మారావు చిన్నప్పటినుంచీ చురుకుగా చదువుకొని బి. ఏ. బి .ఇడి పాసై వున్నవూళ్ళోనే టీచరు పని చేస్తున్నాడు అతన్ని రాఘవయ్యగారు ఏనాడూ గారాబంగా చూడలేదు అతను ఇంట్లో ఆడపిల్లలతో సమానంగా చాకిరీ చేసేవాడు. బజారునుంచి కూరగాయలూ వగైరా కొనుక్కొచ్చేవాడు. స్కూలుకి విధిగా మానకుండా వెళ్ళేవాడు. అంతేగాక కాంతారావుకి సంసారబాధ్యత ఎంత అక్కరలేదో, ధర్మారావుకు అంత కావాలి. తండ్రిని వీలైనంత సుఖపెట్టాలని చూశేవాడు తండ్రికి వృద్ధాప్యం వచ్చిందనీ, పని చెయ్యడం మానేసి ఇంట్లో హాయిగా కూర్చోమనీ చెప్తుండేవాడు కాని రాఘవయ్యగారు పెద్ద కొడుకు అప్రయోజకత్వాన్ని మనస్సులో పెట్టుకొని, తను బ్రతికి సంతకాలం చిన్నకొడుకుమీద పూర్తి బాధ్యత వెయ్యడం ఇష్టంలేక, పని చేస్తూండేవాడు. అంతేకాక, పెళ్ళయిన దగ్గర్నుంచీ చిన్నకొడుకు తరహా చూస్తే అన్నదమ్ములిద్దరూ తొందరలోనే వేరు కాపరాలు పెట్టడం సంభవమని గ్రహించి, అది తప్పించడానికి కూడా దోహదమిచ్చినట్లవుతుందని పని చేస్తూండేవారు

తను బ్రతికున్నంతకాలం ఎలాగో అన్నదమ్ములిద్దరూ వేరు కాకుండా చూసినా, తన తదనంతరం వేరైతీరతారనీ, అప్పుడు కాంతారావూ, భార్యా బిడ్డా చాల అవస్థల పాలవుతారనీ రాఘవయ్యగారు బాధపడుతూండేవారు.

కాంతారావుకి ఇరవైయేళ్ళు దాటిన దగ్గర్నుంచి చాలాచోట్ల వుద్యోగంకోసం ప్రయత్నించారు కాని కాంతారావుకి కష్టపడగల శక్తిలేదు బాధ్యతగా పని చెయ్యడం తెలియదు అందులో స్కూలుఫైనలన్నా పాసవనివాడికి మంచి ఉద్యోగాలేం దొరుకుతాయి ?

ఒక మార్వాడీ కంపెనీలో గుమాస్తాగా ప్రవేశపెట్టారు. ఇతని పని బిల్లులు రాయడం మాత్రమే. రెండు రోజులు వాళ్ళు చెప్పినట్లు రాశేడు మూడవ రోజునుంచీ తను కూర్చోవలసినచోటుదగ్గర పట్టుమని అరగంటయినా కూచోడం మానేశాడు. పైగా రాసేవన్నీ తప్పులే యజమాని ఎదైనా అంటే దానికి వెంటనే ప్రతి సమాధానమిచ్చేవాడు.

రాఘవయ్యగారియందుగల గౌరవంవల్ల ఆ మార్వాడీ, కాంతారావుని మెల్లిగా మందలిస్తూ పని చేయించుకునేవాడు నెలపూర్తయి, జీతం నలభై రూపాయలూ చేతిలో పడగానే మూడు రోజులు పనికి వెళ్ళకుండా సినిమాలకీ, కాఫీ హొటళ్ళకీ, పాతిక రూపాయలు దాకా, స్నేహితులతో తిరిగి ఖర్చు పెట్టేశాడు తక్కిన పదిహేను రూపాయలు హొటలుకి పాత బాకీ కింద జమకట్టేశాడు

ఇంట్లో తండ్రికి జీతం వచ్చినట్టు చెప్పలేదు. తండ్రి అడగ్గా ఇంకా జీతం ఇవ్వలేదని చెప్పేడు, కాంతారావు రాఘవయ్యగారు ఆ మర్వాడీ వద్దకువెళ్ళి కనుక్కోగా, వారం రోజుల క్రిందటే జీతం ఇచ్చినట్లు తెలిసింది ఆయన కొడుకు నేమీ అనలేదు. జీతం ఏం చేశావని అడగలేదు. కనీసం అతన్ని, అలా దుబారా ఖర్చు చెయ్యడం మంచిదికాదని మందలించలేదు.

ధర్మారావుకి అప్పటికి పద్దెనిమిదేళ్ళు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు తన కాలేజీ జీతం కట్టడానికి తండ్రి ఎంత అవస్థపడుతున్నాడో కళ్ళారా చూసేవాడు. ఎంతో బాధపడేవాడు. రాఘవయ్యగారికి నూటఏభై రూపాయల జీతం. అందులో కూతుళ్ళ పెళ్ళికి చేసిన అప్పులక్రింద అరవై రూపాయలు పోగా, చేతికి తొంభై రూపాయలు వచ్చేది. స్వంత యిల్లు కాబట్టి ఇంటద్దె ఇవ్వవక్కరలేదు చిన్నకొడుక్కి కాలేజీ జీతం కట్టాలి, సంసారాన్ని నడపాలి చన్నీళ్ళకి వేణ్ణీళ్ళు తోడుగావుంటాయని పెద్దకొడుకుని పనిలో ప్రవేశపెడితే, అతను సంపాదించింది అతని ఖర్చుకే చాలదు.

తన అన్నగారు వచ్చిన జీతాన్నంతా ఖర్చు పెట్టుకున్నా తండ్రి ఏమీ అనకపోవడం ధర్మారావుకి కోపం తెప్పించింది ఇంట్లో నెలాఖరు రోజుల్లో బియ్యం, పప్పులూ మొదలైన వస్తువులకుకూడా ఎంతో ఇబ్బంది పడే సమయంలో కాంతారావు హాయిగా హొటల్లో ఖాతాపెట్టి తినేస్తూంటే, తెలిసికూడా తండ్రి ఊరుకుంటున్నాడని ధర్మారావుకి కష్టంగా వుండేది కాని పైకేమీ అనలేకపోయేవాడు

మార్వాడీదగ్గర రెండు మూడు నెలలు పని చేసి కాంతారావు ఒకనాడు పనికి వెళ్ళడం మానేశాడు తండ్రి అడగ్గా మార్వాడీ తనను నానా మాటలూ అన్నాడని, అందుకని తను మానేశాననీ చెప్పాడు రాఘవయ్యగారేమీ అనలేదు

కాంతారావు స్నేహితులతో తిరుగుతూండడం, కాఫీ హొటళ్ళకీ, బీడీలకూ ఖర్చుచేస్తూండడం చూసిన రాఘవయ్యగారి స్నేహితులు, కొడుకుని మందలించి ఏదైనా ఉద్యోగంలో పెట్టమనీ, లేకపోతే బొత్తిగా పనికిరాకుండా చెడిపోతాడనీ ఆయనకు సలహా ఇచ్చేవారు

మళ్ళీ అతిప్రయత్నంమీద ఒక వ్యాపారస్థుడి దగ్గర గుమాస్తాగా చేర్పించారు కాంతారావుని రాఘవయ్యగారు కాంతారావు సహజంగా బద్ధకస్తుడు ఒళ్ళు వంచి పనిచెయ్యడం అతనికి బొత్తిగా కిట్టదు. ఈ వ్యాపారి అతనికి తరుచూ ఒకచోటనుంచి ఒకచోటికి తిరిగే పనులు చెప్తూండేవాడు కాంతారావు ఒక పనిమీద బయల్దేరి, దారిలో స్నేహితు లెవరైనా కనిపిస్తే బాతాఖానీకొడ్తూ, మెల్లిగా నడుచుకుంటూ వెళ్ళి, నిముషాల్లో జరగవలసిన పనిని గంటలకొద్దీ నాన్చేవాడు వ్యాపారస్థులకు సహజంగానే తొందర ఎక్కువ అందులో తమక్రింద పనిచేసే గుమస్తాలు ఏమాత్రం ఆలస్యంచేసినా వాళ్ళు మండిపడిపోతారు రెండు మూడు నెలలలాగే ఓపికపట్టి, రాఘవయ్యగారితో నాలుగైదుసార్లు చెప్పి చివరకు కాంతారావుని పనిలోంచి తొలగించాడు ఆవ్యాపారస్థుడు అప్పుడుకూడా కాంతారావును పల్లెత్తుమాటనలేదు రాఘవయ్యగారు.

(47-వ పేజీ చూడండి)


హల్లో కమల గారు మీకు సోమవారం రాత్రి ఏదైనా పనుందా ?
లేదండీ
దబ్బాం ఏ పని లేదంటుంది
మంగళవారం రాత్రి ఏదైనా పనుందా?
లే దండీ
శని లక్ష్మీవారంనాడు రాత్రి....
ఆరోజు రాత్రి, లక్ష్మి ఇంటికి డిన్నర్ కి వెళ్తున్నానండి
చంపేసేరు ఆరోజే యిమ్మల్ని నేను డిన్నర్‌కి పిలుద్దామనుకుంటున్నా!
తప్పకుండా వస్తానండి లక్ష్మి ఇంటికి పైలక్ష్మీవారమండి వెళ్ళవలసింది
సెబ్బాం ఇంక తప్పనిసరిగా పిలవాలి లాగుంది

కొండముది లలితాదత్తు

సంస్కారం-సహృదయం

['నాగరకత', 'సంస్కారం', అన్నమాటలకు ఈనాడు విపరీతమైన వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. వేషభాషలు, డిగ్రీలదొంతర, పరిసరాలు వ్యక్తుల నాగరకతకు, సంస్కారానికి కొలమానాలుకావు. సహృదయులకే అవి రాణిస్తాయి. వారే నాగరకులూ, సంస్కారంకలవారునూ. రచయిత్రి ఈ విషయాన్నే ఉదాహరణపూర్వకంగా వివరించారు.]

మన నిత్యజీవితంలో అనుక్షణమూ ఎదురయ్యే అనేక ఘట్టాలలో తప్పక ప్రత్యక్షమయ్యేది సభ్యతా — సంస్కారమూ ఒక వ్యక్తి గొప్పతనాన్ని ఆ వ్యక్తి సంస్కారాన్నిబట్టి నిర్ణయించవచ్చు. ఈ సంస్కారానికి బీద గొప్ప తేడాలు గాని, పట్టణ పల్లెల తారతమ్యాలుగాని అడ్డురావు ఈనాటి సమాజంలో సభ్యతా సంస్కారాలు ఉన్నవారికంటే లేనివారే ఎక్కువగా కనబడుతున్నారు. పట్టణాల్లో నివసించేవారికి, నాగరికత తెలిసినందువల్ల వారిలో సంస్కారము ఎక్కువగా ఉంటుందని అందరూ అనుకుంటున్నదే కాని ఈమధ్య నేను చూసిన రెండు ఘట్టాలు మీముందుపెడుతున్నాను నిర్ణయించవలసినవారు మీరే

ఒక పెండ్లికి మద్రాసువంటి సంస్కృతీనిలయమైన మహాపట్టణంనుండి తరలివచ్చారు పెండ్లికొడుకుగారు బంధుమిత్రులతో పెండ్లికూతురు సామాన్యమైన ఆంధ్రదేశపుబస్తీకి చెందిన పిల్ల వారూ వీరూ కూడా ధనవంతులే పెళ్ళికూతురు తండ్రి పెళ్ళి వైభవంగా జరపాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు పెళ్ళికుమారుని తరఫువారు వచ్చీరాగానే పేచీలుపెట్టటం ప్రారంభించారు. విడిదికి ఫలహారంగా ఉప్మాకావిళ్ళు పంపగానే 'ఇడ్లీ' కావాలని తిప్పి పంపారు అప్పటికప్పుడు ఇడ్లీ అంతమందికి కావాలంటే ఎక్కడ దొరుకుతుంది ? పాపం ! ఆవూరి హొటళ్ళన్నీ వెదికితే మూడువందలవి ఫై ఇడ్లీలు ఎలాగో దొరికాయి వాటినే విడిదికి పంపారు ఈ గ్లాసులు బాగాలేవు, మంచివి (వీలైతే వెండివి) పంపితేగాని వీల్లేదు' అని కూర్చున్నారు. పిల్లతండ్రి బజారుకి పరుగెత్తి మూడుగ్రోసుల గాజు గ్లాసులు కొని విడిదికి పంపాడు వాటిల్లో వారు భద్రంగా మిగిల్చిపోయిన గ్లాసులు నాలుగే నాలుగు మిగిలినవన్నీ ఎక్కడివక్కడ పగలగొట్టి చిందరవందరగా చేశారు. ఇక విడిది ఇంటిని (పెద్ద మేడ) ఎంత అసహ్యంగా చెయ్యాలో అంతా చేసి పెళ్ళిలో ప్రతి అడుగుకి తగాదాలు పెట్టుకుని "బస్తీ వ్యవహారం అనిపించారే, ఏమాత్రం నాగరికత సంస్కారములేని వాళ్ళు" అని ప్రతివారిచేతా అనిపించుకుని వెళ్ళిపోయారు.

అదేసమయంలో పల్లెటూరిలో జరిగిన మరో పెళ్ళికి వెళ్ళే అవకాశం నాకు లభించింది వారు ధనవంతులూ ఎంతో మర్యాదస్తులూ పల్లెటూరి సంబంధంగదా మర్యాదలు బాగా జరుగుతాయో లేదో అని భయపడినవాళ్ళంతా కూడా వారి సంస్కారానికి మెచ్చుకోకుండా ఉండలేకపోయారు ఎంతో మర్యాద, చక్కని ఆదరణ చూపి అందరి మన్ననలూ పొందారు

నా యిటీవలి అనుభవంలో చూసిన యీ రెండు పెళ్ళిళ్ళల్లోని ఘట్టాలు ఎంతో ఆశ్చర్యాన్ని, విషాదాన్ని కలిగించాయి మద్రాసువంటి పట్టణంనుండి వచ్చేవారిలో ఎంతో సభ్యతా సంస్కారమూ ఉంటుందనుకుంటే వారిలోని అసభ్యతా, కుసంస్కారమూ, పల్లెటూరి వారిలోని నిర్మలమైన నిజమైన ప్రేమాదరణలు చూసి ఆశ్చర్యం, ఆనందం కలిగాయి అంతమాత్రంచేత అందరూ చెడ్డవారని, సంస్కార హీనులని నా భావంకాదు నగరాల్లో నివసించేవారిలో సంస్కార భావాలు నాగరిక లక్షణాలు ఎక్కువగా ఉంటాయని అంతా అనుకుంటారు కాని యీనాడు వ్యక్తుల్నిబట్టితప్ప వారు నివసించే ప్రదేశాల్నిబట్టి యీ సభ్యతా సంస్కారాలు కొలవలేము ఇది నా అనుభవంలో బుజువయింది

వ్యక్తిగతంగా యీ సభ్యతాసంస్కారాల్ని గురించి రాయాలంటే చాలా రాయవచ్చుకాని సామూహికంగా జరిగే వివాహకార్యాల్లో వీటి విలువ ఎక్కువగా కనబడుతుంది అటువంటి సందర్భాలలో కొంచెం సంస్కారంతో, కొంచెం సహృదయంతో ప్రవర్తిస్తే ఎవరికీ కష్టం కలుగదు

గుంటూరులో ఒక సంవత్సరం చదివి మెట్రిక్‌కు మూడుసార్లు హాజరైన ఒక అమ్మాయి నాకు తెలుసు వారిది పల్లెటూరు ఆ పిల్ల హైస్కూలులో ఐదవఫారం చదివేటప్పుడే "లేడీ మౌంట్ బాటన్" అని ఘనమైన బిరుదుపొంది 'హైహీల్స్' మీద తిరుగుతూ ఉండేది. ఏమాత్రం సంస్కారంగాని, నాగరికతగాని లేకుండా కేవలం సినిమాలు చూసి నేర్చుకున్న కృత్రిమసంస్కారంతో, తలకు మించిన గర్వంతో, అసభ్యమైన సంభాషణలతో 'పల్లెటూరిపిల్ల బస్తీ బడాయి' అని నలుగురిచేతా అనిపించుకుంటూ ఉండేది. సిక్స్తుఫారం తప్పిపోగానే గుంటూరువెళ్ళి మెట్రిక్ చదివింది. దానితోబాటు కుసంస్కారం కూడా పెరిగిపోయింది. ఎంతో అహంభావంగా మాట్లాడుతుంది. ఎదుట ఏమీ అనకపోయినా చాటున, అందరూ అసహ్యించుకుంటారు. తను యింతవరకూ మెట్రిక్ ప్యాసు కాకపోయినా, కాలేజీలోచేరి చదువుతున్నట్లు భావించుకుంటూ పూర్వస్నేహితులతోగాని, కనీసం బంధువులతోగాని మాట్లాడదు నాకుమాత్రం ఎంతో జాలిగా ఉంటుంది. పాపం ! అనవసరంగా 'నాగరికురాలి' ననుకుంటున్నది అనిపిస్తుంది. కేవలం పల్లెటూరిపిల్లగాపుట్టి పెరిగి బస్తీ అలవాట్లకు బానిసయిపోయి కృత్రిమ నాగరిక జీవనాన్ని అలవాటుచేసుకున్న ఆ అమ్మాయివంటివా రెందరో ?

ఈ సందర్భంలో మరోమాటచెప్పి ముగిస్తాను. మా స్నేహితురాలు ఒకామె ఉంది. పుట్టి పెరిగింది శుద్ధ పల్లెటూరులో డిగ్రీ తీసుకుంది. ఎంతో అందంగా ఉంటుంది. పైగా చక్కని చదువు, దానికితోడు స్వచ్ఛమైన హృదయం. కాలేజీలో రోజూ కోలాహలమే "స్టేట్ ట్రాన్సుపోర్టు"వాళ్ళకి దినదినమూ అదనపు లాభాలు. ఇంత 'బ్యాక్‌గ్రౌండు' ఉన్న ధనవంతుల అమ్మాయికి నిజంగా ఎంత గర్వముంటుందో చెప్పలేము. కాని ఆ అమ్మాయి జన్మసిద్ధమైన ఉత్తమ సంస్కారంతో ఎంతో సహృదయంతో అందరినీ ఎలుకరిస్తుంది ఆప్యాయంగా మిత్రుల్నీ, బంధువుల్నీ ఆదరిస్తుంది. ఈమధ్య తమిళ, తెలుగు, హిందీ చలనచిత్రరంగంలోని ఒక ప్రసిద్ధ దర్శక నిర్మాత ఆ అమ్మాయిని తన పిక్చర్లోకి తీసుకున్నారని తెలిసింది. ఆమె 'స్టేటస్' పెరిగిందిగదా మనతో మాట్లాడుతుందో లేదో అని అనుమానపడుతూనే వెళ్ళాము ఆశ్చర్యం కలిగింది అదే చల్లని ఆహ్వానం; అదే మధుర హృదయం ! ఆత్మీయమైన అదే ఆదరణ ! !

ఒక్కసారిగా నా 'మెట్రిక్' మిత్రురాలు గుర్తొచ్చింది ఆమెకూ, ఈమెకూ ఎంత తేడా ? ఎంత భేదం ? ఇద్దరూ పుట్టిపెరిగింది పల్లెటూరులో. ఇద్దరూ చదివింది, నేర్చుకున్నది పట్టణాలలోనే— చదువు సంస్కారాన్ని తెస్తుందేమో కొన్ని కొన్ని చోట్ల—అంతేకాని సహృదయం జన్మసిద్ధంగా రావాలిసిందే

ఎంతో పెద్దచదువులు చదువుకుని పేరు ప్రక్క నాలుగు అక్షరాలు (డిగ్రీలు) చేర్చుకున్న వారు ఎంతో గర్వంగా మాట్లాడుతారు వారిలో నాగరికత, సంస్కారం అన్నవి ఉన్నప్పటికీ సహృదయం కంచు కాగడావేసి వెతికినా కనబడదు

సభ్యతా సంస్కారాలు శ్రమపడి నేర్చుకుంటే రావచ్చుగాని సహృదయం జన్మతో రావాల్సినదే. మన స్త్రీలలో ఎంతో తక్కువగాఉన్న పై గుణాలు వచ్చేతరంవారిలోనైనా నిండుగా ఉండాలని కోరుకుంటున్నాను. ★



వనితా వాణి

స్త్రీలూ—సినిమాలు

పి. అనసూయగారు వ్రాసిన స్త్రీలూ—సినిమాలూ వ్యాసము బాగుంది. ఆ వ్యాసము చదివిన తర్వాత నాకు తెలిసిన ఒకావిడ గురించి వ్రాస్తున్నాను. ఆవిడగార్కి పిల్లలు లేరు. వాళ్ళకొక సైకిల్ షాపు ఉంది. ఆవిడ భర్తగారు సైకిల్‌షాపు మూసి వచ్చేసరికి ఆవిడగారు సినిమానుండి తిరిగి వస్తుంది. వాళ్ళింటికి, సినిమాహాలు చాలా దూరము ఉన్నప్పటికీ ఒకర్తె రిక్షా కట్టించుకొని వారానికి మూడు నాలుగు సార్లు వెళ్ళుతుంది. భార్యాభర్తలు రోజూ తగువులాడుకొంటారు. పక్కవాటావాళ్ళకే విసుగు పుడుతుంది. అయినప్పటికీ ఆవిడ తన అలవాటు మానుకోదు. అప్పుడప్పుడు ప్రక్కవాటా వాళ్ళ వద్దకువచ్చి, మా వారు చాలా మంచివారు, నె నొక్కర్తెనే, సినిమాకువెళ్ళినా ఏమి అనరు అంటుంది. వినేవాళ్ళకు ఏమి అనాలో అర్థముకాదు. ఆవిడగారి లాగ ఇంకెంత మంది ఉన్నారో ?

యన్ లక్ష్మిరెడ్డి (గాన్నుబండ)

* * *

సినిమా హాలు బయట, హాలు లోపలా జరిగే యుద్ధాలను, కొట్లాటలను, రచయిత్రి చక్కగా వివరించారు. నిజానికి ఏ వూరిలో చూచినా సినిమా హాలువద్ద పురుషులకంటే, స్త్రీల సంఖ్యే అధికంగా ఉంటుంది. ఈ వ్యాసం చదివి సినిమా పిచ్చి ఎక్కువగా వున్నవారు చాలా మటుకు తగ్గించుకోవచ్చు.

అవసరాల రాజేశ్వరి (చిత్తూరు)

* * *

స్త్రీలు సినిమాలంటే ఎల్లాంటి శ్రద్ధ చూపించేదీ, వారి భర్తల నెట్లా మాయచేసేదీ మొత్తానికి స్త్రీల ప్రవర్తనకే ఒక అద్దంలాంటి వ్యాసం వ్రాశారు. ఇల్లాంటి స్త్రీల ప్రవర్తనను సరిదిద్దు వ్యాసాలు వ్రాసి, వారిలో కొంతమట్టుకైనా మార్పు తేగలరని ఆశిస్తున్నాను.

సి. హెచ్ హనుబాబ్ (మడికి)

* * *

"స్త్రీలూ—సినిమాలూ" అన్న వ్యాసం చాల బాగుంది. ఆమె ఉన్నదున్నట్లుగా వ్రాసేరు. ఆమె వ్రాసింది చదువుతుంటే నాకొక సంగతి జ్ఞాపకం వస్తున్నది. మాకు తెలిసినవాళ్లొకరున్నారు లెండి. మధ్యతరగతి కుటుంబీకులే అనుకోండి. ఆమెకి సినిమాలంటె ఎంత పిచ్చో మరి చెప్పలేను. ఆ పూటకి లేకపోయినాసరే ఇంట్లోఉన్న పాత్ర సామానైనా తెగనమ్మో, తాకట్టుపెట్టో ఆరోజు సినిమా చూడవలసిందే అదైనా ఆమె ఒక్కరు కారు సుమండి. ముగ్గురు పిల్లలు, ఇద్దరు కోడళ్ళు, ఆమె. ఇంతమందీ వెళ్ళవలసిందే. అదైనా ఒకసారి కాదు. ఒక్కొక్క సినిమా అధమం, మూడు నాలుగుసార్లు చూడకపోతే వాళ్ళకి తృప్తితీరదట. ఇలాంటి మనుషులని చూస్తువుంటే చాల ఆశ్చర్యము కలగక మానదు. అనసూయగారు చెప్పినట్లు ఇంత సినిమాపిచ్చి శారీరకంగానే కాక, మానసికంగా కూడా అంత మంచిది కాదేమో అనిపిస్తుంది.

కుమారి దోసపాటి (బరంపురం)

* * *

పూర్తిగా స్త్రీలయొక్క నియమాలు, గుణాలు గూర్చి వ్రాశారు. స్త్రీలనుగూర్చి హేళనగా వ్యాసాలు వ్రాస్తే వనితాలోకం, ఎంతగా బాధపడుతుందో రచయిత్రి ఆలోచన చేయలేదు. ఈ వ్యాసంలో వారు వారి బంధువులకు, స్నేహితులకు సినిమాపిచ్చి ఎక్కువని—ఇంట్లో బియ్యం బజారు ధరకన్నా ఒక అణా తగ్గించి అమ్ముతారనీ వ్రాసినారు. వారి మనస్సు ఎంత నొచ్చుకుంటుందో ఆమె ఆలోచనచేయలేదు

సి. హెచ్. సుందరకుమారి (మద్రాసు)

* * *

వ్యాసము అతి సహజముగా స్వానుభవముమీద వ్రాసినట్లున్నది. పి. అనసూయగార్కి నా ధన్యవాదములు."

కొల్లా అమ్ములు (దేవగుప్తం)

* * *

ఈ సినిమాపిచ్చి స్త్రీలలోనే ఎక్కువగా ఉన్నట్లుంది. ఈ వేలం వెర్రిగల స్త్రీలకు ఈ వ్యాసం కనువిప్పు కాగలదు. మాకు తెలిసినావిడ ఒకావిడ వున్నారు ఆవిడ మొగుడ్ని ఆఫీసుకి, పిల్లల్ని స్కూలుకి పంపించేసి ఇరుగుపొరుగువారితో కలిసి మాటినీ సినిమాకు వెళ్ళిపోతుంది. ఐదుగంటలికి ఇంటికి వచ్చిన భర్తకు, పిల్లలికి గాడ్రెజ్ తాళంకప్ప స్వాగతమిస్తుంది పాపం ఆయన 'డూప్లికేట్' తాళంతో తెరుచుకొని లోపలికి వెళతాడు. ఇలా భర్తనీ, పిల్లల్నీ క్షోభపెట్టి సినిమాకి వెళ్ళకపోతేనేం ? చెప్పండి ! అంత సరదాగాఉంటే ఏ ఆదివారమో కుటుంబమంతా వెళ్ళొచ్చు. గొప్పకి అందరికీకూడా తనే టిక్కట్లు కొనిపెడుతుంది. ఇంక ఆ మానవుడు ఎంత సంపాదిస్తేమాత్రం ఏం కనిపిస్తుంది?

రామచంద్రుని సుందరీదేవి (మద్రాసు)

* * *

"స్త్రీలు—సినిమాలు" వ్యాసము చదువుతుంటే మన యెదుట నిజమైన, కృత్రిమ సంఘటనలతో గూడిన సినిమా జరుగుతూందేమోనని అనిపించింది దీనిలో సత్యమేమంటే సినిమాహాళ్ళలో ఆడవాళ్ళలో రావణయుద్ధం తప్పక జరుగుతోంది. పెద్దలు చెప్పినట్లుగా నూరు క్రాపులు కలసినా ఫరవాలేదుగాని రెండు కొప్పులు కలిస్తే చాలా అపాయం. అంతమాత్రాన మగవాళ్ళకన్న స్త్రీలకే సినిమా పిచ్చి ఎక్కువని చెప్పలేము. ఒకవేళ మగవాళ్ళ సంఖ్య ఎక్కువైతే ఆడవాళ్ళ సీట్లలో కూర్చుంటారుగాని, ఆడవాళ్ళు మగవాళ్ళ సీట్లలో లజ్జలేక ఎలా సర్దుకొని కూర్చుంటారు ? ఇలాంటి కొన్ని సందర్భాలు తప్ప మిగత ఉదాహరణలన్నీ సినిమా తెరలపైన దృశ్యాల్లాగా అగుపిస్తున్నాయి

భూపాళం సరస్వతి, జగదీశ్ (అనంతపురం)

* * *

పి. అనసూయగారు చెప్పినట్లు సినిమాపిచ్చి ఆడవాళ్లకే ఎక్కువ. అలాగని మగవారికి లేదని నేను అనటంలేదు. నామట్టుకు నాకు సినిమా పిచ్చి ఎక్కువే కాని ఈ ఊరు వచ్చిన తరువాత తగ్గింది. కారణం ఇక్కడ తెనుగు సినిమాలు అప్పుడప్పుడు వస్తాయి సినిమాలు చూడటం అలవాటు అయిన తరువాత చూడకపోతే చికాకు మా బంధువుల అమ్మాయికి సినిమా పిచ్చి జాస్తి. విడుదల అయిన మొదటిరోజే కష్టపడి వెళ్ళేది పెండ్లి అయిన తరువాత ఆ అమ్మాయి భర్త ఆమెను సినిమాకు తీసుకొని వెళ్లలేదు కావలసిఉంటే ఆమె నొక్కర్తినే వెళ్లమంటాడు సినిమాలు మితముగా చూడటము మంచిది

శ్రీ కృష్ణ (రూర్‌కేలా)

సెలవులిచ్చారు

వాసంతిగారు చెప్పినట్లుమధ్య తరగతి కుటుంబాల్లో ఆడపిల్లలు బి. ఏ లు, ఎం. ఏ. లు చదవడం అనవసరమని నా ఉద్దేశ్యము. ఏదో 'యస్సెల్సి'తో చదువాపితే అది పిల్లల తండ్రులకి పెళ్ళి చెయ్యడం సులభం అవుతుంది. ఆడపిల్లలు బి ఏ. లు, ఎం ఏ లు చదివి పెళ్ళిచూపులకు వెళితే ఆ పెళ్ళికొడుకులు "ఇంత చదువు మగవాళ్ళమధ్య చదివింది—ఎలాంటిదో ?" అని సందేహాన్ని వెలిబుచ్చుతారు.

ఎ ఎస్ ఆర్. (విశాఖపట్టణము)

* * *

మా మిత్రబృందం క్రితం వేసవి సెలవుల్లో చర్చించుకొన్న విషయాలనే వారు అతి సహజంగా తూచి వ్రాసినట్టున్నారు

వై శ్యామలాదేవి (కడప)

* * *

వాసంతిగారు వ్రాసిన వ్యాసం బాగుంది సెలవులను వృధా చేయకుండా చాలా బాగా వ్రాసినారు.

పి పెద్దపాప (నారయణపురంమెట్ట)

వనితాలోకంలో నా వ్యాసం "సెలవులిచ్చారు" చదివి ఆడవాళ్ళు పై చదువులు చదివేందుకు నేను వ్యతిరేకినని అనుకుంటారేమో—అలా ఎన్నటికీ కాదు. తప్పకుండా ప్రతివారు స్తోమతు కలిగి నంతవరకు చదవాలిసిందే అయితే అందులో సాధక బాధకాలు మట్టుకు వ్రాశాను ఏ వయస్సులో ఆ ముచ్చట ఉండాలన్నది పెద్దలు చెప్పేమాట. పై చదువులు వారినే చేసుకోవచ్చుగా !

"వాసంతి" (బందరు)

*

వాసంతిగారివ్యాసం చాలా బాగుంది. కాని వ్యాసం హెడ్డింగుకు విషయాలకు కొంచెం కూడా సంబంధం లేదు సెలవులను గురించి ఏమన్నా వ్రాస్తారేమో ననుకున్నాను కాని అదేం లేదు అంతా వివాహాన్ని గురించే

లమెగారు అన్నట్లు స్త్రీలకు వయస్సు మీరితే వివాహం జరగటం కష్టం ఈ వయస్సులు మీర డానికి కారణం చదువు అందుకే పాతకాలపు పెద్ద మనుష్యులు స్త్రీలకు ఎక్కువ చదువులు కూడ దంటారు మరొక్కమాట వయస్సు ముదిరిన మగవారు కూడా 16 లేక 17 ఏళ్ల యువతిని వివాహం చేసుకోవాలని అనుకుంటారు కారణం ? తమకు 20ఏళ్లున్నప్పుడు మనస్సులో అనుకున్నది 16 ఏళ్ల గల యువతిని అదే అలా అనుకుంటూ అనుకుంటూ ఉండగా వీరికి 30 ఏళ్లు దాటి పోతాయి అందుకే స్త్రీలకు వయస్సు మీరితే వివాహం జరగదంటారు. నేటి కాలంలో అందరూ చదువుకున్నవారే స్త్రీ పురుషులు యిద్దరు కూడా ఆలస్యంగా వివాహం చేసుకుంటున్నారు కాని ఒక్క తేడా ఈ పురుషులు తమలాగే ఆల స్యంగా వివాహం చేసుకుంటున్న వారిని చేపట్టరు. తాము అనుకున్నట్లు 16 ఏళ్ల యువతినే వరి స్తారు అలాంటప్పుడు 21, 22 ఏళ్లు పైబడ్డ యువతులు గతేం కావాలి ? అప్పటికి వారికి ఏ ముసలివాడో, రెండోపెళ్లి వాడో దొరుకు తాడు ' కొంతమంది సంఘానికి భయపడి వారినే వివాహం చేసుకుంటారు మరికొంతమంది కల కాలం కన్యగా ఉండిపోతామని శపథంచేసి అలాగే ఉండిపోతారు పురుషులు మాత్రం తమ కళ్ల ముందు పుట్టిన అమ్మాయిని (చూట్టా లయితే పెంచి కూడా) వివాహం చేసుకుని సుఖంగా ఉంటారు అలా అని నేను పురుషులను నిందించ చడంలేదు. ఇదంతా స్త్రీల తప్పే. స్త్రీలే ఎక్కు వగా చదివి వృధాగా ఆలస్యం చేస్తూ తమ జీవి తాల్ని నాశనం చేసుకుంటున్నారు. నేను చెప్పే దంతా ధనికులకే వారికి వివాహం చేసుకునే భాగ్యం ఉన్నా చేసుకోరు

కాని బీద యువతులకు చీకటి వెలుగు, ఆశ, నిరాశ అంతా ఒక్కటే ! డబ్బులేని కారణంగా వివాహం కాదు వయస్సు మీరుతుంది ఒకవేళ వివాహం జరిగినా ఏ ముసలివాడితోనో జరుగు తుంది

కుమారి టి. భూమాదేవి (చిత్తూరు)

* * *

వ్యాసం చాల బాగుంది. ఇది చదివిన తరువాత కొంతమంది అవివాహిత విద్యార్థినులు తమ మనస్సు లను కూడ మార్చుకొనగలరు. వాసంతి గారికి నా మనఃపూర్వక అభివందనములు.

ఎ నాగమల్లేశ్వరరావు (అలహాబాద్)

* * *

వాసంతి గారి వ్యాసం చదివాను నిజంగా 'సరోజ' చెప్పిన ప్రతి మాట యదార్థమే ఇటు వంటి వ్యాసాలు చదవడము వల్ల కొందరు స్త్రీలు మంకుతనం విడిచి పెద్దలమాటను అనుసరించటం జరుగుతుంది కాని ఎదుటివాళ్ళ స్థితిగతులను పరిస్థితులను విపులంగా విప్పి చెప్పినా తమ మన స్సునుధ్యేయాన్ని తొందరగా మార్చుకొనేవారు చాలా తక్కువ అని నా అభిప్రాయము

రాజమణి (కర్నూలు)

...గవారికి పవిత్రత

విశాఖగారితో ఏకీభవించలేకపోతున్నందుకు విచా రంగా ఉంది శ్రీరామచంద్రమూర్తి ఏకపత్నీ వ్రతుడు అని అంటున్నారంటే ఆకాలపు మగ వారికి ఎంతమంది భార్యలుండేవారో ఒక్కసారి ఆలోచించమని నా మనవి

బి సుభద్రాసదన్ (కొత్తఢిల్లీ)

* * *

శాఖా! విశాఖా ! విన్నవించావుగా విపులంగనీవు !
మగవారి మాయలు మరదళ్ళ మమతలు. . . . . .
పాదములు మరిలేవు వందనములు నీకు !

చందన (అజీజనగర్)

విమర్శలు

లతగారు వ్రాసినట్లు మనిషిని చూడగానే మనస్తత్వాన్ని కనిపెట్టలేము. కొందరు పైకి చూడ్డా నికి ఎంతో అమాయకుల్లా కనిపిస్తారు కాని ఉండే కల్మషమంతా వాళ్ళలోనే వుంటుంది అలాంటి వారినే "తేనె పూసిన కత్తులంటారు"

ఇద్దరు స్నేహంగావుంటే చూచి వోర్చలేని వారే కాకుండా కొందరు భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటే చూచి అసూయపడి భర్తను గురించి భార్య దగ్గిర, భార్యను గురించి భర్త దగ్గర విమర్శించి వారిలో వారికి కలతలు పెట్టే మహాతల్లులు లేక పోలేదు అలాంటి వారి ముందుపూర్వకాలము మందర మేలనిపిస్తుంది ఈ భార్యాభర్తలు ఒకరిని ఒకరు అర్థం చేసుకున్నవారైతే పరవాలేదు! లేకపోతే ఈ విమర్శలే ద్వేషాలుగా మారి, వారిని విడదీసేదాకా పోతాయి.


శ్రీమతి చియ్యేడు శారద సత్యన్నారాయణ
(అనంతపూర్)

*

శ్రీమతి పప్పు లక్ష్మీనరసమ్మగారు మగవారిని విమర్శిస్తూ "మగ పురుగులు" అని సంబో ధించటం బాగాలేదు వారు ఆ వ్యాసాన్ని అర్థం చేసుకోలేక పోయారు స్త్రీ పురుషుల బాంధవ్య మును ఇంత చక్కగా అర్థము చేసుకున్నందుకు నేను నేను వారిని అభినందిస్తున్నాను. ★

శంకరిప్రసాద్ (బొంబాయి—19)


ఎప్పుడూ ఇంతే 102 — శంకర్




మీరు చేసిన మేలు ఎన్నటికీ మరువలేను సమయానికి దేవుడిలా వచ్చి రక్షించారు
దాందేముంది లెండి మీరు వాళ్ళ చేతుల్లో ఎలా పడ్డారు
నిన్న ఏదో అర్జంటు పనుండి పక్క ఊరు వెళ్ళి, తిరిగి ఇప్పుడు రైలు దిగి వస్తున్నాను ఆ బండివాడు "మామూలు రోడ్డు కట్టేసేరు. తొందరగా తీసుకెళ్తానని చెప్పి నన్ను ఇలా తీసుకువచ్చి ఈ దొంగ వెధవతో కలిసి నన్ను దోచుకోబోయాడు సరిగ్గా సమయానికి మీరు
ఇంక మీకేం భయం లేదు లెండి మిమ్మల్ని జాగ్రత్తగా ఊళ్ళో దింపుతాను
ఇద్దరూ కలిసి ఇందాక తను వచ్చిన బండి దగ్గరకు వచ్చారు.
అక్కడ బండి వాడు బండిలో సవారి పోవాలనుకుని గుర్రాన్ని "ఛల్ ఛల్" అనడం వలన, గుర్రం నాలుగడుగులు వేయడం వలన బండివాడు తల్లకిందులై మొర్రో మొర్రో మని మొత్తుకుంటున్నాడు
బాబోయ్ బాబోయ్
వెంటనే వాడి కట్లు విప్పి —
పిచ్చిపిచ్చి వేషాలేశావంటే మక్కెలు విరుగుతాయ్ మమ్మల్ని మర్యాదగా ఊళ్ళోకి తీసుకెళ్ళు
సిత్తం బాబూ సిత్తం సిత్తం
అంటూ బండి వెనక్కి తిప్పి దౌడు తీయించాడు ముసలాయన బండి ఎక్కడిది, ఎక్కడని, ఏమైందని గాని ఎవరూ ఏం మాట్లాడలేదు

దేవయ్య కథ

— రొయ్యూరి సూర్యనారాయణ



జరిగిన కథ

పూర్వం ఒకానొక దేశంలో ఒక రైతు ఉండేవాడు. అతనికి వాకయ్య, రామయ్య, దేవయ్య అనే ముగ్గురు కొడుకులు; మారమ్మ అనే కూతురు ఉండేవారు. దేవయ్య తెలివి తక్కువవాడు; మారమ్మ మూగది, చెవిటిది. వాకయ్య సైన్యంలో చేరి జాగీరు సంపాదించాడు. రామయ్య వ్యాపారంలో ఆరితేరాడు. దేవయ్య వ్యవసాయం చేసుకుంటూ తండ్రిని చెల్లెలిని కనిపెట్టుకొని ఉన్నాడు. కొంత కాలం తరవాత వాకయ్య, రామయ్య వచ్చి తమ భాగాలు పంచుకుపోయారు. అన్నదమ్ములు తగవులాడుకోకుండా ఇలా కాలం గడపటం ఆ ఊరి పొలిమేరలో ఉన్న దెయ్యానికి నచ్చలేదు. వారిలో వారికి పడకుండా చెయ్యమని తన ముగ్గురు పిల్లల్ని ప్రోత్సహిస్తుంది. అవి మూడూ ఆ అన్నదమ్ముల పనులు పాడుచేయడానికి ప్రయత్నిస్తాయి, దేవయ్య మాత్రం లొంగిపోడు. వాకయ్య, రామయ్య ఆస్తులు పోగొట్టుకొని, తండ్రి పంచను చేరుతారు. దేవయ్య అన్నలను ఆదరిస్తాడు.

ముగ్గురన్నా దమ్ములూ ఎంతో హాయిగా జీవితాలుగడుపుతున్నారు. వస్తాదు వాకయ్య జొన్నకంకి సైనికుల సహాయంతో అసలు సైనికులని సంపాదించగలిగాడు. ఆ సైన్యబలగంతో ఎటువంటి వారినైనా సరే అణగద్రొక్కే సాహసం వచ్చింది. అతనికి క్రమంగా అతడొక నిరంకుశ ప్రభువుమాదిరి అయిపోయాడు. అతనికి ఏమి కావాలంటే అది, అతని కన్ను దేనిమీదపడితే అది, అతని స్వంతం కావలసిందే.

ఇక లావుపాటి రామయ్య విషయం అలాగేవుంది. దేవయ్య యిచ్చిన డబ్బు వృథాచేయక పోగా అభివృద్ధి చేశాడు. తన ప్రజలపై అనేక రకాల పన్నులువేసి తన బొక్కసం నింపుకున్నాడు. అతని హయాంలో నడిస్తే పన్ను, కూర్చుంటే పన్ను; జుట్టుపన్ను బట్ట పన్ను సరేసరే! ఈ విధంగా ప్రజలనుంచి లక్షలాది ధనం గుంజేవాడు. తమదగ్గర డబ్బు అయిపోవటంవల్ల ప్రజలంతా రామయ్య దగ్గర కూలిజనంగా పనిచేయడానికి సిద్ధపడ్డారు. ఆ విధంగా రామయ్య అధికారం పొందాడు.

అలాఅని దేవయ్య కూడా అసౌఖ్యంగా లేడు. మామగారైన మహారాజు చనిపోయిన తరవాత అతనికి రాజ దుస్తులు ధరించాలని లేదు. అందుకని విలువైన ఆ దుస్తులన్నింటిని తీసి, భార్యకిచ్చి పెట్టెలో

(43-వ పేజీ చూడండి)



కాళిదాసు ఇంటి వరండాలో ఎవరో సెలన్నా నిండని పసిపిల్లవాణ్ణి విడిచి వెళ్ళారు భార్య మరణంతో, వృద్ధురాలైన తల్లి తప్ప వేరే ఆడదిక్కులేని కాళిదాసు ఆ అనాథ బాలుణ్ణి పెంచడానికి సిద్ధపడతాడు. శంకరశాస్త్రి తనకూతురు రుక్మిణికి సంబంధం చూసి పెట్టమని కాళిదాసును అడుగుతాడు. జానకీ రామారావు కాళిదాసు చిన్ననాటిస్నేహితుడు. దొంగనోట్లుఅచ్చువేసిన నేరానికి అతణ్ణి పోలీసులు అరెస్టుచేస్తారు. కాళిదాసు ఇంటికి చదువుకోటానికి వచ్చిన గోవిందు డబ్బులతో ఉన్న హుండీ దొంగిలిస్తాడు. నిరంజనశర్మ కూతురు వర్ధని ఆత్మహత్య చేసుకుంటుంది. రుక్మిణికి మురళితో వివాహం నిశ్చయం అవుతుంది. కాళిదాసు తన అక్కగారి ఊరికి బయలుదేరివెడతాడు. ఆ ఊళ్ళో తల్లిదండ్రులులేని ఒక యువతి ఎవరితోనో లేచిపోయిందని వింటాడు.

ఈపూట తెలివి వచ్చినప్పుడు ఆమె ఒక చిత్రమైన కోరిక కోరింది మిమ్మల్ని ఇక్కడికి పిలిపించమనీ, మిమ్మల్నిచూసి ఆ గుక్కెడు ప్రాణాలూ వొదులుతాననీ అన్నది కారణం చెప్పబోయిందేకాని ఆమె శరీరాన్ని వాతం కమ్మివేసి, మళ్ళీ స్పృహ తప్పిపోయింది ఆమెను చూస్తూవుంటే గుండె తరుక్కుపోతున్నది మా శక్తి యుక్తులన్నీ ఉపయోగించి శ్రమ పడుతున్నాం మీరు దయతో ఒకసారి వెంటనే రావలసినది ''

కాళిదాసు ఆశ్చర్యపోయాడు ''పరంధామయ్య ఆ చీటీని నిన్ననే వ్రాశాడు అయినా ఆమె ఎవరో తనను చూడాలని కోరటం ఏమిటి ?'' అతనికేమీ అర్థం కాలేదు ఒకసారి వెళ్ళివస్తేనే గాని యీ చిక్కు సమస్య విడదు

అతడు పట్టాభినీ, విద్యార్థులనూ అలాగే కూర్చోమనిచెప్పి లాల్చీ వేసుకుని ఆ వ్యక్తివెంట బయటికి వచ్చాడు సూర్యుడస్తమిస్తున్నాడు సూర్యకిరణజాలం జగత్తు అంతటికీ బంగారుపూత వేస్తున్నది. పక్షులన్నీ తమ తమ గూళ్ళనూ, పిల్లలనూ, సంసారాలనూ చూసుకునే తొందరలో హడావిడిగా ఎగిరిపోతున్నాయి ఎండ అప్పటిదాకా తన ప్రతాపాన్ని వెలిగించి అందర్నీ బాధపెట్టి పొద్దువాలిపోయేసరికి శక్తిహీనమై చల్లబడింది.

కాళిదాసు ఆ వ్యక్తివెంట వైద్యశాలలో ప్రవేశించాడు మామూలుగా మందులిచ్చేశాఖకాక, లోపల 'నర్సింగ్‌హోమ్' వుంది అతడు వెళ్ళేసరికి సుబ్రహ్మణ్యం వరండాలో ఎదురై నమస్కరించి, ''మా జీతాలు కొద్దిగా పెరిగినయ్‌సార్ ! మీతో చెబుదామంటే యిన్నాళ్ళూ మీరు కనిపించనే లేదు మావాడు బాగా బుద్ధిమంతుడైనాడు. . . యిల్లువిడిచి ఎక్కడికీ వెళ్ళటమేలేదు . . .'' అన్నాడు

కాళిదాసు తలవూపి ''అవన్నీ సరేనండీ. ఈ చీటీ ఏమిటి ?'' అని ప్రశ్నించాడు. సుబ్రహ్మణ్యం అది చూసి ''హోహో ! ఈ విషయమా ? అన్నట్టు చిత్రంగానే వుంది సుమండీ. ఇదుగో యిలారండి . . . .ఈమె ఎవరో యింతవరకూ అంతుబట్టలేదు ఇక్కడ రిజిస్టరులో మాత్రం వసుంధర అని పేరుచెప్పి వ్రాయించింది. పాపం! ఇప్పటికే మొండిగా బ్రతికింది. ఈపాటి కెప్పుడో దాటిపోయివుండవలసింది. అయినా ఏకారణం చేతనో ప్రాణం యింకా గుటగుటలాడుతూనే వుంది మధ్యాహ్నం పరంధామయ్యగా రిక్కడ వుండగా ఆమెకు తెలివివచ్చి ఆయనతో అయిదారు నిముషాలసేపు మాట్లాడింది ఆయన త్వర త్వరగా మీ కోసమే బయలుదేరివెళ్ళారు'' అన్నాడు.

ఆగది చిన్నది రెండు వైపులా రెండు కిటికీలున్నాయి. కిటికీ అవతల ఆవరణలో ఒక బాదం చెట్టువుంది. కుడిచేతివైపు కిటికీ పక్కగా ఒక ఇనుపమంచంలో ఆమె పడుకునివుంది. కాళిదాసు సందేహిస్తూనే అటు చూశాడు.

ఆమెశరీరంలో రక్త మాంసాదులన్ని హరించిపోయి వట్టి అస్థిపంజరం మాత్రం మిగిలి వుంది.


బరువుగా వూపిరి పీలుస్తున్నది. జుట్టుఅంతా చెదిరిపోయివున్నది మొహమంతా తెల్లగా పాలిపోయి రక్తవిహీనమై వుంది మొహంలో మృత్యుచ్ఛాయ స్పష్టంగా కనిపిస్తున్నది ఆమె మెడలోనూ, చేతులకూ చిహ్నమెత్తు ఆభరణమైనా లేదు ఎడమకాలికొక పాత వెండి గొలుసు మాత్రం వుంది

కాళిదాసు యిక అటు చూడలేక మొహం తిప్పుకుని యివతలికి వచ్చేశాడు. ఈలోపల పరంధామయ్య త్వర త్వరగా వస్తూ, ''మీ రిక్కడ ఉన్నారా ? మీకోసం మీ యింటికి వెళ్ళివస్తున్నాను మీ రిక్కడికి వచ్చారని వారన్నారు. మళ్ళీ ఆదరాబాదరాగా యిలా పరిగెత్తుకు వచ్చాను. ఎంత చిత్రం ! అరే అబ్బాయీ ! కాసిని మంచి నీళ్ళివ్వరా త్వరగా'' అన్నాడు. ఎవరో కుర్రవాడు వెంటనే మంచినీళ్ళు తెచ్చి ఆయనకు అందించాడు. కాళిదాసు నెమ్మదిగా ''ఏమిటండీ యిదంతా ? నాకేమీ అర్థం కావటంలేదు'' అన్నాడు

పరంధామయ్య పైపంచెతో మొహం తుడుచుకుంటూ ''అవును మీకు అర్థం కాదని నాకు తెలుసు అయినా ఎటువంటి చిత్రపు రోజులొచ్చాయి కాస్త ఆగండి మీకు అంతా విస్తరంగా చెబుతాను యిలా నా గదిలోకి రండి'' అన్నాడు

వారు ముగ్గురూ మరో గదిలోకి వెళ్ళి కూర్చున్నారు పరంధామయ్య ఒక్కక్షణం ఆగి, 'మధ్యాహ్నం ఆమెకో అయిదారు నిముషాలసేపు స్పృహ వచ్చింది అప్పుడు నేను ప్రక్కనే కుర్చీలో కూర్చునివున్నాను కళ్ళు తెరిచి చుట్టూచూసి, నెమ్మదిగా ''ఆయన రాలేదా ?'' అని అడిగింది. నేను ''కబురు పంపించాము ఆయన ఏవో


(41-వ పేజీ చూడుడు)



సుందరం సురుచిరం
సుస్వరం సుమధురం
శోభనం మోహనం
గాన రాజ్యేశ్వరం

మల్లీశ్వరి సంగీతం
మళ్లీ కావాలంటే
మళ్లీ మల్లీశ్వరినే
తియ్యాలా? వెయ్యాలా?
వేడాలా మరియొకపరి
పాడాలా నీలాంబరి
ఉయ్యాలా ఊపాలా?
వెయ్యాలా? చెప్పుమయ్యా
నిరుడు విరిసిన
స్వర సరోజాలెక్కడయ్యా
కరడు గట్టిన
గానసుధలను కరుగవయ్యా

నౌషదం పరమౌషధమ్మని
ఎవరు అన్నారు?
మీరేల విన్నారూ?
మీలోని గుప్త సుప్త
సప్తస్వర వనౌషధం
మాకు కావాలి చెప్పారూ



శ్రీమతి సావిత్రి, ఆమె భర్త జెమినీ గణేశ్.

భూతలస్వర్గం

సావిత్రీ గణేశ్

ఈ భూతలస్వర్గాన్ని చూడాలని మేం కల్లో కూడా అనుకోలేదు ఈ సంవత్సరం వేసవిలో విదేశాలకు వెళ్లాలనుకొని ఆ మూడునెలలూ ఎవరికీ షూటింగు ప్రోగ్రాం యివ్వలేదు. కాని "తానొకటి తలిస్తే దైవ మొకటి తలుస్తుం" దనే సామెత ఋజువైంది. శ్రీధర్ (పెళ్లికానుక దర్శకులు) గారు తీయబోయే 'హనీ మూన్' లో మావారు నటిస్తున్నారు. ఆ చిత్రాన్ని పూర్తిగా అవుట్‌డోర్‌లో తీయాలని ముందే అనుకున్నారు. కానీ వేసవి కాలంలోనే అనుకోలేదు. కాశ్మీరు లొకేషను చూచి వచ్చిన శ్రీధర్‌గారు వెంటనే మా యింటికి వచ్చి,

"బ్రదర్ ! మే జూన్ నెలల్లో అయితే కాశ్మీరులో పువ్వులు బాగా ఉంటై తోటల్లో. చుట్టు ప్రక్కల ఉండే కొండలమీద మంచు ఉంటుంది. అప్పుడైతేనే అక్కడ 'షూట్' చేయవచ్చు. లేక పోతే ప్రయోజనం లే"దంటూ కూర్చున్నారు

సరే ! ఏం చేస్తాం. మేము విదేశాలకు వెళ్లా అనుకున్న ఆ రెండు మూడు నెలలు కాశ్మీరు వెళ్లి అక్కడ ఉపయోగించాలి అన్నారు. నా మొహం కుడ్డిచెంబు అంతైంది. మూడు సంవత్సరాల నుండి వెళ్లాలి వెళ్లాలి అని ఉబలాటపడితే ఈ సంవత్సరాని కైనా విదేశాలకు వెళ్లగలుగుతున్నామని అనుకున్న నాకు పిడుగుపడ్డంత పనైంది. "మన దేశంలోనే కొన్ని ముఖ్యమైన ఊళ్లు మనం చూడలేదు కాబట్టి ఈసారికి మనం కాశ్మీరుకు వెళ్లి, వచ్చే సంవత్సరం విదేశాలకు వెళ్దాం" అంటూ మావారు నన్ను సముదాయించటం మొదలుపెట్టారు ఎలాగైతేనేం చివరకు ఒప్పించారు కాశ్మీరు భూతలస్వర్గం అంటారు. తప్పకుండా చూడవలసిందే అని నేనూ తృప్తిపడి ప్రయాణానికి సిద్ధమయ్యాను మే 4 వ తేదీన టిక్కెట్లు కొని ముందే తయారయ్యాం ఈలోపుగా నాకు పూర్తి అవుతవనుకొన్న షూటింగులు కొన్ని అవాంతరాలవల్ల పూర్తికాలేదు వారం రోజులుంటే చాలు, విడుదల కాబోయే చిత్రం షూటింగుపని పూర్తవుతుంది 'ఈలోగా వెళ్లి తిరిగి రావటమెందుకు, ఒకసారే పని పూర్తిచేసు కుని వస్తాను ముందు మీరు వెళ్లండి' అని మా వారిని బయల్దేరదీశా అనుకున్నదానికంటే ముందు గానే షూటింగులైపోయినందువల్ల 10 వ తారీఖున నేనూ, మా అమ్మ, మా పాప, మేనేజరుతో సహా బయల్దేరాం. 'మద్రాసులో నిర్మాత లందరికీ జూన్ నెలాఖరుకి తిరిగి వస్తా'నని చెప్పేశాను

పదవ తారీఖు రాత్రి 9 గంటలకు ఢిల్లీ చేరుకున్నాం. సామాను తీసుకొస్తానని మేనేజరు వెళ్లారు. ఎంతసేపటికీ రాలేదు ఏమిటో చూద్దామని నేనూ వెళ్లాను. తీరా చూస్తే ఒక పెట్టె తప్పిపోయింది. నంబర్లు మారిపోయినందువల్ల పెట్టెలు కూడా మారిపోయినయ్. ఇహ చూడండి మా అమ్మ ఖంగారు ! అయ్యొయ్యో బట్టలన్నీ అందులోనేవున్నై, ఎలాగూ అని కూర్చుంది. అక్కడ ఉన్నవాళ్లల్లో ఒకరు ఆంధ్రులు. ఆయన వచ్చి 'మేం చూసి తీసుకువస్తాం మీరు వెళ్లండమ్మా' అని మా అడ్రసు తీసుకున్నారు ఏంచేస్తాం, మన దైతే దొరుకుతుంది, లేకపోతే లేదని హొటల్‌కు వెళ్లాం. మా అమ్మకయితే నిద్ర పట్టలేదు. పెట్టె దొరకలేదని ఇంటికి ఫోన్ వచ్చింది అసలే మా అమ్మకు కొంచెం బ్లడ్‌ప్రెషర్. ఈ వార్త వినేటప్పటికి అది ఇంకా కొంచెం ఎక్కువయింది ఆవిడను సర్దేటప్పటికి నా తల ప్రాణం తోకకు వచ్చింది.

కొంచెం కునుకుపడుతూ వుంది. ఈలోపుగా ఎవరో తలుపు కొడుతున్న చప్పుడయింది. ముందు నేను కలనుకున్నాను చప్పుడు ఇంకా ఎక్కువవుతున్నది. తలుపు తీద్దాం గదా అని లేచి, వెళ్లబోతుండగా 'నీకేమైనా మతి పోయిందా అర్ధరాత్రిపూట ... ఎవరో, ఏమో . తలుపు తియ్యొద్దు' అంది మా అమ్మ అక్కడ రానురాను తలుపు కొడుతున్న శబ్దం ఎక్కువవుతోంది ఇహ పట్టలేక మా అమ్మ 'ఉండు నేను చూస్తాను' అని నమిట నడుంకి బిగించి మరీ, తలుపు తీసింది. అంతే అలా నోరు తెరుచుకు నిలబడింది ఏమిటో నని వెళ్లి చూద్దునుగదా! నేనూ నోరావులించేశాను. ఇంతకి ఏమిటో తెలిసిందా ! "పె .... పె . . పెట్టె" అన్నది మా అమ్మ. 'అ . . అ . అవునమ్మా' అన్నాను నేను తెచ్చిచ్చినవారికి కృతజ్ఞతలు చెప్పి మాపాప నిద్ర పోతోందో లేదో నని చూశాను. మీరేమన్నా అవస్థపడండి నాకేబాధ లేదు అన్నట్లు నిశ్చింతగా బజ్జుంది దొంగపిల్ల. మనమరాల్ని చూచు కుంటూ మా అమ్మ కూడా హాయిగా నిద్రపోయింది. నేనూ అలాగే కునుకుతీశాను.

ఉదయం తొమ్మిది గంటలకు తయారయ్యాము కాశ్మీరు విమానానికి మళ్లీ ఒక అవాంతరం . .. టికెట్లు లేవు ! 'మీ బదులు ఎవరి పేర్లో పొరపాటున పడ్డయ్ ! మీరు రేపు వెళ్లాలి సిందే' అన్నారు చేసేదిలేక హొటలుకు తిరిగి వెళ్లాం. అక్కడ ఎండ భరించలేం మా అమ్మాయి కాశ్మీరు ఏదీ, నాన్న ఏరీ అంటూ రామాయణం మొదలుపెట్టింది సముదాయించటం మావల్ల కాలేదు. సాయంత్రం 5 గంటలకు, మా అమ్మకూ పాపకూ ఢిల్లీలో చూడవలసినవన్నీ చూపించి మర్నాడు కాశ్మీరుకు బయలుదేరాం మధ్యాహ్నం 12—30 గంటలకు కాశ్మీరు ముఖ్య కేంద్రమైన శ్రీనగర్‌కు చేరాం 11 వ తారీఖుననే మేము వస్తామని మావారు విమానాశ్రయానికి కాశ్మీరు స్నేహితులతో సహా వచ్చారట. మేము రాలేదని తెలుసుకుని ఆయన స్నేహితులు ఇంతమంది ప్రయాణీకుల్లో మీవారు ఎవరు లేరా అని తిరిగి వెళ్లిపోయారట. 12 వ తారీఖున మమ్మల్ని చూడగానే ప్రాణం లేచివచ్చినంత పనైంది. ఇహ మా అమ్మాయి మరి నాదగ్గ రెందుకుంటుంది, ఒక్క దూకు దూకింది వాళ్ల నాన్నగారి దగ్గరకు

మేము వెళ్లిన రెండు మూడు రోజుల వరకు బయటికి వెళ్లడానికి వీల్లేనంతగా వర్షాలు. తరువాత అక్కడ చూడవలసిన వూళ్లన్నీ చూట్టం మొదలుపెట్టాం. ముఖ్యంగా అక్కడకు వెళ్లిన తరువాత పంజరంలోనుండి బయటపడ్డ చిలుకలా



సావిత్రి, జెమినీ గణేశ్ మొదలైనవారు

అయిపోయాన్నేను. మద్రాసులో కదిలితే కారు. ఇక్కడో . కదిలితే నటరాజా సర్వీస్ (కాలినడక)! గుల్‌మార్గ్, ఖిలన్‌మార్గ్, సోనామార్గ్—అమరనాథ్ తప్ప అన్నిపూళ్ళూ చూచాం. బోటు హవుస్‌లో ఒకరోజు మాత్రం ఉన్నాం. అక్కడ మాకు నచ్చలేదు. రాత్రి 8 గంటలయేసరికి కప్పలు బెకబెకలాడటం మొదలుపెడుతుంటై.


రెండవరోజు మేము ఎప్పుడూ ఉండే ఇంటికి వచ్చేశాము. మేమున్న యిల్లు కాశ్మీర్ ఫుడ్ కంట్రోలర్ శ్రీ ఖాదిరీగారి 'గెస్ట్ హవుస్' ఒకరోజున మేమూ, ఖాదిరీగారి కుటుంబమూ పిక్నిక్‌కు వెళ్ళాం. అక్కడ ట్రౌట్ ఫిష్ (మంచు కరిగి ప్రవహించే నీళ్లలో ఉండే చేపలు) ఉన్నై. గాలంవేసి వాటిని పట్టాలంటే అదొక పెద్ద పని. అక్కడి వాళ్లకు మంచి వినోదం కూడా. నేను కూడా ఒక గాలం తీసుకెళ్లి చేపలు పడదామని నీళ్లలోకి దిగాను. ఒబ్బ ఎంతో చల్లగా ఉన్నాయి నీళ్ళు. కాళ్ళు కదపలేకపోయా. ఈలోపుగా మా పెద్దమ్మాయి నేను పట్టాను చూడండి పిన్నీ మూడు చేపలు అంటూ వచ్చింది. నే వెళ్ళాగో ఒక్క చేప పట్టేటప్పటికి మళ్ళీ మూడు చేపలు తీసుకొచ్చిందిపిల్ల! మావెంట వచ్చిన ఖాదిరీగారు, ఆయన కుటుంబం ఆ చేపల్ని ఒక్క దెబ్బలో వూదిపారేశారు. కాశ్మీరు చీరెలు కొంటానికి ఒకరోజున నేనూ మావారు బజారు బయల్దేరాం. ఆయన నటించినహిందీ మిస్సమ్మ, (హిందీ) 'దేవతా', 'నజరానా' చిత్రాలు ప్రజాదరణ పొందటంవల్ల జనంఒక్కదెబ్బకు వచ్చిపడ్డారు. తప్పించుకు వెళ్లటం బ్రహ్మప్రళయమైంది. మళ్ళీ ఆయన్ను మాతో బజారు తీసుకెళ్తే ఒట్టు!

పదిహేను రోజులు గడిచింది. మా అమ్మకు ఇంటికి వెళ్లాలనే పిచ్చ పట్టింది. మేం తిరిగే వూళ్ళు చలికి తట్టుకోలేక ఆరోగ్యం చెడిపోవచ్చు గనుక మా పాపను కూడా ఆమెతోపాటు పంపించాను. తీరా పాప మాతో లేకపోయేటప్పటికి ఏదో లోపం కనిపించింది. పదిమంది లేనంతగా అనిపించింది. ఖాదిరీగారి కుటుంబమూ, ఎంతో ఇదయ్యారు విజ్జి వెళ్లిపోయినందుకు

మర్నాడే కంపెనీవాళ్లంతా పహల్‌గాం అనే వూరికి షూటింగుకు బయల్దేరారు. ఈ పది రోజులూ ఇక్కడే షూటింగు అన్నారు. ఆ వూళ్ళో చూట్టానికి ఏమీ లేకపోయినా ఆరోగ్యానికి చాలా మంచివూరు. అక్కడికి 2 మైళ్లలో ఉన్న సోనేమార్గ్ దగ్గర షూటింగు అన్నారు. షూటింగ్ చూడడానికి నేనూ బయల్దేరాను. మంచు కొండలపైన మావారికి, వైజయంతికి షూటింగు. పహలాగాం నుంచి అక్కడకు వెళ్లటానికి పోనీస్ (గుర్రాలు) ఏర్పాటు చేశారు. రోడ్డంటూ ఏమీ లేదు. రాళ్లల్లో రప్పల్లో పడిపోవటమే. ఒక ప్రక్క కొండలు. ఇంకొకప్రక్క లోయ. క్రిందకు చూస్తే పడిపోయినంత పనౌతుంది. మాతోపాటు వైజయంతీ, శ్రీధర్‌గార్లు కూడా గుర్రాలమీద బయల్దేరారు. శ్రీధర్‌గారు వైజయంతిని చూచి పాపా (ఆమె ముద్దుపేరు) భయంగా ఉందా నెమ్మదిగా వస్తున్నావు? అన్నారు. వాట్ డూ యూ మీన్ అన్నది. అంతే. వైజయంతి పంచకళ్యాణిపరుగుతీసింది.

మంచుకొండలపైన షూటింగు జరిగింది. అందరం కొండమీది నుంచి దిగుతున్నాం. ఇంతలో ఒక పెద్ద కేక వినిపించింది. తిరిగిచూద్దుంకదా వైజయంతి మంచుమీద నడుస్తూ కాలుజారి పడింది కాబోలు ఆమె నడవకుండానే క్రిందికి జారి వచ్చింది. మంచుకు కొట్టుకుపోయి, కాలు దెబ్బ తగిలి రక్తం కారటం మొదలుపెట్టింది. సాయంత్రానికి పహల్‌గాం చేరుకున్నాం. హొటలు చుట్టూ జనంతో ఒకటే అల్లరిగా ఉంది. ఏమిటయ్యా యిది అని చూద్దుంకదా! బొంబాయి హాస్యనటుడు జానీవాకర్ వచ్చాడన్నారు. అసలే యిక్కడ స్థలం తక్కువ. అటూ యిటూ తిరగటానికి లేకుండా జనం...ఎలాగో వాళ్ళందర్నీ తప్పించుకుని రూములోకి వెళ్లాం.

(38వ పేజీ చూడుడు)



మిత్రులతో సావిత్రీగణేశ్.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

11-10-1961 బుధవారము మొదలు
17-10-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం గ్రహస్థితి అనుకూలంగా ఉన్నది. ఒకప్రక్క శత్రుబాధ కొద్దిగా కనుపిస్తూ ఉంటుంది. కాని, మీమాట నేర్పుతో బయట పడకుండా సాధించుకోగలుగుతారు. ముందు ముందు జరుపవలసిన పనులనుగురించి ఒప్పందాలు చేసుకుంటారు. బాహ్యవిషయాలలో చాలా అనుకూలమైన కాలం తోటివారితో కలిసి మెలిసి పనిచేసి వృత్తి ఉద్యోగాలలో గౌరవం సంపాదిస్తారు. కుటుంబంలో శుభ పుణ్యకార్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి అయితే మన శ్శాంతి, దేహ సౌఖ్యము లభిస్తవి ముందు అనుకున్న పనులలో కొన్ని వాటంతట అవే ఆగిపోవటంవల్ల ముందు అసంతృప్తిగాఉన్నా నిదానంగా మేలు కనుపిస్తుంది వారాంతంలో పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. 11, 12 తేదులలో కారణంలేని స్పర్థలు, ఏ పని చేదామనుకున్నా ఆందోళన.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

"ఒకమాట మాట్లాడితే తక్కువ. రెండు మాటలు మాట్లాడితే ఎక్కువ" మిమ్ము లను గురించి చాటున అనుకునే మాటలు మీదాకా రావటంవల్ల కోపము, బాధా కలుగుతవి. ఇతరులకు అప్పు ఇవ్వటంవంటి పనులలో జాగ్రత్తగా ఉండండి ప్రయాణాలు చాలావరకు సుఖంగానూ, లాభదాయకంగానూ జరుగుతవి క్రొత్తమనుష్యుల వల్ల మంచిమాట, సమయంలో సహాయము లభిస్తవి. వృత్తిలో మీరు అనుకున్నంత శ్రమ ఉండదు. ధర్మకార్యాలు అనుకున్న ప్రకారం సలక్షణంగా చేయుగలుగుతారు. మాటల సందట్లో మిమ్ములను చల్లగా మోసంచేసి భారం మీపైన వేయటానికి చూచేవారు ఉంటారు. జాగ్రత్తగా ఉండండి ధనాదాయం విశేషంగా పెరగదు. కాని, లోపం ఉండదు 15, 16 తేదులలో ఉపయోగంలేని కాలక్షేపాలు, ఆడంబరం నిమిత్తం ఖర్చులు

గ్రహస్థితి

సింహంలో రాహువు, సింహ కన్యలలో శుక్రుడు, కన్య తులలలో సూర్యుడు, తులలో కుజ, బుధులు, మకరంలో గురు శనులు, కుంభంలో కేతువు, తుల వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈవారం మనస్సులో కారణం తెలియని ఆదుర్దా కలుగుతూ ఉంటుంది పిల్లల ఆరోగ్యం బాగుండదు. కోర్టు కచేరీలలో మీ మాటకు మదింపు, ఉపయోగము లభిస్తవి విలువగల వస్తువులు కొంటారు మీకు ఆప్తులుగా ఉంటున్నవారే ఈ సమయంలో మీ అభిప్రాయానికి అడ్డురాగల అవకాశాలున్నవి. ఇంతకుముందు శ్రమపడి చేసిన పనులవల్ల కొంత ఫలితం పొందగలుగుతారు. సమయంలో ఉద్రేకపడకుండా చూచుకొనటం అవసరం అనేక రకాల మనుష్యులతో కలుస్తూ, రకరకాల పనులలో ప్రవేసిస్తూ ఉంటారు. కాని, ఒక్కటీ సంపూర్తిగా లాభించదు ఇతరుల నిమిత్తం శ్రమపడి పని చేయగల వోర్పు, శక్తి తగ్గే అవకాశాలున్నవి 13, 14 తేదులలో కుటుంబంలో అభిప్రాయ భేదాలు, స్వల్ప ఫలితం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం మీ ధన, కుటుంబ పరిస్థితుల ఇంతకుముందుకన్నా మేలుగా ఉంటవి వృత్తికి సంబంధించిన విషయాలలో మీ జాగ్రత్తవల్ల మాట రాకుండా తప్పించుకోగలుగుతారు. అధికారులతో పేచీలు రాకుండా చూచుకొనండి. మీరు ఇతరులకు చెప్పిన మాటను సంపూర్తిగా నెరవేర్చలేకపోతారు. కలహాలు చాలావరకు తగ్గిపోయి క్రమక్రమంగా ఆదాయం పెరుగుతుంది. పుణ్యకార్యాలు జరుగుతవి స్నేహితులకు సంబంధించిన కార్యక్రమాలలో భారం పైనవేసుకొనవలసి వస్తుంది. ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో అందుతవి అన్ని విషయాలలోను రహస్యంగా ఉండటం అవసరం 16, 17 తేదులలో అనారోగ్యం, దుబారా ఖర్చు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఇతరులతో నిమిత్తం లేకుండా ధైర్యంతో కార్యం సాధించగలుగుతారు ముందుగా మీరు ఒక పనిలోదిగితేకాని, కావలసిన హంగులు ఏర్పడవు. అవసరానికి కావలసిన ధనము, మాట సహాయము లభిస్తవి దేహసౌఖ్యం బాగుంటుంది వ్యవహార రంగంలో మీ మాటను నెగ్గించుకుంటారు ప్రయాణాలు శ్రమగాఉన్నా ఫలితం బాగుంటుంది. వినోద విషయాలలో ధనవ్యయం చేస్తారు. వారాంతంలో పిల్లలకు అకస్మాత్తుగా అనారోగ్యం చేయవచ్చు బంధువర్గంలోనివారివల్ల నిష్ఠూరాలు

వస్తవి. దక్షిణదిక్కునుంచి శుభవార్తలు, 12, 13 లలో అధికారుల ఆదరణ, ఇష్టవస్తుప్రాప్తి.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

మీరు ఎంత జాగ్రత్తగా ఉందామనుకున్నా ఏదో ఒక రూపంలో కలహాలు, ఖర్చులు ఈ రెండు వెంటాడుతూ ఉంటవి. ఆరంభించిన పనులు కూడా చివరిఘట్టంలో నిలిచిపోవటంవల్ల ఏ విషయాన్ని గురించీ యోచించలేకపోతారు అయితే ఇతరుల మాటలు నమ్ముకుని లోతుకుదిగటం మంచిది కాదు మీరు ఎంత శ్రమపడి ప్రయత్నించినా దైవబలం సంపూర్ణంగా లేకపోవటంవల్ల చురుకుగా ముందుకుపోలేకపోతారు నిబ్బరంతో ఉండటం అవసరం. బంధువులవద్దనుంచి అనుకూల వార్తలు వస్తవి పైకి మీ లోపాలను తెలియనీయకుండా గౌరవం కాపాడుకొనగలుగుతారు 15, 16 తేదులలో ఇష్టవస్తుప్రాప్తి శుభ, పుణ్యకార్యాలు

* *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారం మీ ధనాదాయము, వృత్తిలో గౌరవము వృద్ధిఅవుతవి దేహసౌఖ్యం మాత్రం తక్కువ. మీవద్ద నేర్చుకుని మిమ్ములనే ఎదిరించటానికి చూచేవారు ఉంటారు సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది ప్రస్తుతం ఉపయోగించని కొన్ని వస్తువుల మీద డబ్బు వినియోగించవలసి వస్తుంది శుభ పుణ్యకార్యాలు సుఖంగా నెరవేరుతవి అనేక సందర్భాలలో మిత్రుల సలహా, సంతృప్తికరమైన సహాయము లభిస్తవి విలువగల వస్తువులు కొంటారు ఇతరుల తగాదాలలో జోక్యం కలిగించుకొనటంవల్ల మీ కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా చూచుకొనండి 13, 14 తేదులలో ధనలాభము, క్రొత్తవారితో పరిచయము, విశ్రాంతిలేని పనులు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీ ముఖ్య స్నేహితులే మీ మాటను అపార్థం చేసుకుంటారు ముందుగా ఎంత జాగ్రత్త వహించినా అవసరమైనప్పుడు ఆ యా వస్తువులు దొరకక చిక్కుపడతారు ధైర్యము, మాటనేర్పు వీటివల్ల పైన పెట్టుకున్న పనులను నెగ్గించుకొంటారు ఆదాయంమాత్రం గత వారంకన్నా మందంగా కనుపించవచ్చు. మీరు ప్రశాంతంగా ఉందామనుకున్న సమయంలో ఏదో ఒక క్రొత్త సమస్యను లేవదీసేవారు ఉంటారు తరచూ పంచారంతో కూడిన పనులు చేయవలసి వస్తుంది వారాంతంలో మీ అజాగ్రత్తవల్ల దేహ బాధలు కలుగుతవి. తొందరపడి క్రొత్తవారితో వ్యాపార వ్యవహార సంబంధాలు పెట్టుకోవద్దు. 15, 16 తేదులలో కుటుంబంలో సుఖ సంతోషాలు, వృత్తిలో అభివృద్ధి సూచనలు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

గ్రహస్థితి ఇంతకుముందుకన్నా మేలుగా ఉన్నది. మీ ఆలోచనలు నిదానంగా కార్యరూపం పొందటానికి అవకాశాలు ఏర్పడుతవి అధికారులు సహాయం చేస్తారు. ఇతరుల మోసాలు మీమీద పని చేయవు చిన్న చిన్న కలహాలు మాత్రం తప్పవు. కొన్ని విధాల ఖర్చులు అధికంగా తోచినా ముందు ముందు తగినంత ఉపయోగం ఉంటుంది. ఒక విషయం మాట్లాడుతూ, మరొక విషయాన్ని గురించి యోచిస్తూ ఉండటంవల్ల పొరపాట్లు రాగల అవకాశాలున్నవి. వ్యవహారరంగంలో పట్టుదలకన్నా సమయానుకూలత అవసరం. దుబారా ఖర్చులను భరించవలసి ఉంటుంది. 15, 16, 17 తేదులలో కార్యభారం అధికం. శీఘ్రంగా జరుగవలసిన పనులలో ఆటంకాలు.

* * * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

కష్టాన్ని లెక్క చేయకుండా కార్యరంగంలో దిగగలుగుతారు అందుకు తగినట్లు అన్ని విధాలా ప్రోత్సాహం కూడా లభిస్తుంది. ఆదాయం నమ్ముద్దిగా ఉంటుంది అయితే ముందుగానే ఖర్చులు కనిపిస్తుఉండటంవల్ల కొంచెం శ్రమగా తోస్తుంది. ఎవరి విషయంలోనూ, జోక్యం కలిగించుకొనవలసిన సమయంకాదు. క్రొత్త పనులు కలిసివచ్చేటట్లు కనుపించినా తొందరపడి చేతిలోని డబ్బును వినియోగించవద్దు. ఈవారం అంతా చాలా ప్రశాంతంగానూ, వృత్తి, వ్యాపారాలలో గౌరవంగానూ ఫలితం పొందగలుగుతారు. బాహ్య ఆడంబరం అంతగా ఉండదు. 11, 12 తేదులలో శుభవార్తలు, అధికారులతో పరిచయం.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఎక్కడి పనులు అక్కడనే నిలచిఉంటవి. మళ్ళీ క్రొత్త ప్రయత్నాలు చేస్తుఉంటారు. ఇతరులకు హామీ ఉండటంవంటి పనులవల్ల ఈ సమయంలో శ్రమపడవలసి వస్తుంది. ఒకే సమయంలో రెండు మూడు రకాల సమస్యలను గురించి యోచించవలసి వస్తుంది. ఏ పనీ చేయలేకపోతారు. ఆదాయము, ఖర్చులు రెండూ విశేషంగా ఉంటవి కాని, మిమ్ములను గురించి ఇతరులు అనూయపడవచ్చు ఇంతకుముందు మీరు అయిష్టం చూపిన పనులలోనే ఫలితం పొందగలుగుతారు.

ఈవారము ధరలు

బంగారుధర ఈ వారాంతంలో తీవ్రం కావచ్చు. వెండిధర ఆరంభంలో మందిగాఉన్నా 14 నుంచి పెరుగుతుంది. ప్రత్తి ధరలో చురుకుదనం వస్తుంది. నూవుల ధరలో హెచ్చు తగ్గులు లేవు. వేరుశనగవప్పుకు మాత్రం గిరాకీ ఆరంభిస్తుంది. మిర్చి ధరలో బాగాపెరుగుదలరాగల అవకాశాలున్నవి. మినుములు ధర కొద్దిగా పెరుగుతుంది. కందులధరకొద్దిగా పెరగవచ్చు కాని నిలవదు. బెల్లము,చింతపండుధరలు తేజీలోనిలబడుతవి.

అనుభవంలేని కార్యక్రమాలు ఆరంభించవలసి వస్తుంది. జాగ్రత్త అవసరం. 13, 14 తేదులలో సినిమాలతో ప్రసంగాలు, అసంతృప్తి, శ్రమ.


* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మీ మంచితనం ఆధారంతో మీస్నైన భారం మోపటానికి చూస్తారు. పైవారిని మెప్పించటానికి శ్రమ పడతారు. కాని తగినంత ప్రయోజనం లభించదు. ఆదాయం బాగుంటుంది. వ్యవహారరంగంలో పరిస్థితులు "చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు"గా తయారు అవుతవి. బుద్ధిబలంతో అపవాదులు రాకుండా జాగ్రత్త పడగలుగుతారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం క్రమ క్రమంగా వస్తుంది మాటలలో బయట పడకుండా జెట్టుసరిగాఉండి కార్యం సాధించుకొనవలసిన సమయం. కుటుంబంలో ఇంతకు ముందున్నటువంటి అసంతృప్తి, చికాకు తొలగుతవి. 15, 16 తేదులలో గౌరవప్రాప్తి, బంధువులవల్ల ఖర్చులు ★





ఆదర్శాలు అంతర్యాలు

సింగరాజు లింగమూర్తి


జరిగిన కథ

పోలయ్య అంటే ఆ ఊళ్ళో చాలా మందికి అభిమానం, గౌరవం. కొంతమందికి అతనిపై అయిష్టం కలగడానికి కూడా కారణం లేక పోలేదు. నరసింహప్ప చలమయ్య ఒకరినొకరు సాధించుకోవాలని ఎత్తులు వేస్తూ ఉంటారు. నరసింహప్ప పోలయ్యను తన పక్షంలో చేర్పించటానికి ప్రయత్నిస్తాడు. ఇందిర చెల్లెలు లలిత రాజారావును ప్రేమిస్తుంది. రాజారావును మంచిచేసుకునేందుకు చలమయ్య అలివేణిని నియోగిస్తాడు. ఎన్నికలలో పోటీ చెయ్యమని పోలయ్యను రాజారావు ప్రోత్సహిస్తాడు. చలమయ్య ఏర్పాటు చేయించిన మిల్లు కార్మికుల సభ పోలయ్య ప్రసంగంతో అభాసు అవుతుంది. అలివేణి రాజారావును ప్రేమిస్తుంది. మిల్లు కార్మికులలో రెండు వర్గాలు ఏర్పడుతాయి ఇందిర, లలితలనుగూర్చి చలమయ్య చేస్తున్న ప్రచారాన్ని మునసబు నరసింహప్పకు తెల్పుతాడు. మెట్రిక్ పరీక్షకు హాజరయ్యేందుకు ఇందిర, పోలయ్య విజయవాడ వెడతారు. వారి వెంట సీతారామయ్య, రాజారావు ఉంటారు. దారిలో ఒక తండ్రీకూతుళ్ళు పరిచయం అవుతారు. ఆ అమ్మాయికూడా మెట్రిక్ పరీక్షకే వెడుతోంది. విజయవాడలో అంతా ఒకే హోటలులో దిగుతారు.

ఎన్నికలలో నిలబడదలచుకున్న అభ్యర్థులు నామినేషన్‌పత్రాలు దాఖలుచేయవలసిన తేదీ ప్రకటించబడింది రాజారావు పోలయ్యచేత నామినేషన్ వేయించినట్టు ఊళ్ళో పొక్కిపోయింది. అటు చలమయ్యవర్గమూ, ఇటు నరసింహప్ప వర్గమూ విస్మయంపొందారు పోలయ్యకోసం రాజారావు ఇంత శ్రద్ధాసక్తులు చూపుతూండటం ఎందుకో అర్థం కాలేదు వాళ్ళకు "ఏనాదివాడు ఎన్నికలలో నిలబడటమా" అన్నాడు చలమయ్య దొర పోలయ్యకు పోటీగా రాజయ్యచేత నామినేషన్ వేయించాడు చలమయ్య పోలయ్య నిలబడటం ఒకందుకు మంచిదే అనుకున్నాడు నరసింహప్ప. "తను గెలవడం ఖాయం . ఓడితే చలమయ్యే ఓడాలి" అనుకున్నాడు.

తక్కువకులాలవారికి పోలయ్య దొరలతో పోటీ

(39 వ పేజీ చూడండి)



అంతామనవాళ్లే

అఖిల భారత కాంగ్రెస్ సంఘానికీ,
అ భా. స్వతంత్ర పార్టీకి,
అ భా. జన సంఘానికీ
అ భా సర్వోదయ సంఘానికీ
అ భా ఇండిపెండెంట్ సంఘానికీ
అధ్యక్షులంతా ఆంధ్రులే
అవును — అంతా మనవాళ్ళే

అందువల్లనే విశాఖపట్నంలో ఫెర్టిలైజర్స ఫ్యాక్టరీ వెనక్కెళ్ళిపోయినా, ప్రణాళికలో భారీ పరిశ్రమలు ఏవీ మనకు దక్కకపోయినా, అలాటి చిన్నవిషయాలగురించి మనం దుఃఖపడక్కరలేదు అంతగా దుఃఖం పట్ట శక్యంకాపోతే మొదటి పేరా మళ్ళీ ఓమాటు వల్లించుకుని గుండెలు బాదుకుని గర్వపడిపోదాం

—పూసపాటి కృష్ణంరాజు (మద్రాసు)

వినుర వేమ


కొత్తిగురువు గుండు చూడ నున్నగనుండు
తడిమి తడిమి చూడ సొటలుండు
నెత్తిమీదనుండు కొత్తిమీరికట్టరా
విశ్వదాభిరామ వినుర వేమ.

ఎం. లక్ష్మి (మద్రాసు)

* * *

దీపావళి ముందురోజున—

అవునయ్యా-ఆతారాజువ్వను మావాడు వదిలినమాట నిజమే-అది మీ దొడ్లోపడి మీ పశువుల కొట్టం తగలడి పోవడమూ నిజమే-!! కానీ - ఇంకెక్కడా చోటులేనట్టు సరిగ్గా ఆ తారాజువ్వ పడేచోటునే నీ పశువుల కొట్టాన్ని అఘోరించ మన్న దెవడూ అని!”



ఎన్నికలు

ఇమ్మను జేశ్వరోత్తములకిచ్చి కలంబులు వాహనంబులున్
సొమ్ములు కొన్ని పుచ్చుకొని చొక్కి శరీరము వాయ మైకులో
ద్రిమ్మరు స్తోత్రలన్ వినుచు సమ్మతితో దగ నిచ్చె ఓటు! ఈ
తిమ్మయ పోతరా జొకడు ఎన్నికలందు జగద్ధితంబుగన్.

* * *

ఆ ఇంటి పెద్దదిక్కు ఆదివారం సాయంకాలపు వేళ బయలుదేరాడు.

అతడి ముగ్గురుపిల్లలూ గుడ్లనీరు కుక్కుతూ గుమ్మంలో నిలబడి చూస్తున్నారు. ఇల్లాలు పవిటతో కళ్ళొత్తుకుంటూ ఆయనచేతికి ఒకజత మారు బట్టలూ, టిఫిన్ క్యారియరూ, ఫ్లాస్కూ మగ చెంబూ అందించింది.

“క్షేమంగా వెళ్ళిరండి.”

“భద్రంగా వుండు లక్ష్మి - పిల్లలు జాగ్రత్త-” ఆయన ఒక్కడుకు వేశాడు.

“ఏకండీ.. ! ఏమయినా ఉత్తరాలు వ సే-?”

“సోఫా నెంబరు-24, సెకండ్ క్లాస్, రాణీ సినిమాహాల్ ’- అన్న అడ్రసుకు పంపిస్తే వాకందుతాయిలే” —అని ఆయన కదిలాడు “సంపూర్ణ మహాభారతం” అన్న ఎనిమిది మైళ్ళ తెనుగుచిత్రరాజాన్ని తిలకించడానికి.

బిరుసై డిహాను

క్రథాక్రమం బెట్టేదనిన. . . . :

అనగా అనగా ఓ అబ్బాయి అతడిపేరు గోపాలం. అతనికి బోలెడు ఆస్తి, అందమైన రాధ అనే పెళ్ళాం. విశాలమైన హాల్సుతోఉండే పెద్ద మండువా మేడ, ఓ కారు—వగైరా హీరోల కుండాల్సిన లక్షణాలు బోలెడున్నాయి. అయినా అతడే హీరో అని మీరు పనిగట్టేస్తే పొరబడ్డారన్నమాట. పెళ్ళయి పోయినవాడు హీరో ఎలా అవుతాడు ?

ఓ అందమైన సాయంకాలం యీ హీరో కావాల్సిన గోపాలం నిజం హీరోలాగ పోర్టికోలో కారాపుజేసి బూటుని మొజాయిక్ ఫ్లోరింగుమీద టకటకలాడిస్తూ లోపలకడుగుపెట్టి "రాధా !" అని వెర్రికేకొకటి వేశాడు.

"అబ్బ ! ఏమిటా పిచ్చికేకలు ! వస్తున్నాగా" అంటూనే రాధ ఆలస్యం చేసింది.

గోపాలానికి నిజంగానే పిచ్చెక్కినట్టయింది. తనంతటతను, రెండు గంటలసేపు ఊరంతా బలాదూర్ తిరిగి, అక్కడా యిక్కడా కుంకుడుకాయ పులుసులాంటి కాఫీ కప్పులు—కప్పులుకాదు, కప్పులో కాఫీ—రెండు మూడు లోపల పోసుకుని కష్టపడి యింటికి జేరితే, ఆదర్శ సతీమణి కావాల్సిన రాధ దరిజేరి, టై, బూట్ లేసులు వగైరావిప్పి, కాస్త కాఫీ, రెండు మూడు తియ్యటి కబుర్లు యివ్వడం చెప్పడంమాని—స్టైగా. . .


గోపాలం నీళ్ళు కారిపోయాడు. దార్లో అతనెంతో ఊహించుకున్నాడు. యింటికి వెళ్ళగానే రాధ తనకెలా ఎదలొచ్చేదీ, తన తెలివితేటల్నెలా అభినందించేదీ, అంతా. . . . తనకి రోజారంగు సిల్కుచీర అంటే యిష్టమని రాధకి బాగా తెలుసు. అది కట్టుకుంటే రాధ ఎలాగో ఉంటుందంటాడు గోపాలం—ఎలా ఉంటుందన్నదీ సరీగ్గా గుర్తుపట్టలేక తన దగ్గిర సావచ్చిన మల్లెపువ్వులాంటి రాధ చామనచాయ చెక్కిళ్ళమీద రెండు అరచేతులూ బలంగా ఆనించి . . . అప్పుడు రాధ కళ్ళు మూసుకుంటాయి, వెంటనే క్షణంసేపు మెరుస్తాయి. మళ్ళా మూసుకుంటాయి . . .

ఇంతా ఆలోచించుకుని హడావిడిగా లోపలి కడుగుబెట్టిన గోపాలానికి నిరాశే మిగిలింది రాధ పావుగంటపోయాక రేగిన జుట్టుతో, మసి చేతులతో



న కథ

ంతరావు



కాటుక జారిన నల్లటి చెక్కిళ్ళతో, పొగమారి తడి సిన కళ్ళతో లోపల కడుగుబెట్టింది.

నీళ్ళుగారిన గోపాలం గడ్డకట్టిపోయాడు.

"ఏమిటావేషం ?"

"నా వేషానికేమొచ్చిందిగాని, యెందుకంత అల్లరి చేస్తారు ?"

"ఇన్సల్టు ! అల్లరేమిటి ? నేనేం పసిపిల్లాడి ననుకున్నావా !"

"పసివాళ్ళే వయుం మీకన్నా. . . .ఏమిటా దిష్టిపిడత చేతిలో !"

"మైగాడ్ ! దిష్టిపిడతా యిది ! . . . . . అర్జంటుగా డాక్టర్ని పిలవాలి, నీ కళ్ళు టెస్టు చేసేందుకు"

"ఏమిటది కాకపోతే ! కుండలాగ దాని ఆకారం, ముదురు రంగుల్లో తోడేళ్ళు, పాములు, నక్కలు, కప్పలు . ఏమిటది ?" నవ్వునాపుకుంటూ అంది రాధ

"అలా అడుగు చెబుతాను. మన టేబిల్‌మీదికి పూలు పెట్టుకునేందుకు వేస్ ఒకటి తెమ్మని నువ్వు కదూ అన్నావు నిన్న రిమైండరు కూడా యిచ్చావు. సరే, యివాళ కొనేశాం! యిందాకా అలా అబిడ్స్‌లో పోతూంటే అక్కడ షోకేస్‌లోంచి బయటికి కనబడింది. వెంటనే వెళ్ళి తెచ్చేశాను."

"నా మొహంలావుంది !"

"థాంక్యూ"

"నా మొహంలాఉందంటే బాగుందనికాదు నే చెప్పేది !"

"అసలు నీ అభిప్రాయం అడిగిందెవరు ! ఆడవాళ్ళ సలహా విని బాగుపడిన వాడెవ్వడూలేడు"

"అలా అనుకొని వూరుకుంటే రక్షించిన వారవుతారు" రాధ వెనక్కి తిరిగి గుమ్మంవేపు నడిచింది

"యిదుగో, అంతకోపం అయితే ఎలా చెప్పు . యిది బాగుండలేదంటావు. అంతేనా ! దీన్ని నే కొంటున్నప్పుడే చూసిన ఓ గిరిజాలజుట్టు, ఆర్టిస్టుమార్కు పెద్ద మనిషోహాయన ఉహూ మెచ్చుకుని దీని ఆర్ట్‌ని తెగ పొగిడాడు. పైగా సాలార్‌జంగ్ కనక దీన్ని చూస్తే వెంటనే ఏ పదో లక్షో రూపాయలు కొట్టువాడి మొహాన పడేసి తీసికెళ్ళి మ్యూజియం గాజుబీరువాలో పెట్టేసి అర్థ రూపాయి యిస్తేనేగాని చూపెట్టేవాడు గాదన్నాడు ! 'ఆర్టం'టే నీకేం తెలుసు ! కనీసం 'స్పెల్లింగైనా' తెలుసూ !"

"మీరట్లాకే అలా టోకుమీద టోకు వేసేయకండి ఈ కథరాసే హనుమంతరావు పాపం బరువుకథ రాయాలని కూచున్నాడు ! మీ రలా తేలిగ్గా మాట్లాడేస్తే ఎలా !"

"ఇదుగో అమ్మాయ్. నువ్వలా టక్కరి వేషాలు వేస్తే లాభంలేదు ఈ అందమైన వేస్‌ని శుభ్రంగా తుడిచి టేబిల్‌పైనుంచి రోజూ ప్రొద్దున్నా, సాయంకాలం తాజాపూలతో నింపాల్సిందే. లేకపోతే ఊరుకునేదిలేదు నీ యిష్టమంతా రాగి బిందెలు, రాచ్చిప్పలు వగైరా కొనడంలో—ఆ ఫీల్డు నీది. యిలాంటి కళకి సంబంధించిన విషయాల్లో గాదు"

"నా బాధంతా అది రాచిప్పలాగుందనే !"

"వెనకెవడో భర్తృహరో, షేక్స్పియరో అన్నాడు రాయినుంచి నూనె అయినా తియ్యొచ్చు గాని. . . .అలా ఉంది నీ ధోరణి ! . . . సరే, నాకోసం ఎవరన్నావస్తే 'అమావాస్య' పత్రిక ఆఫీసులో ఉంటానని చెప్పు గోపాలం విసురుగా బయటి కెళ్ళిపొయ్యాడు.

గోపాలానికి రాధమీద కోపం వచ్చినప్పుడల్లా శేఖరం జ్ఞాపకం వస్తాడు శేఖరం రాధకొక అర మైలు దూరంలో అన్నయ్య అవుతాడు 'అమావాస్య' పత్రిక్కి ఎడిటరు రాధ అమాయకత్వాన్ని తెలివి తక్కువతనాన్ని, అవివేకాన్ని యింకా యిలాటి ఎన్నిటినో శేఖరంముందు ఏకరువుపెట్టి, అలాంటి దాంతో తను గాబట్టి ఎలా నెగ్గుకొస్తుందీ వివరించి, బోలెడు సానుభూతి పొందడం గోపాలం వాంఛితం.

ఒకడు (మరొకడితో) :- వాల్మీకి రాసిన రామాయణం ఎంత మధురంగా ఉంటుందనుకొన్నావ్!

మరొకడు :- నిజంగా చాలా బాగుంటుంది.

ఒకడు :- నువ్వు చదివావా?

మరొకడు :- లేదు! నువ్వో?

ఒకడు :- నేనూ చదవలేదు.

వి. వి. రమణారావు (విశాఖపట్నం)

కాని ఆరోజు శేఖరం మూడ్సులోలేడు. నిజాని కెప్పుడూ ఉండడు అసలీ "రచకగాళ్ళ"ంతా యింతే ఎప్పుడూ బరువుగా ఉంటారు. అయితే శేఖరం ప్రతిరోజుటికన్నా మరీ పేట్రేగిపోయి, యింకా మూడ్సులో లేకుండా పోయాడు. అతగాడ్ని చూసేసరికి గోపాలం యింకా క్రుంగిపోయాడు. చాలా సానుభూతి కలిగింది. ఓదార్చాలనిపించింది.

"ఏమోయ్, శేఖరం మొన్న మీ ప్రత్యేక సంచిక బ్రహ్మాండంగా ఉందోయ్ !"

"నిజంగానా !" శేఖరం ఉలిక్కిపడి కూర్చుని ముందుకు వంగాడు

సుపర్బ్‌అనుకో !"

"అందులో "ఏకాంతం" అనే గేయం ఎలా ఉంది బావా !"

"ఎలా ఉండడమేమిటి ! అది లేకపోతే అసలా పత్రికేలేదు ! చాలా బావుంది ఎవ్రరాశారోయ్ !"

"ఆ క్రింద రాసేఉందిగా !" నీరసపడిపోయాడు శేఖరం.

గోపాలానికి తనా పత్రిక నసలు మాట వరసకైనా చూడకపోయినందుకు చాలా విచారమేసింది. అయినా గుండె రాయి చేసుకుని అన్నాడు

"చదివేవుంటాను సరిగ్గా గుర్తులేదు ఏమిటో కళని కళకోసం ఆరాధిస్తాన్నేను అది చేసిందెవడు, యిది రాసిందెవరూ అని పట్టించుకోను" గోపాలం పెద్ద వేదాంతిలాగ మాటాడేశాడు

"అది రాసిందొక మహా మేధావి, అప్సరస, జీనియస్ . . . ప్రేమలత !"

గోపాలానికి యింకేరకం తెలివి తేటలున్నా లేకపోయినా, ప్రేమగుండాల్లోపడ్డవాళ్ళని యిట్టే పసిగట్టేయగల నేర్పుంది లోతుకళ్ళు, దూరం చూపు, తడబడే మాటలు, సగం గొణుగుడు, పరధ్యానం, మాసినగడ్డం, నలిగిన బట్టలు వగైరా లక్షణాలన్నీ అతనిట్టే పట్టేస్తాడు

"అంత బాగుంటుందేమోయ్, ప్రేమంత !"

"నువ్వలా నెమ్మదిగా అడుగుతున్నావంటే ఆమె అందానికి తీరని అపచారం చేస్తున్నావన్న మాట ! ఆమె ఆకాశపు టెత్తుల్లో విహరించే దేవకన్య ! నేనో. . పాతాళపు లోతుల్లో కుములుతూంటాను! ఆమె చలువలు విరిసే చంద్రికా డోలల్లో ఊగుతూంటుంది. నేను సముద్రపొడ్డు రాతి గుట్టలపైని పొగులుతూంటాను ఆమె తూర్పు దిక్కున ఆకాశంమీద కుంకుమ పంకం పులుముతూంటుంది. నేను పడమటి సముద్రంలో పగిలిన పడవమీద పయనించాలని ప్రయత్నిస్తాను ! ఎంతతేడా ! ఎంత వ్యత్యాసం ! ఆమె ఎక్కడ! నే నెక్కడ !"

గోపాలానికీ భాష అర్థం గాలేదు అర్థమయిందల్లా యీ శేఖరం అనే అభివృద్ధిలోకి రావాల్సిన అబ్బాయి, ఆ ప్రేమలత అనే ముక్కూ మొగం తెలియని అమ్మాయిని దారుణంగా ప్రేమిస్తున్నాడు. ఊరికే ప్రేమించి ఊరుకుంటే బాగుణ్ను. ఆమె తనకందని ఎత్తుల్లో అంతరిక్షయానం చేస్తోన్నట్టూహించుకుని నిరాశపడిపోయి, వ్యథపడిపోతున్నాడు. యిలా పడిపోవడం యింకా కొనసాగితే తనలో తనకే నమ్మకంపోయి, తన బ్రతుకు వ్యర్థమనిపించి . . . . . గోపాలానికాతర్వాతమెట్టును గురించి తల్చుకుంటే ఒళ్ళు జలదరించింది. భయం పట్టుకుంది

"అయితే శేఖరం ! నువ్వామ్మాయితో కచాపచీ మాట్లాడేసి తాడో పేడో తేల్చేసుకోగూడదూ!"

"ఆమెతో అసలు ఎలా మాట్లాడను బావా ! ఆమెను చూడగానే ఆమె ఔన్నత్యంతలపు రాగానే, నా అల్పత్వం చటుక్కున గుర్తొస్తుంది. అంతే చెప్పలేని విన్నహా నన్నావరిస్తుంది."

"చాలా విషమ సమస్యే !"

ఇంతలో ఓ పెద్ద ఆకారం లోపలికి అడుగు పెట్టింది. నేల అదిరేలా అడుగులు వేసుకుంటూ. దాన్ని చూడగానే శేఖరం—తేలిగ్గా కుర్చీలో వాలి మాట్లాడుతున్నవాడల్లా—ఒక్కసారి గెంతి 'అటెన్షన్'లో నిలబడ్డాడు. నిలబడి అతి వినయంగా నమస్కరించాడు.

ఆ వచ్చినాయన ఠంగారుగా, తేలిగ్గా చేయెత్తి దించేసి "ఇదుగో శేఖరం, యింకో వ్యాసం రాను

కొచ్చాను. ఆస్ట్రేలియాలో గొర్రెల పెంపకం గురించి వేసుకుంటావుగదూ !''

''యస్సార్ !'' శేఖరం అష్ట వంకరలు తిరిగి పోయాడు నెమ్మదిగా ప్రక్కకి జరిగి తన కుర్చీలో ఆయన్ని కూర్చోబెట్టాడు.

''క్రిందటివారం నా వ్యాసం అలా మూలగా ఎక్కడో కుదించి పారేశావు ! యీసారయినా మరి కాస్త ప్రాముఖ్యాన్నిస్తావని ఆశిస్తాను . అహా! ఏమనుకోకు—యిదంతా నీ యిష్టా యిష్టాలకి పూర్తిగా వదిలేయాలనుకో అయినా మనకున్న పాత పరిచయాన్ని పురస్కరించుకుని .. ఏదో '' నమిలాడు ఆ వచ్చిన పెద్ద మనిషి

''యస్సార్ !''

''యింకేమున్నాయి సంగతులు ! ఏమీ లేవు ఏ టైం పాడుచేయడం నాకిష్టంలేదు వెళ్ళొస్తా'' పెద్ద ఆకారం నెమ్మదిగా బయటికి నడిచింది, ఆరూ బై నాలుగు బై రెండు అడుగుల మేర ఖాళీ చేస్తూ

గోపాలం స్టంట్ సినిమా చూస్తున్నవాడిలా నిశ్చేష్టుడై కూర్చుండిపోయాడు యింతసేపూ. శేఖరం వదిలిన ''హుష్ !'' అన్న పొడుగాటి మూల్గు విన్నాక యీ లోకంలోకి పడ్డాడు

''ఎవరోయి యీ భూతం !''

''నా పాలిటి యముడు ! మా హైస్కూలు హెడ్మాస్టరు !''

''ఏం కథ !''

''కథేంలేదు. ప్రతివారం, కాంగోలో ఏనుగుల కుస్తీ గురించి, ఆస్ట్రేలియా గొర్రెల పెంపకం గురించి, హవాయి గొడ్ల రోగాలగురించీ వ్యాసాలు రాసుకొస్తాడు ఇప్పటి కప్పుడే మా పబ్లిషరు రెండుసార్లు వార్నింగ్ ఇచ్చాడు ఈ 'అమావాస్య' పత్రిక కేవలం కాలక్షేపానిక్కావల్సినవి యివ్వడానికి ఉద్దేశింపబడింది దీంట్లో యీ చెత్తంతా రాస్తే.. యింకోసారి అది నేను ప్రచురిస్తే తన్ని తగిలేస్తాడు ''

''నాన్సెన్సు ! బయటికి పొమ్మని చెప్పెయ్యలేకపోయావా '?''

''ఎలా చెప్పను ! ఫిఫ్తుఫారం చదువుతున్నప్పుడు, ఏప్రిల్ ఒకటో తారీఖున ఎవడిమీదో సిరా విదిపానని నడ్డిమీద చంపేశాడు పేంబెత్తంతో ఆనాటినుంచీ ఆయన్ని చూసేసరికల్లా అవి గుర్తుకొస్తాయి. అంతే ఇంకేం మాట్లాడలేను అంతక్రితందాకా చెబ్దామనుకున్నదేదీ నోటంట బయటికిరాదు యిలా కుంచించుకు పోతాను'' శేఖరం తన గోడంతా వెళ్ళబోసుకున్నాడు

గోపాలం చాలా చాలా బరువెక్కిపోయాడు ఈ సమస్య చాలా గడ్డుదే యింతకుముందు ఎన్నిట్లో తనూ, రాధా కలిసి విడివిడిగానూ, సంయుక్తంగాను, ఎన్నో సమస్యల్ని పరిష్కరించారు వాటన్నిటికన్నా గడ్డుతరమైందనిపించిందిది

బరువుగా కారు నడుపుకుంటూ యింటికి చేరాడు.

''ఇలా మాట్లాడివచ్చే మాట్లాడి యింతసేపు మాయమైపోయారేం !'' రాధ నవ్వుతూఉంది. రాధ యిప్పుడు తనింతకుముందూహించినట్టు తయారయిఉంది అయితే గోపాలం మనసంతా యిపుడాలోచనల్తో బరువెక్కి రాధ అందాన్ని ఆస్వాదించగల పరిస్థితిలోలేదు

తిన్నగా డ్రాయింగ్ రూంలోకి నడిచాడు స్టాండ్పైన తను తెచ్చిన పూలకుండీనిండా రక రకాల, రంగు రంగుల పూలు అందంగా అమర్చబడి ఉన్నాయి అమాంతం గోపాలం హృదయం ద్రవించింది, రాధ మంచితనాన్ని తల్చుకుని

''రాధే !'' అని సంస్కృతంలో పిలిచాడు గోపాలం ఆనందం, జాలి, మంచితనం, అభిమానం, ప్రేమ వగైరా రసాలన్నీ కలిసిపోయిన అనుభూతిలో అల్లాపిలుస్తాడు రాధని రాధ అమాయికంగా చూస్తూ, నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వచ్చి సోఫాలో అతనికి పక్కగా కూర్చుంది అలాంటి పరిస్థితుల్లో రాధకి ముట్టాల్సినవన్నీ ముట్టజెప్పి నెమ్మదిగా అన్నాడు గోపాలం

''శేఖరం గట్టి చిక్కులో ఉన్నాడు రాధా ! వాడ్ని మనం ఎలాగో కాపాడాలి !''

''ఏమిటిటా గట్టి చిక్కు ?''

''జాగ్రత్తగా విను. . . నవ్వుతున్నప్పుడు అందంగా ఉంటావని ఒప్పేసుకున్నాంకాని అలా నవ్వకు . శేఖరం ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాడు కాని



ఆ సంగతి ఆమెతో చెప్పడానికి జడుస్తున్నాడు కారణం ఆమె చాలా గొప్పదనీ, తను చాలా హీనుడనీ అనుకోడం అదలా నీ చిన్నిబుర్రలో ఓమూల ఉంచు శేఖరం హెడ్మాస్టరు ఒకడు మరీ దుష్టుడయిపోయి, శేఖరం నడిపే పత్రిక కెంతమాత్రం శ్రేయస్కరంగాని కథలు వగైరా చెత్తనెంతో బుట్టలుకొద్దీ అతని నెత్తిన కుమ్మరిస్తున్నాడు, వేసుకుంటావా మానతావా అని ఇది మాకు పనికిరాదు అని చెప్పలేకపోతున్నాడు శేఖరం కారణం శేఖరం చిన్నప్పుడు యీ భయంకరాచారి శేఖరానికి వడ్డించిన నాలుగు దెబ్బలు ! యిప్పుడర్థమైందా పరిస్థితి ! యింక నీ బుర్రకి పని చెప్పు . . ''

రాధ మంచి పిల్లలాగా అంతావిని, ''నాకేం తట్టటంలేదు పోనిద్దురూ !'' అంది

''అలా అంటే ఎలాగ ! మీ అన్నయ్య కుద్యోగం పోతుంది పెళ్ళికాదు ! పిచ్చాడైపోతాడు ఏమో ఆత్మహత్య కూడా చేసుకోవచ్చు ''

''ఛా ఏమిటా మాటలు''

''అవును ఎన్ని జరగటం లేదలాంటివి ! అందుకే జాగ్రత్తగా ఆలోచించు. నీ ఒక్కగానొక్క దూరపు అన్నయ్యని బ్రతికించుకో ఈ లోపల నేనూ ఆలోచిస్తూంటాలే ''

ఆ మర్నాడుదయం లేవడంతోనే తాగుతున్న కాఫీ కప్పులోంచి పైకి లేస్తున్న పొగల మధ్యకి అదోలా చూస్తూంటే తటాలున గోపాలానికో అయిడియా తట్టింది వెంటనే రాధని పిలిచాడు. రాధ వచ్చింది.

''నిన్న రాత్రి నీతో చెప్పానుగదూ, ఆలోచించమని అక్కర్లేదులే నాకే వచ్చేసింది -డియా. యింక నువ్వదంతా మర్చిపో ''

''ఏమిట్ట''

''ఇలాంటి విషయాల్లో మన మొకదాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి ఏమిటది ?''

''ఏమో గుర్తులేదు ''

''గుర్తులేకపోవడమేమిటి ! నువ్వేగా మాట్లాడితే దాని పేరెత్తుతూంటావు !''

''సైకాలజీయా !''

''కరెక్ట్ ! మనస్తత్వం బాగా పరిశోధించాలి ఇప్పుడు శేఖరం చాలా అల్పుడనని అనుకుంటున్నాడు, ఏవో కొన్ని కారణా లూహించుకుని. యిలాంటివాడు కొంచెం గొప్పవాడనుకునేట్లు చేశామనుకో. అసలనుకో మొదట దాంతో ఒక్క ప్రేమలతనిగాదు, కోటిమంది, లక్షమంది ప్రేమలతల్ని క్యూలో పెళ్ళాడేస్తాడు వెయ్యిమంది భయంకరాచారుల్ని నిల్చున్నపళంగా బయటికి గెంటుతాడు ''

''పోయింటే ''

''ఒప్పుకున్నావా ! గాబట్టి యిప్పుడు మనం చెయ్యాల్సినది శేఖరంచేత గొప్ప వాడయినట్టు ఫీలవ జేయడం అదెలాసాధ్యం ! దీనికి నేనో ప్లాటు వేశాను. ఒక మనిషిని, నన్నే అనుకో, తలనిండా చొక్కాలాగులనిండా వంటాముదం పట్టించుకుని చూశావనుకో ! అప్పుడేమనుకుంటావు !''

''వంటాముదమా!''రాధ నవ్వునాపుకోలేకపోతోంది

''అవును. ఒకటోరకం బంకాముదంలో స్నానం చేసి నేను బయటికొస్తే నన్ను చూసి చీదరించుకోవూ ! యిప్పుడు భయంకరాచారే ఆ పని చేశాడనుకో. ఆ పరిస్థితుల్లో శేఖరం చూశాడనుకో ! వీడెవడ్రా వట్టి గినియాపిగ్ అనుకుంటాడు వీడ్ని చూశా, మన మింత భయపడ్డం అనుకుంటాడు ! నువ్వుకుంటాడు. యింకేముంది ! వెంటనే తన్ని అవతలికి పొమ్మంటాడు. దెబ్బలో వెయ్యేనుగుల బలం వస్తుంది. వెంటనే ప్రేమలతతో వెళ్ళి మాట్లాడేస్తాడు అంతా అయిపోతుంది. కథ కంచికి''

''ఇంతకీ వంటాముదంలో మునిగి అలాగే బయటికి శేఖరం దగ్గిరకి రావడానికి ఆ భయంకరాచారికే దెయ్యమన్నా పట్టిస్తారేమండీ !''

''అదంతా నా కొదిలెయ్ భయంకరాచారి అలా కనుబడేట్టుచేసే పూచీ నాది యిప్పుడు చెప్పు ఎలా ఉంది ఆలోచన !''

''ఏడిసినట్టుంది అస లిటు నరుక్కు రావాలి. ఎలాగోలాగ ప్రేమలత శేఖరాన్ని పెళ్ళాడేట్టుచేస్తే, వెంటనే భయంకరాచారి సంగతి వాడే తేల్చుకుంటాడు ''

''అదెలా సాధ్యమంటావు !'' కసిగా ఉక్రోషంగా అడిగాడు గోపాలం

''ప్రేమలత రాసిన ఏకాంతాన్ని, అంతకుముందు రాసిన కథల్నిబట్టి చూస్తే. . . . . .''

''నువ్వు చదివావేమిటి వాటిని ?''

''ఆఁ. ఆమెది చాలా సున్నిత హృదయం.

ఖరుదైన కథ

చాలా స్వల్పమైన విషయాలు ఆమె నమితంగా కదిల్చివేస్తాయి కాబట్టి శేఖరాన్ని ఏ చావుమంచం మీదనో ఉండగా చూసిందనుకోండి అతగాడు మగత నిద్రలో ఆమెపేరే స్మరిస్తూ, కడసారి ఊపిరి తీస్తూంటాడనుకోండి ఆమె చలించి పోతుంది ఆమె హృదయం కరిగి సెలయేరై పారుతుంది అతనికి కన్నీటితో సేవ జేస్తుంది రాత్రిళ్లు, పగళ్లు చివరికి అతగాడి స్వంత ఆస్తి ఐ పో తు ం ది సంతోషంగా వెంటనే పది ఏనుగుల బలం పుంజుకొని శేఖరం భయంకరాచారిమీదకి విజృంభిస్తాడు . ఆడదాని మనస్సుని సులభంగా ఆకర్షించాలంటే అంతులేని బాధాలహరిలో లోతుగా యిరుక్కుపోవాలి— కనీసం అలా కనబడాలి"

"రెండుసార్లు ఏడిసినట్టుంది నీ ఆలోచన ఈ ప్రేమలతకోసం పండులాంటి శేఖరాన్ని చావుమంచ మెక్కించాలంటావు. లేదా అప్పటిదాకా అతగాడ్ని యిలా మోడులా బ్రహ్మచర్యం వహించమంటావు !"

"అప్పటెప్పటిదాకా యెందుకు ! రేపో ఎళ్లుండో ఏ కారుక్రిందో, లారీక్రిందో అధమం ఆటోరిక్షా కిందో పడ్డాడనుకోండి

"ఇదింకా ఏడిసినట్టుంది ! వాడు కారుక్రిందెప్పుడు పడతాడా అని కాచుక్కూర్చుని ఆ తర్వాత ఆమెకి కబురు చెయ్యమంటావు నీ తెలివికి సంతోషించాంలేగాని . .నీ బుర్ర నెమ్మకుంది బయట వానలకి . . సాయంకాలంలోగా వెంకులుచేత ఓ వీసె వంటామదం తెప్పించు నీవంట పనేదో నువ్వు చూసుకో"

గోపాలం రాధ అజ్ఞానాన్ని యిన్నాళ్టికి నేర్పుగా ఖండించెయ్యగల్గిన సంతృప్తితో హాయిగా రెండు సిగరెట్లు కాల్చి తన ఆలోచనకి రూపురేఖలు యింకా స్పష్టంగా దిద్దుకోసాగాడు

ఆ సాయంకాలం మూడు గంటలప్పుడు గోపాలం వీసెడు వంటామదాన్ని కారులో పెట్టుకుని శేఖరం ఆఫీసుకి బయల్దేరాడు ఇక్కడ శేఖరం ఆఫీసు గురించిన వివరాలు కొద్దిగా చెప్పాలి రోడ్డు మలుపుదాటాక ఎడంచేతివైపు నాలుగో మేడలో పై అంతస్థుమీద అతని ఆఫీసు గుమ్మానికెదురుగ్గా సావిట్లో అవతలిమూల మెట్లు కనబడతాయి ఆమెట్ల వెంబడి పైకిపోతే ఓ సన్నటి వరండా వస్తుంది. దాని కానుకుని రెండుగదులున్నాయి మొదటి గదిలోకి వెళ్లే తలుపు ఎప్పుడోగాని తెరిచి ఉండదు. శేఖరం మాత్రం ఆ గదికి ప్రత్యేకం తాళం వేసుకుని, తన రాక పోకలు అందులోంచే కొనసాగిస్తూంటాడు. రెండోగదిలోంచే గోపాలం, భయంకరాచారి వగైరా అతిథులొస్తుంటారు. యీ రెండో గదిలోంచి మొదటి గదిలోకున్న తలుపుమీదనే గోపాలం ఆముదంగిన్నె బాలన్స్ చేసి అట్టే పెడ్దామనుకున్నది అలా బాలెన్సు అయిఉన్న గిన్నె కాస్తా భయంకరాచారి రాగానే అతడి పెద్ద శరీరం తలుపుకి రాసుకోగానే బోరగిలబడుతుంది అతగాడి నెత్తిన. దాంతో యింకేముంది !. . .

అయితే యిలాంటి ఘాతుకకృత్యం నలుగురూ చూస్తుండగా గోపాలమంతటి పెద్ద మనుష్యులు చేయాల్సిందిగాదు గోపాలం చిన్నప్పుడెప్పుడో వాళ్ళ ప్రైవేటు మాస్టారిమీద యీ ట్రిక్ అద్భుతంగా ప్రయోగించి సాటిలేని అనుభవం గడించాడు ఇన్నాళ్ళయాక తిరిగి చేస్తున్నా యిట్టే చేసెయ్య గలిగాడు అక్కడున్న వాచ్‌మన్‌కి యింటి దగ్గిర తల్లికి అకస్మాత్తుగా ప్రాణం మీదికి వచ్చిందని తెలియజేసి, తను వెళ్ళిపోయిన సంగతి శేఖరానికిచెప్పి సెలవు మంజూరు చేయిస్తానని భరోసాయిచ్చి మరీ తన పనికి పూనుకున్నాడు గోపాలం.

మూడూ పది హేనుకల్లా అంతా రెడీఅయిపోయింది యింకో అయిదు నిమిషాల్లో శేఖరం వస్తాడు ముందు ద్వారంలోంచి తన గదిలోకివెళ్ళి కూర్చుంటాడు. ఆ తర్వాత భయంకరాచారి వస్తాడు. వచ్చి రాగానే ఆమదం నెత్తినిండా పడుతుంది. క్రాష్ ! అంతే !

గోపాలం పట్టలేని ఆనందంతో గబ గబ మెట్లుదిగి రోడ్డుమీద పచార్లు చెయ్యసాగారు. కాసేపు చేతులు వెనక్కి కట్టుకుని, కాసేపు ముందు కట్టుకుని ఆపుకోలేని ఆత్రంతో, ఉత్సాహంతో గోళ్ళు కొరుక్కుంటూ పచార్లు చేశాడు ఇంతలో ముందుగా భయంకరాచారే సందుమలుపు తిరిగాడు భయంకరాచారిని చూడగానే విపరీతమైన జాలి పుట్టుకొచ్చింది గోపాలానికి నెమ్మదిగా మెట్లెక్కుతున్న ముసలాయనవంక చూసి జాలిగా నవ్వుకున్నాడు ఒకటి, రెండు, మూడు— అయిపోయింది ఈపాటికంతా అయిపోయింది. ఏం జరిగిందీ తెలియక ఆమదంలోపడి కొట్టుకుంటాడు పాపం! యీ క్షణంలో శేఖరం వస్తే బాగణ్ను !

గోపాలం మనస్సు డిటెక్టివ్ పుస్తకం చదువుతోన్నట్టుంది అరగంట సస్పెన్సులో గడిచిపోయింది. శేఖరం రాలేదు భయంకరాచారి ఏం చేస్తుంటాడో చూడాలని కుతూహలమయిందతనికి.

నెమ్మదిగా పై కడుగులు వేశాడు గోపాలం. శేఖరం ఆఫీసు మొదటి తలుపు తెరిచిఉంది గోపాలానికి కొద్దిగా నిరుత్సాహం కలిగింది. గబగబా లోపలి కడుగుపెట్టాడు అక్కడ చూసిన దృశ్యానికి నిర్ఘాంతపోయాడు గోపాలం

భయంకరాచారి తాపీగా కుర్చీలో కూర్చొని పేపరు చదువుతున్నాడు కొద్దిగా దగ్గాడు గోపాలం. తన ఉనికిని అతడు గుర్తించేలా చెయ్యడానికి. భయంకరాచారి తల యెత్తలేదు శేఖరం కుర్చీలో అతనికన్నా దర్జాగా కూర్చున్నాడు. గోపాలానికి విసుగుపుట్టింది ఆమదం గిన్నె పట్టుకొచ్చి నెత్తిన దిమ్మరిద్దామనుకున్నాడు కాని ఎర్రటి ఆకళ్ళు బుంగమీసాలు, పంగనామాలు, బొర్ర ముక్కూ చూస్తే భయం పుట్టుకొచ్చింది. కాసేపయాక .

"సార్ ! రేపు ఫిబ్రవరి నాలుగుకి అంతా నాశనమయిపోతుందంటున్నారు. నిజమేనంటారా !" ఏదో మాట్లాడాలని అన్నాడు చివరికి.

ఆచారి పేపరులోంచి తల తీయలేదు

"అన్ని గ్రహాలూ కలుస్తాయిట !" గోపాలం తిరిగి అన్నాడు

ఆచారి తల పైకెత్తాడు కళ్ళజోడు పైనుంచి తనకేసి తీక్షణంగా చూస్తున్న ఎర్రకళ్ళనిచూసి జడుసుకున్నాడు గోపాలం

"గ్రహాలు !" అనేశాడు గబుక్కున

"ఊఁ ! గ్రహాలు ?" ఆచారి యిప్పటికి మాట్లాడాడు చికాగ్గా.

"గ్రహాలు అయితే నేనింకేం అనలేదు" గోపాలం బెంబేలుపడిపొయ్యాడు

"నువ్వు జ్యోతిష్కుడివా ఏమిటి! నిన్న మా శేఖరంతో ఏమిటో మాట్లాడుతూంటే మిత్రుడివేమో అనుకున్నాను ఉహూ! గ్రహాలు గురించి ఏమిటంటున్నావు.

గోపాలానికి పుట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది, ఈ సంభాషణ ధోరణిచూసి. ఏదో ఒకటి చెప్పాలని "గ్రహాలు కలుస్తాయిట !" అన్నాడు చివరికి

"కలిస్తే ?"

"ఏంలేదు ?"

"అసలు నువ్వేదో దాస్తున్నావు అదేమిటో తెలుసుకోందే నా కింక బుర్ర పని చెయ్యదు" ఆచారి పేపరు మడిచి అన్నాడు అతడికేసే తీవ్రంగా చూస్తూ.

గోపాలానికి చిర్రెత్తుకొచ్చింది "ఏంలేదు ఏదో గుర్తుకొచ్చి చెప్పానంతే మీరు మామూలుగా పేపరు చదువుకోండి" గబగబా అనేశాడు.

ఆచారి అతనివంక సానుభూతిగా చూసి పెదవి విరిచి తిరిగి పేపర్లో నిమగ్నుడైపోయాడు

గంటలు గడిచిపోయాయి అయిదున్నర కావస్తోంది శేఖరం పత్తాలేదు

"శేఖరం ఎక్కడ !" భయంకరాచారి పులిలాగ గదిలో అటూ యిటూ పచార్లు చేస్తూ అడిగాడు

"నాకూ తెలియదు. నేనూ అతని కోసమే చూస్తున్నాను."

ఇంతలో మెట్లమీద బూటు చప్పుడు వినబడింది అది మామూలుగా శేఖరం వేసుకునే బూటు చప్పుడేగాని, యీసారి తమాషాగా ఏదో పాటకిలయవేస్తున్నట్టు ధ్వనిచేస్తోంది సన్నటియీల పాట రొదచేస్తూ ఆఫీసుఅంతా ప్రతి ధ్వనించ సాగింది గోపాలం గుండె వేగంగా కొట్టుకుంది శేఖరానికి పెద్దపులి యిక్కడున్నట్టు తెలియదేమో?

శేఖరం సరదాగా పాటొహటి యీలవేస్తూ గదిలో అడుగుపెట్టాడు పెట్టిపెట్టగానే "హల్లో గోపాలం" అని వెర్రికేకలాంటి దొకటి వేశాడు వెంటనే మీదికురికి కౌగలించుకున్నంత పనిచేసి " నీకు నేనెంత కృతజ్ఞుణ్ణిబావా ? ఆడదాన్నయితే అమాంతం ముద్దుపెట్టేసుకునుందును ! యివాళ నా జీవితచరిత్రలో సువర్ణాక్షరాల్తో లిఖించబడుతుంది ఎంత ఆనందం ! ఎంత హాయి ! ప్రపంచమంతా రంగులరాట్నంలా గిర్రున నా చుట్టూ తిరుగుతోంది ఆశలనే ఆకాశ పుష్పాలఆనంద సౌరభాలు మత్తెక్కిస్తున్నాయి నాకు. యింద్ర ధనుస్సు పట్టుకప్పైకెక్కి చుక్కల చెక్కిళ్ళు గిల్లి చంద్రబింబాన్ని చుంబిస్తాను మబ్బుల చెరసాలలో మెరుపు కటకటాలమధ్య పూలశృంఖలాల్ని నేనూ, లతా ఒకరి కొకరు తగిలించుకుంటాం, ఆనందిస్తాం మగాడి జీవితం ఓ యెడారైతే అందులో అతడు కోరిన ఆడది ఓ ఒయాసిస్ లాంటిది . . ."

ఈ కవిత్వానికుక్కిరి బిక్కిరౌతున్నాడు గోపాలం మాట పెగలడం లేదు.

"ఏమిటోయ్ శేఖరం, యీ వెర్రివేషాలేమిటి! ఏమిటైంది!" ఆచారి గోలపెట్టాడు

"వెర్రివేషాలు నావికావు వెర్రి పంతులూ, నీవి! యిదేం , జంతుశాస్త్ర పరిశోధనాపత్రికనుకున్నావా ఆస్ట్రేలియా గొర్రెల గురించి రాయడానికి ! యీ చెత్తంతా పట్టుకొచ్చి నా మొహాన పడేస్తే యింతకాలం ఎలాగో వేసుకున్నాను ఇకపైన వేస్తు పేపరు తొట్టెలో వెయ్యడం కూడా దండగే. నిప్పంటించేస్తాను జాగ్రత్త"

బరువైన కథ

వేగంగా పోయే కారును ఆపు చేసి ఒక పోలీసు ఆఫీసరు, కారు నడిపే ఆసామీతో "కారు నడుపుటకు లైసెన్సు ఉందా?" అని అడిగాడు. కారు నడిపేవాడు "లైసెన్సు ఉంది చూస్తారా?" అని అడిగాడు. దానికి పోలీసు ఆఫీసరు: అక్కర లేదు, లైసెన్సు దగ్గర లేకపోతేనే చూస్తాను అన్నాడు.

పి. రవీందర్ రెడ్డి (హనుమకొండ)

"నువ్వు వేసుకోకపోతే కొంప మునిగిపోయిందా! లక్షాతొంభై పత్రికలున్నాయి దేశంలో ఏమనుకున్నావో!"

"నిక్షేపంలా వేయించుకో ఇక్కడికిమాత్రం ఎప్పుడూ యీ చెత్త తీసుకురాకు ఇదుగో పట్టుకెళ్ళు ఇంకెప్పుడూ యీ గుమ్మం తొక్కకు"

భయంకరాచారి శేఖరం చేతులోది లాక్కుని గబగబా బయటికెళ్ళిపోయాడు గోపాలానికి మతిపోయింది తన కళ్ళెదటది నమ్మలేకపోతున్నాడు

"ఏమిటిది శేఖరం !" ఏమిటిదంతా ?

"ఏమో ! కలా! వైష్ణవమాయా! కాదు, రాధ మాయ రాధా గోపాలం మాయ! అంతా మిధ్య నన్నిప్పుడేం మాట్లాడించకు బావా ! నా గుండెల్లో ఆనందపు వరదలు కట్టలు తెంచుకున్నాయి ఏం జరిగిందో టూకీగా చెప్తాను విను. ఎలా, ఏమిటి వగైరా ప్రశ్నలడక్క అవన్నీ యింటికెళ్ళి మా చెల్లాయి నడుగు లతా నేనూ రేపు, కాదు యింకోప్పది రేపులు పోయాక అప్పుడు పెళ్ళి చేసుకోబోతున్నాం లత ఒప్పుకుంది బై ! బై !"

శేఖరం వెళ్ళిపోతూ మాట్లాడుతూ వెళ్ళిపోయాడు వెళ్ళిపోతూ మొదటి గది తలుపు బయట తాళం వేసుకున్నాడు గోపాలం గత్యంతరంలేక ఆలోచనా మూఢుడై ప్రక్కగది తలుపులోంచి బయటపడ ప్రయత్నించాడు

క్రాష్, వీసెడు ఆముదం గోపాలం నెత్తిన ఒలికింది మేడ మెట్లు అన్నీ మొగంమీద కారుతున్న ఆముదం ధారలమధ్యనుంచి చూసి గోపాలం క్రిందికి దిగేంతలో రాధలాంటి స్వరూపం క్రింద మెదిలింది నవ్వుతూ గోపాలం క్షణంలో నల్లి, ఈగ, దోమ అంతకన్న చిన్నదీ అయిపోయాడు

ఇంటికెళ్ళి శుభ్రంగా స్నానం చేయించాక, తన తలని తుడుస్తున్న రాధతో గోపాలం అడగలేక అడిగాడు అసలిదంతా ఎలా జరిగిందనీ

"మీరు వెళ్ళగానే శేఖరానికి ఫోన్‌చేసి యింటికి రమ్మని నాప్లాను చెప్పాను. క్షణంలో శేఖరం తల పగిలింది. దిమ్మతిరిగి ఎడిపోయాడు. స్పృహ తప్పింది ఆ బాధలో లతకోసం కలవరించ సాగాడు ఈ లోపల లతని ఫోనుచేసి పిలిచి సంగతి విశదీకరించాను"

"లతవచ్చి యీ దొంగవేషాన్ని గ్రహించి నాలుగు తిట్టిపోలేదూ !"

"పాపం వెర్రిపిల్ల ! యింతకుముందే తన వంతుప్రేమ తనూ ప్రేమించేసింది. హడావిడిగా యింట్లో అడుగుపెట్టింది. గుమ్మానికెదురుగ్గా సావిట్లో తలకి కట్టు కట్టుకుని బాధగా "లతా ! లతా" అని మూలుగుతున్న శేఖరం కనబడ్డాడు జాలిగా ఏడ్చింది శేఖరం చేతిని తన చేతులమధ్య నలుపుతూ శేఖరం అదృష్టవంతుడులెండి. లత నిజంగా అప్సరసే"

"అసలు శేఖరానికి దెబ్బ తగిలితే అంత హుషారుగా ఎలా రాగలిగాడని ?"

"నిజంగా తగిలితే మనకెందుకు ? వాళ్ళే కలుసుకుని పెళ్ళాడేస్తారు . శేఖరం గొప్ప నటకుడు లెండి!"

"అయితే దెబ్బ తగల్లేదన్నమాట! మరా అమాయకురాలు పాపం ఎలా నమ్మింది! ఏదో ఆధారం ఉండాలిగదా!"

"నిజమే ఏదో ఆధారముండాలి ఉంది కూడాను. మీరు నిన్న కొన్న పెద్ద రాచ్చిప్పంతటి మొద్దు పింగాణి ఫ్లవర్‌వేస్ పొరబాటున స్టాండ్‌మీంచి కూలి, తొందరగా లోపలికి వస్తున్న యితని తల వెనక భాగంమీద బలంగా తగిలిందని చెప్పాను...... కొంచెం వాస్తవికంగా ఉండడానికి నిజంగానే దాన్ని పగలగొట్టాను ఏమనుకోరుగదూ!" అతని తలని తన రొమ్ముకి జేర్చుకుని వేళ్ళతో సున్నితంగా జుట్టులో రాస్తూ గోముగా అంది రాధ.

"మొత్తానికి ఆడవాళ్ళ సలహా వినందే బాగుపడిన వాడెవ్వడూ లేడు!" అన్నాడు గోపాలం మత్తుగా ఆమెని ఒళ్ళోకిలాక్కుంటూ. కథ కంచికి. మనం మరో కథకి. ★

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

భూతల స్వర్గం

(27-వ పేజీ తరువాయి)

అప్పటికి నేను కాశ్మీర్ వచ్చి 26 రోజులైంది. చూడాల్సినవన్నీ చూచా. అమరనాథ్‌కి వెళ్దామా అనుకొన్నాం కాని అక్కడికి వెళ్ళటానికి ఇప్పుడు దారి లేదు. మంచుతో ఉంటుంది. జూన్ 20 వ తేదీన దారి సరిగ్గా ఏర్పడుతుంది అన్నారు. నాకూ ఇంటిమీద, మా అమ్మాయిమీద, కొంచెం ధ్యాస మళ్ళింది ఈలోపుగానే మద్రాసునుండి ఉత్తరాలు • మీరు ముగించుకొని వచ్చిన చిత్రం తాలూకు కొన్ని దృశ్యాల్ని సెన్సారువారు కత్తిరించారట. అందుచేత వెంటనే బయల్దేరాలని

జూన్ 7 వ తారీఖున బయల్దేరా లనుకున్నాను. కానీ టిక్కెట్లు దొరకలేదు నేను వూరికి వెళ్ళబోతున్నానని తెలిసి మా పెద్దమ్మాయి లిద్దరు పిన్నీ మేమూ వస్తాం నీతో అని మొదలెట్టారు. వాళ్ళను చూచి మూడో అమ్మాయి, దాంతోపాటు నంబియారుగారి పిల్లలూ, అంతా బయల్దేరారు. ఇహ మావారు షూటింగు అయిపోయిందాకా రావటానికి ఎలాగూ వీలుండదు మా అక్కయ్య కూడా బయల్దేరుతుందేమో, వీళ్ళందరికి టిక్కట్లు ఎప్పుడు దొరుకుతవో తెలియలేదు. ఖాదిరీ గారి సహాయంతో మావారు ఎలాగో 5 టిక్కెట్లు సంపాదించారు. ఉన్నవాళ్ళం ఆరుగురం ఎలాగా ? ఆగేవాళ్ళెవరు ? ఇదీ సమస్య నేను ముందు వెళ్ళితీరాలి పిల్లల్ని ఉండమంటే ఉండరు. సరే. అక్కయ్యను మాత్రం ఉండమని మే మందరం బయల్దేరాం 11 వ తారీకున. మేం 12 వ తారీకున శ్రీనగరు చేరుకున్నాం, అదేమాదిరి 12 వ తారీకునే మద్రాసు చేరుకుంటాం కదా అనుకుంటూ ఢిల్లీలో నిద్రపోయాం. 12 వ తారీకు వచ్చింది విమానం కూడా మద్రాసు వచ్చింది. మేం కూడా మద్రాసు వచ్చాం. మాకోసం మా విజ్జి, అమ్మ, చిన్నత్తగారు, తదితరులు విమానాశ్రయానికి వచ్చారు మేం వాళ్ళ దగ్గరకు వచ్చేవరకు కూడా వాళ్ళు మమ్మల్ని చూసి ఏమిట్రా కాశ్మీరు కెళితే అంతా తెల్లబడతా రంటారు, మీరింకా ఇలాగే ఉన్నారేం అన్నారు నన్ను చూడగానే అందరూ 'ఏమిటే ఇలా చిక్కిపోయావు' అన్నారు. ఆ సంగతి నాకే తెలియదు అప్పటివరకు. ఇంతా చెప్పి కాశ్మీరు గూర్చి మీ అభిప్రాయం సరిగ్గా వ్రాయలేదే అనుకుంటున్నారు కదూ! అనుకున్నంతగా ఏమీలేదక్కడ. అంతంత పెద్ద గులాబీపూలు మాత్రం అక్కడ తప్ప ఎక్కడా ఉండవనుకుంటా. దానిమ్మపండ్లు, ఆపిల్స్, సెప్టెంబరులోగాని రావట. అక్కడ నన్ను ఆకర్షించింది కాశ్మీరువారి చంటిబిడ్డల బుగ్గలు. రంగు పూసినట్లే వున్నయ్. పట్టుకుంటే కందిపోతారేమో అన్నట్లుంటారు. అక్కడికి వెళ్ళిన వారం రోజుల్లో మా పాప బుగ్గలు కూడా అలాగే రంగు పూసినట్లు తయారైనై. తరువాత నాకు నచ్చింది స్నోహిల్స్ (మంచుకొండలు) ఆ మంచు అల్లాగే చేతిలోకి తీసి ముద్దలా చేసి వీపుమీద కొడితే ఉంటుంది ! — అది అనుభవించినవాళ్ళకే తెలుస్తుందిలెండి. భూతలస్వర్గం అనుకున్నంతగానూ, చాలామంది వర్ణించినంతగానూ ఏమీలేదు. కానీ నాకు ఒకటే తృప్తి. అదేమిటో మీకు తెలిసిందా? తెలియకపోతే రానున్న నా చిత్రాలు చూస్తే తెలుస్తుంది. ★

చెయ్యడం ఎంతో ఘనంగా తోచింది "మన పోలయ్యను గెలిపించడం మనధర్మం" అనుకున్నారు పోలయ్యకు పోటీగా రాజయ్య నిలిచినందుకు అంతా దుయ్యపట్టారు

మిల్లు యాజమాన్యానికి కార్మికులు ఇచ్చిన గడువు తీరిపోయి నెలరోజులైంది యజమానులు వాళ్ళ కోరికలను త్రోసిపుచ్చారు మిల్లుకు లాభాలు ఎక్కువగా లేవనీ, జీతాలుపెంచితే నష్టం భరించాల్సివస్తుందనీ తెలియజేశారు కార్మికుల చేత సమ్మెనోటీసు ఇప్పించాడు చలమయ్య దొర "మిల్లు మూసివేస్తాము" అంది యాజమాన్యం చలమయ్యకు పచ్చివెలక్కాయ గొంతున పడినట్లయింది కార్మికులకు మతులు తప్పాయి రంగపాండు వెళ్ళి మిల్లు మేనేజరుతో రాయబారం జరిపాడు

"ఇష్టం ఉన్నవాళ్ళు పనిలోకి రావచ్చు లేనివాళ్ళు మానవచ్చు జీతాలు మాత్రం పెంచేది లేదు" అని కచ్చితంగా సమాధానం చెప్పాడు మేనేజరు

సమ్మెరోజు వచ్చింది

"సమ్మె జరపాల్సిందే . . . . మిల్లువాళ్ళు ఎందుకు దిగిరారో చూస్తాను" అన్నాడు చలమయ్య

"కూటిలో మట్టి పోసుకోకండి" అని మల్లేశం తనవర్గానికి బోధించి చీలిపోయినవారిని కూడదీసికొని పనిలోకి బయలుదేరాడు

మిల్లుముందు, ఊళ్ళోనూ అల్లర్లు జరుగకుండా పోలీసుసిబ్బంది ఏర్పాటైంది

చలమయ్యగారు రాజయ్యవర్గానికి పురి ఎక్కించి, సమ్మె ఊరేగింపు తీయించాడు.

పనిలోకి పోతున్నవారిని పోవద్దని నిర్బంధించారు. సమ్మెదార్లు కొంత సంఘర్షణ జరిగింది.

పోలీసులు కలుగజేసుకొని సమ్మె ఊరేగింపుకు నాయకత్వంవహించిన రాజయ్యను అరెస్టు చేశారు

రాజయ్యను అరెస్టు చేసేప్పటికి కార్మికులు భయపడ్డారు

"మీ కేం భయంలేదు. . . మీరు ప్రశాంతంగా సమ్మె చేయండి" అని బోధించాడు చలమయ్య

మూడురోజులు గడిచాయి సమ్మె జరుగుతున్నది ఉత్పత్తి ఎక్కువ చేయలేకపోతున్నా మిల్లు నడుస్తూనే ఉంది

చలమయ్య పరోక్షంగా కార్మికులకు డబ్బు గుమ్మరిస్తున్నాడేకాని అది వాళ్ళకు సరిగ్గా అందకుండా మధ్యవాళ్ళ జేబుల్లోకి పోతున్నది నెల చివరిలో సమ్మె ప్రారంభించడంవల్ల కార్మికుల్లో అధికభాగం తిండికి మాడవలసి వస్తున్నది

మరో రెండురోజులు గడిచాయి. మిల్లు యాజమాన్యం దిగిరాలేదు. ఏం చెయ్యడానికీ చలమయ్యకు తోచడంలేదు

"దొరవారు ఏమిటో ఆలోచిస్తున్నారే" అంటూ కరణం వచ్చాడు

"భలే పెద్దమనిషివయ్యా . . . .నాచేత ఇంతా చేయించి నీవు రంగంలోంచి తప్పుకున్నావే" అన్నాడు చలమయ్య

ఆదర్శాలు-ఆంతర్యాలు

(30-వ పేజీ తరువాయి)

"నేను ప్రభుత్వోద్యోగినన్న విషయం మరపోయారు దొరవారు . పోలీసులు మిమ్మల్ని అరెస్టు చేసేట్టున్నారు చూడబోతే !" అన్నాడు కరణం

"నన్నా . . . .ఎందుకు ?" ఆదుర్దాగా ప్రశ్నించాడు చలమయ్య.

"సమ్మెకు మూలకారణం మీరేనని వాళ్ళకు తెలిసింది మరి ఊరుకుంటారా ?"

"అయితే మరెట్లా ?. . . ఇదంతా నేను ఆలోచించలేదే ?. . . . . . ఇప్పు డేమిటయ్యా మార్గం ?"

కరణం నవ్వి "అంత కంగారుపడతారేం దొరవారూ ! నేనుండగా మిమ్మల్ని అరెస్టు కానిస్తానా ? . . . కాని డబ్బుతోగాని పని జరగదు" అన్నాడు యుక్తిగా.

"దాని దుంపతెగిరి — ఎంత కావాలో తీసుకవెళ్ళి వాళ్ళ ముఖాన పారెయ్యి రేపు ఎన్నికలు కూడా వస్తుండె . . . . అరెస్టు అయితే ఎంత నామర్దా ?"

"కాదుమరీ . అయిదు పచ్చ కాగితాలివ్వండి వాళ్ళనోరు మూసెయ్యడానికి ప్రయత్నిస్తాను" అన్నాడు కరణం.

కిక్కురుమనకుండా ఇనపపెట్టెలోంచి నోట్లు తీసి కరణంచేతికి అందించాడు చలమయ్య నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు కరణం

సమ్మెచేస్తున్న కార్మికులలో ఉత్సాహం చచ్చిపోయింది "ఎందుకొచ్చిన సమ్మెరా—ఇది" అనుకున్నారు రాజారావు, పోలయ్య తిండికి అలమటిస్తున్న కార్మికుల కుటుంబాలను ఎంతో ఆదుకుంటున్నారు తను బహిరంగంగా కల్పించుకుంటే ఏమవుతుందోనని చలమయ్య అలివేణిఇంట్లో మంచి బయటకు రావడంలేదు రాజయ్య పెళ్ళాం, తల్లి అలివేణిఇంటికి వెళ్ళి పోలీసులచేతుల్లోంచి రాజయ్యను విడిపించమని ప్రాధేయపడ్డారు చలమయ్యను

"నేనేం చేయను ? . నా చేతుల్లో ఏముంది ?" అన్నాడు చలమయ్య

"దొరవారు తలచుకుంటే ఉపాయమే లేకపోతుందా ?" అన్నారు వాళ్ళు

"సరే—మీరు పొండి . . . నేను వాళ్ళతో మాట్లాడుతాలే" అని చలమయ్య వాళ్ళకో పది రూపాయలిచ్చి పంపాడు

"రాజయ్యను వదిలించాలంటే మాటలా డబ్బు కుప్పాలి" అలివేణితో అన్నాడు చలమయ్య

"మిమ్మల్ని నమ్మి రాజయ్య సమ్మెకు నాయకత్వం వహించాడయ్యె. మరి మీరు ఆదుకోకపోతే ఎట్లా ? మీకోసం అయిదువందలు కరణానికి దర్శించారుగా" అలివేణి నవ్వుతూ అంది ఆమె మాటలు చలమయ్యకు కారం రాసినట్టుంది

* * *

సమ్మెలోఉన్న కార్మికులు తమను తిరిగి పనిలోకి తీసుకోవలసిందని యజమానులకు నచ్చచెప్పమని రాజారావును కోరారు

"మొదటినుంచీ రంగపాండు మీవ్యవహారం జరుపుతున్నాడుగా . అతన్నే పంపండి" అన్నాడు రాజారావు

వాళ్ళు రంగపాండును రాయబారం పొమ్మన్నారు

"నేను ఏం ముఖం పెట్టుకొని వాళ్ళ దగ్గరకు పోను" అన్నాడు రంగపాండు

"పోయి తీరా"లన్నారు వాళ్ళు తప్పనిసరిగా రంగపాండు వెళ్ళి మేనేజరుతో మాట్లాడాడు.

"వాళ్ళు మాకు అక్కరలేదు మేము పై ఊరినుంచి మనుష్యులను తెచ్చుకుంటానికి ఏర్పాటు చేసుకుంటున్నాము" అన్నాడు మేనేజరు రంగపాండు తెల్లముఖంవేసుకు వచ్చాడు.

"ఇప్పు డేంచేద్దాం పోలయ్యా ?" అని ప్రశ్నించాడు రాజారావు

"మీరే పూనుకోవాలి" అన్నాడు పోలయ్య

"నీకు సలహా కావాలంటే ఇచ్చేవాడినేగాని నేను రంగంలోకి వచ్చేవాణ్ణి కాను నీవే వెళ్ళి మాట్లాడు. వాళ్ళు ఒప్పుకోకపోతే అప్పుడు ఆలోచిద్దాం" అన్నాడు రాజారావు

"నాకు మించినభారం నా నెత్తిన పెడుతున్నారు "

"ఇంతకంటే మించినభారమే మోయాల్సి వస్తుంది" అన్నాడు రాజారావు

"మీ ఆశీర్వచనం, దైవబలం ఉంటే ఎంత భారమైనా మోస్తా . . " అంటూ పోలయ్య లేచాడు

పోలయ్య మిల్లుదగ్గరకు వెళ్ళేప్పటికి మేనేజరు లేడు విచారిస్తే లోపలి గదిలో భాగస్తులతో మాట్లాడుతున్నాడని తెలిసింది

"నరసింహప్ప దొరవారుకూడా ఉన్నారా ?" అని బంట్రోతును అడిగాడు

"ఉన్నా" రన్నాడు బంట్రోతు.

"నీవు వెళ్ళి పోలాయి దర్శనానికి వచ్చాడని దొరవారితో చెప్పు"

"సరే" నంటూ బంట్రోతు వెళ్ళి అయిదు నిమిషాల్లో తిరిగివచ్చి "రమ్మంటున్నారు" అన్నాడు.

బంట్రోతువెంట పోలయ్య భాగస్తులు కూర్చున్న గదిలోకి వెళ్ళాడు "దొరవారికి నమస్కారాలు" అన్నాడు

పోలయ్యను చూసి ఆశ్చర్యపడ్డాడు నరసింహప్ప. వేషం మార్చాక పోలయ్యను చూడడం అదే మొదటిసారి ఆయనకు కొన్ని క్షణాలు పోలయ్య వంకే చూస్తూ ఉండిపోయా డాయన. ఏదో వాత్సల్యం, అభిమానం ఆయనలో కలిగాయి

"అలా కూర్చో పోలయ్యా !" అన్నాడు నరసింహప్ప

"దొరవారి ఎదుట కుర్చీమీద ఎట్లా కూర్చోను"

"ఫరవాలేదు. . . . నీవు వెనుకటిపోలాయివి

ఆదర్శాలు-అంతర్యాలు

వి. . . . .చదువుకున్నావు; ఎన్నికలలో నిల బడుతున్నావయ్యో'' అన్నాడు నరసింహప్ప

తనను ఎద్దేవా చేస్తున్నారేమో ననుకొని "దొర వారు నన్ను మర్యాదచేసి చిన్నబుచ్చుతున్నారు నేను పైకివస్తున్నానంటే అది దొరవారి ఆశీర్వాదం కూడా అయిఉండాలి'' అన్నాడు పోలయ్య

పోలయ్య వినయానికి నరసింహప్ప లోలోపలే సంతోషించాడు.

"ఏం పనిమీద వచ్చావు పోలయ్యా ?'' అని నరసింహప్ప ప్రశ్నించాడు

"దొరవారు క్షమించాలి కార్మికులు వెనుకా ముందూ ఆలోచించకుండా, ఇతరుల ప్రోద్బలం వల్ల సమ్మెచేశారు ఇప్పుడు వాళ్ళ తమతప్పు తెలుసుకున్నారు మామూలుగా పనిలోకి వస్తా మంటే మేనేజరుగారు మేం క్రొత్తవాళ్ళను పై ఊరినుంచి తెచ్చుకుంటాం, వాళ్ళ వద్దు అన్నారుట. పాపం వాళ్ళు లబోదిబోమంటున్నారు. యజమాని తండ్రివంటివాడు తమ బిడ్డలు తప్పులుచేస్తే తండ్రులు క్షమించరూ . . . . . బిడ్డలమీద కోపంతో పట్టుదలగా దూరంచేసు కుంటారా దొరవారూ ! . . . బిడ్డల తప్పు లను క్షమించి తండ్రులు సరిదిద్దుకున్నట్లే యజమానులు కార్మికులను క్షమించి పనిలోకి తీసుకోవలసిందని మనవిచేస్తున్నాను'' అన్నాడు పోలయ్య

"ఎంతవాడయ్యాడు పోలయ్య !'' అని నర సింహప్ప అనుకుంటూ "నేనేం చెయ్యను పోలయ్యా! వాళ్ళు వ్యవహారం శ్రుతిమించేట్టు చేసుకున్నారు నేను ఒప్పుకున్నా మిగతా భాగస్తులు ఒప్పుకోవద్దూ ?'' అన్నాడు

"మీరు వాళ్ళకు నచ్చచెప్తే కాదంటారా దొర వారూ !''

నరసింహప్ప ఏమీ అనకముందే ప్రక్కనే కూర్చున్న ఇద్దరు భాగస్వాములు "వీల్లేదు—మేము వాళ్ళను పనిలోకి తీసుకోము !'' అన్నారు.

పోయ్యల వాళ్ళకు ఎంతో నచ్చచెప్పాడు. బతి మాలాడు. వాళ్ళు ఒప్పుకోలేదు

తనెంత పట్టుదలగలవాడో పోలయ్య అంత పట్టుదలగలవాడని నరసింహప్పకు తెలుసు తాను గట్టిగా భాగస్వాములకు నచ్చచెప్తే ఒప్పుకుంటా రని తెలుసు. కాని ఈ కార్యం పోలయ్య ఎలా సాధిస్తాడో చూడాలన్న కుతూహలం చిత్రంగా ఆయనలో కలిగి ఊరకే చూస్తూ కూర్చున్నాడు.

"దొరవారూ, మీరూ అంతేనంటారా ?'' అన్నాడు పోలయ్య

"నేను ప్రత్యేకించి ఏంచెప్పను ?''

"నేను ఇంతమటుకు ఎవరినీ దేనికీ ప్రాధేయ పడలేదు కాని అమాయకులైన కార్మికులను తమ స్వార్థానికి రెచ్చగొట్టి, వాళ్ళను నట్టే టిలో ముంచినవారు తప్పించుకొని ఉంటే, వాళ్ళ మానానపడి, కార్మికులు దిక్కుతోచక, తిండికి అలమటిస్తుంటే నేను చూస్తూ వూరుకోలేక మీ అందరినీ ప్రాధేయపడటానికి వచ్చాను. కాని, మీరు పంతగించారు ఉన్న వూరివాళ్ళను వదిలి పై వూరివారిని తెస్తామంటున్నారు ఏళ్ళతర బడి వాళ్ళు మీ మిల్లులో చెమటోడ్చి లాభాల గడించిపెట్టారు. అటువంటివాళ్ళమీద మీకు కించిత్ దయ కూడా లేకపోవడం విచారకరం ఈఅన్యా యాన్ని నేను ఎదుర్కోక తప్పదు ! నా కంఠంలో ప్రాణం ఉండగా మీరు పై వూరివాళ్ళను తీసుక రాలేరు. మీరు సమ్మె ఉపసంహరించుకున్న కార్మి కులను పనిలోకి తీసుకోవాలి. సమ్మెకాలంలో వారి జీతం కట్టివ్వాలి ఒక నెల బోనసు వాళ్ళకు ఇవ్వాలి అందాకా నేను మీ మిల్లుముందరే మీ చర్యకు విరుద్ధంగా నిరశనవ్రతం పూనుతున్నాను'' అని అంటూ పోలయ్య చరచర గదిలోంచి బయ టకువచ్చి మిల్లు ముందర మరంవేసి కూర్చు న్నాడు

"ఈ బెదరింపులకేంలే ! . . . ప్రతివాడూ నిర శనవ్రతం పూనేవాడే. . . . . .రేపీపాటికి తగ్గి పోడూ'' అన్నారు భాగస్వాములు, మేనేజరు.

నరసింహప్ప నవ్వుకొని "పోలయ్య సంగతి మీకు త్వరలోనే తెలుస్తుంది'' అన్నాడు.

* * *

పోలయ్య నిరశనవ్రతం ప్రారంభించి మూడు రోజులైంది ఈ వార్త పత్రికలలో పతాకశీర్షి కలు అలంకరించింది రాజారావు పోలయ్యను బలవంతంచేసి పళ్ళరసం తాగిస్తున్నాడు పోలయ్య నిరశనవ్రతం కార్మికులలో పెద్ద సంచలనం కలి గించింది. "మనం ఏంచేశామని మనకోసం పోలయ్య ఇంత త్యాగంచేస్తున్నా''డని వాళ్ళల్లో వాళ్ళ



ప్రశ్నించుకున్నారు కార్మికులలో ఏర్పడ్డ మన "మేలు అంతరించి అంతా ఒక్కటయ్యారు పోలయ్య పెట్టిన షరతులను ఒప్పుకుంటేనే స్వర్ధము పనిలోకివస్తా''మని ఒక్క కార్మికుడు కూడా పనిలోకి పోకుండా నిలిచిపోయారు. పత్రికా ప్రతినిధులు కొందరు యదార్థవిషయాలను తెలుసుకుంటానికని ఆ వూరు వచ్చారు. ఆ మరు నాటి పత్రికల్లో పోలయ్య ఫోటోతోసహితంగా ప్రచురించి మిల్లు యాజమాన్యాన్నీ, చలమయ్యనూ విమర్శిస్తూ వ్యాసాలు వ్రాశారు

"తాను చెయ్యలేనిపని పోలయ్య సాధిస్తున్నాడే'' అని చలమయ్య సిగ్గుపడిపోయాడు "దీనివల్ల తాను అపఖ్యాతిపాలవుతున్నానే'' అని మథన పడ్డాడు

పత్రికలలో పోలయ్య నిరశనవ్రతం గురించిన వివరాలు చూసి శారద ఆందోళనతో తండ్రిని తీసుకొని ఆ వూరు వచ్చింది

"ఇక్కడ ఇంత జరుగుతున్నా మీ మంత్రుల కేం పట్టలేదా'' అంటూ రాజారావు తన మిత్రు డైన మంత్రికి టెలిగ్రాం ఇచ్చాడు దానికి సమా ధానం రాజారావుకు స్వయంగా రాలేదుకాని మిల్లు యజమానులకు టెలిగ్రాం వచ్చింది అయిదో రోజు సాయంత్రానికి మిల్లు యాజమాన్యం "పోలయ్యపెట్టిన షరతులకు బేషరతుగా ఒప్పు కోవడమేకాక, కార్మికులకు సంవత్సరానికి రెండు నెలల బోనసు, కరువుభత్యంలో అయిదు రూపా యలు పెంచుతున్నామన్నీ పోలయ్యను వెంటనే నిరశనవ్రతం ఉపసంహరించుకోమని కోరుతున్నా'' మనీ ప్రకటించింది

కార్మికులు జయజయధ్వానాలతో పోలయ్యను బండిమీద వూరేగించి రాజారావు ఇంట్లో దించారు.

పోలయ్య వూరేగింపును మేడమీదినుంచిచూచి నరసింహప్ప "ఎంతవాడయ్యాడు పోలయ్య'' అను కుంటుంటే ఏదో ఆనందం ఆయన్ను ముంచెత్తింది.

"తనకెంత పరాభవం ?'' అని కుంచించుకు పోయాడు చలమయ్య తాను అందుకోవలసిన కీర్తిని పోలయ్య అందుకోవడంతో చలమయ్యను ఈర్ష్య దహించివేస్తున్నది. "పక్వానికివచ్చిన కాయను పోలయ్యకు అందించానే'' అనుకున్నాడు. పోలయ్య రాజారావూ తన కెప్పుడైనా శత్రు వులే ఆరోజు మామిడితోపుదగ్గర రాజారావు తన మీదకు ఉరకడం, పోలాయి బాణాకర్రతో సీల మండలమీద కొట్టి "ఈ దెబ్బ యాదికుంచుకో దొరా'' అనడం అన్నీ జ్ఞాపకంవచ్చి ఉడికిపోయాడు. చంద్రిగాడిని పిలిచి రంగపాండును పిలుచుకు రమ్మ న్నాడు అరగంటలో రంగపాండుతో వచ్చాడు చంద్రిగాడు ముగ్గురూ కూర్చుని రహస్యంగా మంతనాలు సాగించారు

"జాగ్రత్త . . . .రెండోవాడికి తెలియ కూడదు'' అన్నాడు చలమయ్య వీళ్ళ మంతనాలు చాటునుంచి వింటున్న అలివేణి హడలిపోయింది.

"తనేం చేయా లిప్పుడు ?'' అని ప్రశ్నించు కుంది క్షణంలో ఏదో స్ఫురించింది. కాగితం, కలం తీసుకొని చకచక ఏదో వ్రాసి "లక్ష్మి . ... లక్ష్మి'' అని పిలిచింది

"ఏంటమ్మా !'' అంటూ వచ్చింది లక్ష్మి.

"లక్ష్మి చచ్చి నీ కడుపున పుడతా . రెండోకంటికి తెలియకుండా ఈ ఉత్తరం తీసుకు వెళ్ళి రాజారావుగారికి అర్జంటుగా ఇవ్వాలి నీకు ఏది కావాలంటే అది ఇస్తా''నంటూ బతి మాలింది

"మరి దొరవారు పిలిస్తే''

"నేను చూసుకుంటాగా—అదంతా. . . . . తొందరగా పోయిరా'' అని అలివేణి లక్ష్మిని పంపింది.

* * *

రాజారావు ఇంట్లో పోలయ్య పడుకొని ఉన్నాడు. శారద అతని దగ్గరే కూర్చుంది ఆమె తండ్రి, రాజారావూ ఏదో మాట్లాడుతూ ముందు వరం డాలో కూర్చున్నారు

"రెక్కలుకట్టుకు వాలావు . నామీద నీ కింత ప్రేమ ఉందనుకోలేదు శారదా ! . . నన్ను మరచిపోయావనుకున్నా'' అన్నాడు పోలయ్య.

"ఎలా అనుకున్నారు—మరచిపోతానని . మిమ్మల్ని ఆ రోజు రైల్లో చూడంగానే అనిపిం చింది—నా సర్వస్వం మీరేనని '' అంది శారద

"నీకంటే నేను ఎక్కువ అదృష్టవంతుణ్ణి శారదా !''

"చాలా నీరసంగా ఉన్నారు. . . ఎక్కువ మాట్లాడకండీ'' అంది శారద

ఇంతలో "ఏమిటి లక్ష్మి—ఆదుర్దాగా వచ్చావు?' అన్న రాజారావుమాటలు వినిపించి "ఎవరో చూసిరా శారదా'' అన్నాడు పోలయ్య

లక్ష్మి ఇచ్చిన ఉత్తరం చదువుతున్న రాజా

రావు నోటినుండి "ఎంత ఘోరానికి తలబడ్డాడు" అన్న మాటలు వెలువడ్డాయి.

"ఏమిటండీ. . . . .ఎవరూ వచ్చింది ?" అని రాజారావును ప్రశ్నించింది శారద

"ఏం లేదమ్మా. . . . .నీవు పోలయ్యదగ్గర కూర్చో—వెళ్ళి" అంటూ ఆమె తండ్రితో "మీరు జాగ్రత్తగా ఇంటిదగ్గరే ఉండండి. నేను ఒక్క పావుగంటలో వస్తాను" అంటూ రాజారావు చకచక వెళ్ళాడు.

పావుగంటలో వస్తానన్న రాజారావు ముప్పావు గంటైనా రాకపోయేప్పటికి శారదా, పోలయ్యలు, ఆమె తండ్రి ఆందోళనపడ్డారు. మరో అయిదు నిమిషాల్లో రాజారావువచ్చి పోలయ్యదగ్గరకూర్చున్నాడు.

"ఎక్కడికి వెళ్ళారు ?" అన్నాడు పోలయ్య

"ఒక అర్జంటుపనిమీద వెళ్ళాను పోలయ్యా"

"అలివేణి ఉత్తరం వ్రాసిందాండీ ?" అన్నాడు. పోలయ్య

నవ్వి ఊరుకున్నాడు రాజారావు

"చలమయ్యదొరవారికి ఇవ్వాళ్ళ కుమొత్తినట్టు ఉంటుంది పాపం !" పోలయ్యే అన్నాడు మళ్ళీ.

"ఛీ. . . . .అటువంటి దుర్మార్గుడ్ని, నీచుడ్ని దొర అంటావేం పోలయ్యా ! . . . .సరే. . . . . ఇక పడుకో—పొద్దుపోయింది" అన్నాడు రాజారావు.

రాత్రి రెండుగంటలై ఉంటుంది. రాజారావు తప్ప అంతా నిద్దర్లు పోతున్నారు. బయట అంతా చీకటి. ఏదో జరగబోతున్నట్టుగా వాతావరణం గంభీరంగా ఉంది. ఏవో గుసగుసలు వినిపించాయి రాజారావుకు. లేచి మునివ్రేళ్ళమీద నడుస్తూ పోలయ్యపడుకున్న గదిలోకి వెళ్ళాడు.

పోలయ్య నిశ్చలంగా నిదురిస్తున్నాడు అతని ముఖంలో, బెడ్‌లైటు క్రీనీడలలో శాంతి సంతృప్తులు కనిపించాయి రాజారావుకు.

"పోలయ్యా. . . . .నీవు అలివేణిని శంకించావు. . . .ఆమే లేకపోతే ఈ రాత్రి మన గతేమయ్యేదో ?" మనస్సులోనే అనుకున్నాడు రాజారావు.

ఇంతలో బయట బూట్లచప్పుడు.

"ఖబర్దార్. . . . . .కదిలారా . . . . .కాల్చేస్తాను" అన్న గర్జన దిక్కులు ప్రతిధ్వనించినట్లయింది. ఆ గర్జనకు పోలయ్య కళ్ళు తెరిచాడు. శారద, ఆమె తండ్రి లేచి కూర్చున్నారు.

"తగిలించండి బేడీలు ముగ్గురికీ. . . .ఏంరా—చంద్రిగా ఎవరిని హత్యచేయడానికిరా కత్తులు తీసుకువచ్చారు. . . . . .మాట్లాడవేంరా దొంగ వెధవ" అన్న మాటలు విని శారద ఒణికిపోయింది. ఆ మరుక్షణంలోనే "రాజారావుగారూ . . . . తలుపు తీసికొనిరండి" అంది ఆ కంఠమే.

రాజారావు తలుపు తెరచి బయటకు వచ్చాడు. అతనితోపాటే శారద, ఆమె తండ్రీ కూడా వచ్చారు.

"చాలా థాంక్సు రాజారావుగారూ" అంటూ పోలీసు ఇనస్పెక్టరు రాజారావుతో కరచాలనం చేశాడు చంద్రిగాడు బిక్కముఖంతో ఒకసారి రాజారావువంక చూసి తలవంచుకుని మిగతా వాళ్ళతో పాటు పోలీసులవెంట వెళ్ళాడు (సశేషం)

ధ్రువతార

(24-వ పేజీ తరువాయి)

పనుల్లో వున్నట్టున్నారు. ఆయనతో నీకేమిటి పని ?" అని అడిగాను ఆమె నిట్టూర్చి దగ్గు ఆపుకుంటూ నెమ్మదిగా తన వృత్తాంతంఅంతా చెప్పింది. చివరకు "నే నిలాగే ఆయన్నుచూడకుండానే దాటిపోతానేమో !" అన్నది కళ్ళ నీళ్ళతో నే నా కథఅంతా చెబుతాను అయినా ముందొక పని చెయ్యాలి మా పని మనిషిని మీ యింటికి పంపిస్తాను మీ పిల్లవాణ్ణి—అదే మీకు పంచలో దొరికిన పసివాణ్ణి—అర్జంటుగా పిలిపించాలి" అంటూ ఎవరినో కేకవేసి పిలిచాడు.

కాళిదాసు అదిరిపడ్డాడు అతని మెదడు విద్యుదాఘాతం తగిలినట్టు మొద్దుబారిపోయింది. ఏం మాట్లాడాలో తెలియటంలేదు మంచినీళ్ళు ఒక గ్లాసెడు అడిగి తీసుకుని గడగడత్రాగి కళ్ళు మూసుకుని కూర్చున్నాడు తాను దేన్ని గురించి ఆలోచించకూడదని అనుకున్నాడో దేన్ని గురించి వినగూడదని అనుకున్నాడో అది వినవలసి వస్తున్నది

పరంధామయ్య ఎవరికో చెప్పవలసినవన్నీ చెప్పి పంపించి, కాళిదాసుతో "ఇలా చూడండి ఈమె పేరు మా రిజిస్టరులో వ్రాయబడివున్న ప్రకారం వసుంధర మీ అక్కగారివూరు వీళ్ళ స్వగ్రామం ఆ వూరిపేరు నాకామె చెప్పలేదు ఆమెకు మిమ్మల్ని బాగా తెలుసునట నాలుగు సంవత్సరాల క్రిందట ఆమె తండ్రి పోయాడట ఆమె తన తల్లితో తర్వాత ఒక సంవత్సరం అక్కడే వున్నదట ఇంతలో తల్లి కూడా పోవడం ఆమె దిక్కులేనిది కావటం జరిగింది ఎవడో ఆ సమయంలో ఆమెను నమ్మించి వెంటతీసుకు వచ్చాడు ఇక్కడ యిద్దరూ కలిసి కొన్నాళ్ళు వున్నారు. అప్పుడెప్పుడో మిమ్మల్ని చూసి 'ఫలానావార'ని గుర్తు పట్టింది. ఆమెను వెంట తీసుకు వచ్చినవాడు తర్వాత క్రమంగా మారిపోయాడు పెళ్ళిమాట ఎత్తకుండా కొన్నాళ్ళు గడిపాడు తర్వాత అడిగినప్పుడల్లా కొట్టేవాడు అన్నీ సహించి వూరుకునేది. తాను పొరపాటుపడి తనను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి గ్రహించింది . . . . .వాడు తర్వాత యింటికే రావడం మానివేశాడు ఒకసారివచ్చి ఆమె గర్భిణి అని తెలుసుకుని ఛీదరించుకుని వెళ్ళిపోయాడు. అలా దిక్కులేని దాన్నిగా చేసిపోవద్దని కాళ్ళా వేళ్ళాపడి యేడ్చి మొత్తుకున్నది. అయినా ఆ మూర్ఖుడు వినలేదు. ఆ వెళ్లటం మళ్లీ అంతులేకుండా పోయాడు. ఆమె కొన్నాళ్ళ అక్కడా యిక్కడా ఏవో పనులు చేసుకుని బ్రతికిందికాని తర్వాత ఆమాత్రం వోపిక కూడా లేకపోయేసరికి పస్తులుండటం ప్రారంభించింది ప్రక్క యిళ్ళవాళ్ళు అది గమనించి ఏదో తిండి పెడుతూవుంటే తిని కాలం వెళ్ళబుచ్చి ఆ ఘడియలు రాగానే ఒక ముసలామె సహాయంతో మగ పిల్లవాణ్ణి కన్నది అప్పటికే ఆమెకు దగ్గూ, ఆయాసమూ వుండేవిట. పిల్లవాడు భూమిమీద పడినప్పటినుంచే ఆలోచన ప్రారంభించి, పదోరోజున ఒక నిర్ణయానికివచ్చి అర్ధరాత్రి దాటిన తర్వాత వాడికి కడుపునిండా పాలిచ్చి పాత్తగుడ్డలలో వుంచుకుని భుజంమీద పడుకోబెట్టుకుని మీ యింటి పరిసరాలలోకి వచ్చింది. మీరు మూడు గంటల సమయంలో నిద్రలేచి వీధిలోకివచ్చి మళ్ళీ తలుపు దగ్గరికిలాగి లోపలికి వెళ్ళిపోయారుట ఉత్తరం వైపు పంచలో దీపం వెలుగుతున్నదిట అందువల్ల దక్షిణంవైపు నడిచిపోయి వెనక వరండాలో పిల్లవాణ్ణి పడుకోబెట్టి వాడికి చలి వెయ్యకుండా పాత్తగుడ్డలు చక్కగాకప్పి యివతలికి వచ్చిందిట. తర్వాత పాతవూళ్ళో మీకుదూరంగా అక్కడా యిక్కడా పనులు చేసుకుంటూ కొన్నాళ్ళు గడిపింది కాని ఆ వ్యాధి అతి త్వరగా వ్యాపించి ఆమె ఊపిరితిత్తులను తినివేసింది . . ఇక్కడికివచ్చి అప్పుడప్పుడు కేవలం 'దగ్గుగావుంద'ని మాత్రం చెప్పి మందు తీసుకు వెడుతూవుండేది. మరీ యీసారి అపస్మారకస్థితిలో ఎవరో తీసుకువచ్చి యిక్కడదింపిపోయారు నేను ఇక్కడ నర్సింగ్ హోమ్‌లో చేర్చుకుని 'ట్రీట్' చేస్తున్నాను. అయినా యింక ఏమీ మిగిలిలేదు. ఈ రాత్రి కూడా గడవదు. ఇలాగే మూడు నాలుగు గంటలకొకసారి తెలివి వస్తుంది. ఈసారి కళ్ళు తెరిచినప్పుడు పిల్లవాణ్ణి చూపించండి. చూసి నిశ్చింతగా కళ్ళుమూస్తుంది. అంతకన్నా మనం ఆ అభాగ్యురాలికి చేయగలిగిందికూడా ఏమీలేదు" అన్నాడు

ఆ గదిలో వున్నవారందరూ తర్వాత చాలాసేపు మాటా పలుకూ లేకుండా చిత్రిత ప్రతిమలవలె కూర్చుండిపోయారు పొద్దుగూకుతున్నది. సూర్యోదయం అయినప్పటినుంచి నిర్దయగా సమస్త జీవరాసులలోని చైతన్యాన్నీ, శక్తినీ హరించివేసిన వేడి గాడ్పు యింకా బలంగా వీస్తూనే వుంది ఎవరో గదిలో లైటు వెలిగించారు

ఒకామె ఆ గదిలోకివచ్చి పరంధామయ్యతో "ఆమె ఒక్కసారి కళ్ళు తెరిచి చూసిందండీ. మీకు చెబుదామని లేచివచ్చేటంతలో మళ్ళీ తెలివి తప్పిపోయింది" అని చెప్పింది

పరంధామయ్య అది విని నిట్టూర్చాడు కాళిదాసు నేలవైపుచూస్తూ, కూర్చుని వున్నాడు. ఈ వృత్తాంతం అతనికెంతో వ్యధ కలిగించింది. ఇంకా నివ్వెరపాటులోనుంచి తేరుకోలేక అలా నిశ్శబ్దంగా కూర్చునివున్నాడు. సుబ్రహ్మణ్యంలేచి పరంధామయ్య దగ్గర సెలవు తీసుకుని కాళిదాసుతో "నేను వెళ్ళివస్తానండీ" అని చెప్పి వెళ్ళిపోయాడు

పరంధామయ్యలేచి "ఇంజెక్షను యిచ్చేవేళ అయింది అలా ఆగదిలోకి వెళ్ళివద్దాంరండి" అన్నాడు. కాళిదాసులేచి యంత్రవతుగా ఆయనను అనుసరించాడు

కాళిదాసు గదిలో ప్రవేశించి ఆమె పడుకున్న మంచంవైపు తన ధైర్యాన్నంతటినీ కూడగట్టుకుని చూశాడు

పరంధామయ్య "ఇంజెక్షన్" యిస్తున్నప్పుడు కూడా ఆమె కదలలేదు చాలా బరువుగా వూపిరి పీలుస్తున్నది. ఆమె కాలి మడమకుఉన్న పాత వెండి గొలుసుమీద అతని దృష్టి పడింది

తర్వాత పరంధామయ్య రెండు కుర్చీలు తెప్పించి ఆ గదిలో వేయించాడు ఇద్దరూ కూర్చున్న తర్వాత ఆయన నిట్టూర్చి "చిత్రం. . . .అంతా ఘటన" అన్నాడు

ఈలోపల పసిపిల్లవాణ్ణి ఎత్తుకుని ఆ ఆసుపత్రి పనిమనిషివెంట అప్పలమ్మ వచ్చింది. ఆమె

వస్తూనే కాళిదాసు నుద్దేశించి "ఏమిటి బాబు గారూ ?" అని అడిగింది. అతడేమీ సమాధానం చెప్పలేదు. పరంధామయ్య "ఏమీ లేదులే పిల్ల వాణ్ణి యిలా యిచ్చి నువ్వు వెళ్ళిపో, మీ బాబు గారు కాస్సేపాగి వాణ్ణి తీసుకుని వస్తారులే" అన్నాడు. ఆమె కేమీ అర్థంగాక కాళిదాసువంక చూసింది. అతడు తలవూపి "అవును. అలా చెయ్యి" అన్నాడు.

ఆమె 'సరే'నని పిల్లవాణ్ణి పరంధామయ్యచేతి కందించి వెళ్ళిపోయింది. ఆయన వాణ్ణి అందుకుని ముద్దు పెట్టుకుని "గుమ్మడిపండులా వున్నాడు" అన్నాడు

తర్వాత పిల్లవాడు అక్కడే ఒక చాపమీద నిద్రపోయాడు. కాళిదాసు వాడిప్రక్కనే కూర్చున్నాడు పరంధామయ్య "బాగా పొద్దుపోయిన తర్వాతగాని యింటికి రావటం పడద'ని తన యింటికి ఎవరిచేతనో కబురు పంపించాడు

నిశ్శబ్దంగా చాలాసేపు గడిచిపోయింది. వాతావరణం అంతా ప్రశాంతంగావుంది. ఉన్నట్టుండి ఆమెలో కొద్దిగా కదలిక కనిపించింది పరంధామయ్యలేచి త్వరత్వరగా ఆమె మంచం దగ్గరికి వెళ్ళాడు. కాళిదాసు ఆయనను అనుసరించాడు ఆమె అతి ప్రయత్నంమీద కనురెప్పలువిప్పి వారి వంక చూసింది ఆమె కళ్ళలో చిత్రమైన వెలుగు కనిపించింది ఆమె నీళ్ళు నిండిన కళ్ళతో కాళిదాసు వంక కొన్ని క్షణాలు రెప్పవాల్చకుండా చూసింది తర్వాత కొద్దిదూరంలో చాపమీద పడుకుని హాయిగా నిద్రపోతున్న పసివాడివంక చూసింది. పరంధామయ్య కాళిదాసుతో 'వాణ్ణి యిలా తీసుకు రండి' అన్నాడు. కాళిదాసు త్వరత్వరగావెళ్ళి పసివాణ్ణి భుజంమీద పడుకోబెట్టుకుని తీసుకు వచ్చాడు

ఆమె పసివాణ్ణి ఎత్తుకుని నిలబడివున్న కాళిదాసువంక రెప్పవెయ్యకుండా ఒక అర నిముషం సేపు చూసింది ఆమె కళ్ళలో మళ్ళీ అదే వెలుగు. ఆమె ఎంతో ప్రయాసపడి చీపురుపుల్లలవలెవున్న చేతులను రెంటినీ జోడించింది కాళిదాసు బాధగా మొహం తిప్పుకున్నాడు

మరికొన్ని క్షణాల్లోనే ఆమె తెలివిని కోల్పోయింది పరంధామయ్య మళ్ళీ "ఇంజెక్షను" యిచ్చి అక్కడే కుర్చీలో కూర్చున్నాడు కాళిదాసు యువతరికివచ్చి పిల్లవాణ్ణి చాపమీద పడుకోబెట్టి కళ్ళు మూసుకుని కూర్చున్నాడు

ఒక పావుగంట గడిచివుంటుంది. వేడిగాలి గదిలోకి ఒక్కసారి 'రివ్వు'న వీచింది. గది అంతా కొన్ని క్షణాలసేపు ఏదో అదృశ్య శక్తితో నిండిపోయినట్టనిపించింది. అతడు మళ్ళీ కళ్ళు తెరిచేసరికి పరంధామయ్యలేచివస్తూ "అంతా అయిపోయినట్టే" అంటూ అక్కడి పనివాళ్ళను వెంట వెంటనే కేకలువేసి పిలిచాడు నలుగురూ హడావిడిగా పరిగెత్తుకు వచ్చారు

కాళిదాసు పసివాణ్ణి భుజంమీదికి ఎత్తుకుని లేచి నిలబడి పరంధామయ్యతో "నే నింక సెలవు తీసుకుంటానండి" అన్నాడు ఆయన తలవూపి "అలాగే వెళ్ళిరండి" అన్నాడు

అతడు లేచి వీధిలోకి వచ్చాడు. ఆకాశం నిర్మలంగావుంది నక్షత్రాలు గుంపులు, గుంపులుగా మెరుస్తున్నాయి ఆకాశంలో ఉత్తరంవైపు ధ్రువ తార వెలుగులను వెదజల్లుతున్నది వీధుల్లో జనసంచారంలేదు. కాళిదాసు భుజంమీద పిల్లవాడితో నడవటం ప్రారంభించాడు హాయిగా, ఏ బాధలూ తెలియకుండా పసివాడు నిద్రపోతున్నాడు తానొక నాడీ బాధ్యతను పరమ పవిత్రమైనదిగా ఎంచి స్వీకరించాడు ఈనాడూ ఆ నిర్ణయానికి తిరుగులేదు. ఆ పసి చేతులకు శక్తి సమకూర్చడం తన విధి ఆ పసి నరాలలో స్వచ్ఛమైన, నిరోగమైన రక్తం ప్రవహించాలి. సమస్త సద్గుణాలనూ రంగరించిపోసి వాణ్ణి ఆదర్శ మానవుడిగా తయారు చెయ్యాలి తన కోసం ఎదుటివారికోసం విరామ మెరుగక శ్రమ చేసే కష్టజీవిగా వాణ్ణి తీర్చిదిద్దాలి భీరుత్వమూ, అలసభావమూ, దుష్టబుద్ధులూలేని పూర్ణ పురుషుడిగా పెంచాలి వాడు పరభాగ్యోపజీవి కాకూడదు వాడు వ్యసనాలకు బానిసఅయి తన శీలాన్నీ, రక్తాన్ని కలుషితం చేసుకునే మూర్ఖుడు కారాదు. ఈ అవ్యవస్థలోనుంచి బలమైన, తేజోవంతమైన, కొత్తతరం ఉద్భవించాలి ఈతరంవారికివున్న రక రకాల బాధలు వారికి ఉండరాదు

ఈ కర్తవ్య నిర్వహణమే తనకు తృప్తినిస్తుంది. అదే తనకు శాంతిని ప్రసాదిస్తుంది. అదే తనకు ఉత్సాహానిచ్చి, దిక్కుతెలియజేసి, ముందుకు నడిపించ గలిగిన "ధ్రువతార"

కాళిదాసు నిబ్బరంగా అడుగులువేస్తూ, నిర్జనమైన వీధులలో, భుజాన పసివాడితో వజ్ర సంకల్పంతో నడిచిపోయాడు ★

(అయిపోయింది)

దాచివేయమన్నాడు. తాను మునుపటి ముతక బట్టలు కట్టకున్నాడు. తల్లిని తండ్రిని చెల్లెల్ని తనదగ్గరికి రప్పించుకున్నాడు. తన చెల్లెలు సహాయంతో మునపటి మాదిరిగానే పనిచేయడం ప్రారంభించాడు.

"ఏంచెయ్యను మరి? ఊరికే కూర్చుంటే నాకు మతిపోతోంది. అడ్డంగా బలిసిపోతున్నాను కూడా. ఈపని చేసుకుంటేనే నాకుహాయి!" మంత్రులు ఆశ్చర్యపడ్డారు.

"మరి తమరు మహారాజులు కదా?"

"మహారాజయినా సరే, తన తిండికి తాను కష్టపడి పనిచేయడంలో తప్పులేదు." కొన్నిరోజులు తరువాత కోశాధికారి వచ్చి దేవయ్యతో మనవిచేశాడు. "ప్రభూ ధనాగారంలో దమ్మిడిలేదు. ఉద్యోగస్థులకి జీతాలు యివ్వడం యెలాగో అర్థం కావడంలేదు."

"అయితే యివ్వడం మానేయండి?"

"మానేస్తే ఉద్యోగులెవరూ పనుల్లోకి రారు ప్రభూ!"

"మరీమంచిది పనులు మానేయమనండి. మా పనులు మానేసినా, తమ స్వంతపనులు చేసుకుంటారేమో? లేదా కుప్పలు కుప్పలుగా పెరిగిపోయిన ఎరువును బండ్లకి తోలి పొలాల్లో పోయమనండి."

ఈ సంభాషణల సారం ప్రజలంతా గ్రహించారు. దేవయ్య ఎంత తెలివితక్కువ వాడో అందరికీ అర్థమయిపోయింది. చివరికి ఉండబట్టలేక మహారాణి అడిగివేసింది కూడా "ప్రభూ! ప్రజలంతా మిమ్మల్ని తెలివి తక్కువ వాడని అంటున్నారు."

దేవయ్య కథ

(23-వ పేజీ తరువాయి)

"అసలీ మనకేంపోయింది."

మహారాణి ఈ విషయం గురించి అనేక విధాల ఆలోచించింది. ఆలోచించినా ఆమెకి కూడా మతిపోతుందనిపించింది. "నేనుమాత్రం నాభర్తకెదురాడ గలనా? సూదితో బాటు దారంకూడా పోవలసిందే" అనుకుంది. అనుకుని తన చీనిచీనాంబరాలూ, నగలూ తీసి ఒక దాంట్లో పెట్టింది. అతి సామాన్యమైన దుస్తులు ధరించింది. సూరమ్మ దగ్గరికి వెళ్లి పని నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఆ విధంగా క్రమంగా తన భర్తకి పనిపాటల్లో సహాయం చేయడం నేర్చుకుంది

నటుడు :- (స్టేజి మీద) బావా! ఎక్కడనుండి రాక [పద్యం, కాఫీ, రాగానికి బదులు శ్రీరాగం పాడేస్తున్నాడు.]

తెర వెనుకనుంచి :- ఒరే! అదికాదురా! కాఫీ, కాఫీ!

నటుడు :- (వెనక్కు తిరిగిచూసి) ఈ సీనై పోనీయరా, తాగుతాను.

నలాది యేసురత్నం (పిఠాపురం)

దేవయ్య రాజ్యంలోంచి తెలివైన వాళ్లందరూ వెళ్లిపోయారు. తెలివితక్కువ దద్దమ్మలే మిగిలినట్లయింది.

ఉన్నవాళ్లెవ్వరి దగ్గరా డబ్బులేదు. అందరూ కష్టించి పనిచేసేవారు కడుపుకింత తినేవారు. తమ పొట్టని పోషించుకొనడమే గాక యితరులకికూడా యింత పెట్టగలిగే స్థితిలోకి వచ్చారు.

10

అక్కడ పెద్ద దెయ్యం తన పిల్లలు యింకా వస్తారు, తమ సాము ప్రతాపాలు చెబుతారు, విందామనే కుతూహలంతో ఎదురుచూసింది. ఎంతకి ఎవ్వరూ రాకపోయేటప్పటికి అనుమానంవేసి తనే బయలుదేరింది. తీరా ఆయా ప్రదేశాలకు వెళ్లి చూస్తే, తన పిల్లలు కనిపించక పోగా, పిల్లలు దూసుకుపోయిన చిల్లులు మాత్రం కనిపించాయి. దానికి అంతా అర్థం అయిపోయింది.

"అయితే వీళ్ళపని విజయవంతం కాలేదన్నమాట! నేనే పూనుకోవాలి ఇహముందు. ఆ అన్నదమ్ములు ముగ్గురూ ఎక్కడ ఉన్నారో చూడాలి."

అనుకుని బయలు దేరింది. ముగ్గురూ మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఉండడం కొంచెం యిదిగానే ఉంది. దానికి తోడు ముగ్గురూ హాయిగా సుఖసౌఖ్యాలతో ఉండడం దానికి కళ్ళల్లో కారం జల్లినట్లయింది. వాళ్ళపని పట్టాలని నిర్ణయించుకుంది. ఒక్కొక్కరి దగ్గరికీ బయలుదేరాలనుకుంది.

ముందుగా వస్తాదు వాకయ్య దగ్గరికి వచ్చింది. ఆ రావడం కూడా ఒక యుద్ధవీరుని వేషంలో వచ్చింది. అతనికి నమస్కారంచేసి "వాకయ్య మహారాజా! తమరు మహాఘనులని విన్నాను. యుద్ధం చేయడమే జీవనోపాధిగా పెట్టుకున్నవాణ్ణి కనక సరసులైన తమదగ్గర కొలువులో చేరాలని వచ్చాను" అన్నది.

దాని వేషం అదీచూచి వాకయ్య సంతోషించాడు. యుద్ధసంబంధమైన ప్రశ్నలేవో కొన్ని వేశాడు. దానికి ఆ వీరుడు చక్కగా సమాధానం చెప్పాడు. రాజు మెచ్చుకుని వెంటనే

దేవయ్య కథ

సైన్యాధిపత్యం యిచ్చాడు. కొన్నాళ్ళ తరవాత అతడు వచ్చి "మహారాజా! మనకిఉన్న సేన సరిపోదు. దేశంలో ఉండే యువకులందరినీ సైన్యంలో చేర్పిస్తే, పెద్దసేన తయారౌతుంది. దాంతో ఏదైనా చేయవచ్చు. దానికి తోడు నేను క్రొత్తపద్ధతుల్లో యుద్ధం చేయడం మనసేనకి నేర్పుతాను. క్రొత్త క్రొత్త ఆయుధాలు శతఘ్నులనీ తుపాకులనీ తయారు చేయిస్తాను. అనతి కాలంలో మనసేనకి సమానమైనది లేకుండా చేయగలను. ఇందుకు తమరు అనుమతి-వాలి" అని మనవి చేశా-

మహారాజు వెంటనే అంగీకరించాడు.

మరుక్షణం నుంచీ దేశంలో మార్పువచ్చేసింది. పెద్దపెద్ద కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి. నిరంతరం పనిచేసి వేలకొలది శతఘ్నులను, లక్షలకొలది తుపాకులను తయారుచేస్తున్నారు. దానికి తగిన ప్రేలుడుమందు సరేసరి! దేశంలో ఉండే యువకులందర్నీ ఇష్టం ఉన్నా లేకపోయినా సైన్యంలో చేరమని రాజాజ్ఞ అంతటా ప్రకటించారు. తండోప తండాలుగా వచ్చే యువకులకి ఆ క్రొత్త సేనాధిపతి విచిత్రపద్ధతుల్లో శిక్షణ యిస్తున్నాడు. ఎక్కడచూచినా హడావిడే! అంతా సిద్ధంఅయిన తరవాత వాకయ్య మహారాజు తమ అఖండ సేనావాహినితో ప్రక్క రాజ్యం మీదికి దండెత్తాడు. ఆ రాజు సైన్యాన్ని తమ శతఘ్నులతోటి తుపాకీలతోటి దూది పింజెల్లా ఎగురకొట్టి పడేశాడు. గుక్క తిప్పికోలేక ఆ రాజు వాకయ్యకి దాసోహం అనేశాడు.

ఈ విజయగర్వంతో, క్రొత్త సేనాపతి సలహాతో, వాకయ్య మహారాజు, అప్పటికే పేరుప్రతిష్టలు కలిగిన పారశీక రాజ్యం మీదికి నడిపించాడు సేనలని. ఈ విషయం ముందుగా కనిపెట్టిన పారశీక రాజు తన జాగ్రత్తలో తాను ఉన్నాడు. వాకయ్య ప్రయోగిస్తున్న శతఘ్నులవంటివి, తుపాకులవంటివి తానూ తయారుచేయించి, వాటి ప్రయోగం ... [illegible]

గురువు:– శిష్యా ఈ యుగం పేరు ఏదిరా?

శిష్యుడు:– కలియుగం అని శాస్త్రం చెబుతోంది. ఆకలి యుగం అంటున్నారు బీదా బిక్కీ.

ఏ. వి. మల్లేశ్వరరావు (విజయవాడ)

సైన్యం అంతటికే నేర్పేశాడు. అంతేగాక, వాకయ్యకంటె ఒక అడుగు ముందుకు వేశాడు. తన దేశంలోని యువకులని అందరినే కాక యువతులని కూడా సైన్యంలో చేర్పించాడు. ఆ యువతులకి ఆకాశంలో ఎగిరివెళ్ళి శత్రు శిబిరాలపై అగ్నివర్షం కురిపించే విచిత్ర పద్ధతుల్లో శిక్షణ యిప్పించాడు. రాబోయే యుద్ధానికి అన్నివిధాలా సిద్ధంగా ఉన్నాడు.

యుద్ధం రానేవచ్చింది. ఇరుపక్షాల సైనికులు తలపడ్డారు. తమ తమ ఆయుధాలని నేర్పుగా ప్రయోగించారు. పారశీకరాజు యువతీదళం ఎగిరి వెళ్ళి అగ్నివర్షం కురిపిస్తుంటే వాకయ్య సైన్యం చెల్లాచెదరయిపోయేది. చివరికి వాకయ్య సైనికులంతా పలాయనం చిత్తగించారు. వాకయ్య ఒక్కడూ మిగిలిపోయాడు. శత్రువు లెక్కడ పట్టుకు బంధిస్తారో అని వాకయ్య మహారాజు తన శక్తికొద్దీ పిక్కబలం చూపించాడు.

అక్కడితో పెద్ద దెయ్యం వాణ్ణి విడిచిపెట్టి లాఁప్రపాటి రామయ్యని పట్టడానికి వెళ్ళింది. ఈసారి ఒక పెద్ద వ్యాపారస్థుని వేషంలో వెళ్ళి వాళ్ళ రాజధానిలో మకాం పెట్టింది. అక్కడనుంచి కనిపించిన ప్రతివస్తువును పెద్దధరలకు కొనడం మొదలుపెట్టింది. ప్రజలు తమదగ్గరున్న వస్తువులను అమ్మడం మొదలుపెట్టారు. ఆ వచ్చిన డబ్బుతో రాజుగారి పన్నులు చెల్లించి, యింకా అక్కడ కొలువు చెయ్యడం మానేశారు. మొదట్లో రామయ్యకి ఈ విషయం చాలా బాగుందనిపించింది. తన పన్నులు తనకి వస్తున్నాయి. డబ్బు అలా అలా పెరిగిపోతుంది. యింతకన్నా కావలసిందేముంది?

కాని ఆ సంతోషం ఎంతో కాలం ఉండలేదు.

రామయ్య రాజులుంగారు క్రొత్త భవనం కట్టించుకున్నారు. అంతకంతకీ యెక్కువైపోతున్న డబ్బు దాయడానికిఉన్న భవనాలుచాలడం లేదు మరి. ఆ కట్టదలచుకున్న కొత్తభవనానికి అవసరమైన కలప, గంధపుద్రమానులు తీసుకురావలసిందిగా ప్రజలను ఆజ్ఞాపించాడు. ప్రజలు పట్టుకువచ్చారు కాని, రాజుగారి దాకా రాలేదు. మధ్యదారిలో ఆ కొత్త వ్యాపారి ఆ వస్తువులన్నిం

టిని రెట్టింపు ధరలిచ్చి కొనేశాడు. ఇంకెక్కడా కలప లేదు. రాజుగారి క్రొత్తభవనం ఆగింది.

మరికొంత కాలానికి రామయ్యా రాజులుంగారికి చక్కటి పూల తోట వేయించాలని బుద్ధిపుట్టింది. అందరిని వచ్చి పనిచేయమని, మొక్కలు తెచ్చి నాటమని ఆజ్ఞాపించారు. ఆజ్ఞ ఆజ్ఞలాగే ఉండిపోయింది. ఒక్క మొక్కా రాలేదు. ఒక్కమనిషీ కనిపించలేదు. ఏమిటా అని వాకబు చేస్తే, ఆ క్రొత్త వ్యాపారి ఏదో గోయి త్రవ్విస్తున్నాడనీ, అతను యిచ్చే ఎక్కువ కూలికి ప్రజలంతా అక్కడికే వెళ్ళి పనిచేస్తున్నారని తేలింది. రామయ్యాకి ఏమిచెయ్యడానికి తోచలేదు.

కొన్నిరోజులు పోయిన తరవాత ఎందుకో అవసరం వచ్చి, రామయ్యా మంచిమంచి గుర్రాలను కొనుక్కురమ్మని తన సేవకులకి ధనం యిచ్చి పంపాడు. వాళ్ళు తిరిగి వచ్చి మనవి చేశారు మహాప్రభూ!" దేశంలో గుర్రం అనేది మిగలకుండా ఆ వ్యాపారి కొనేశాడు. ఆ గుర్రాలతో నీళ్లు మోయించి ఆ గోయి నింపుతున్నాడు. మాకు మంచి గుర్రం మాటఎలా ఉన్నా మామూలు గుర్రం కూడా దొరకలేదు."

రామయ్యా రాజులుంగారు మండిపడ్డారు; ఆ కోపంతో ఆ వ్యాపారిని తన రాజ్యంలో ఉండడానికి వీలులేదని ఆజ్ఞాపించారు. ఆ వ్యాపారి కూడా తెలివిగా రాజ్యంలోంచి వెళ్లిపోయి, రాజ్యం పొలిమేరలో మకాం పెట్టాడు. అక్కడ నుంచే అన్నివస్తువులూ కొనడం ప్రారంభించాడు. ఎంతమంది వచ్చినా కూలి ఎక్కువగాయిచ్చి తనదగ్గర ఉంచేసుకుంటున్నాడు. దేశంలో అన్నివస్తువులూ పొలిమేరకి చేరిపోతున్నాయి. రాజుగారి నౌకరులందరూ ఈయన్ను విడిచి అతనిని చేరిపోతున్నారు. కొద్దిరోజులు గడిచేటప్పటికి, రాజుగారి దివాణం ఖాళీ అయిపోయింది. రాజుగారికి ఒక్క నౌకరు లేడు. చివరికి తిండి పదార్థాలుకూడా ఆ కొత్త వ్యాపారి కొనివేయంవల్ల రాజుగారంతటివారికి కూడా తిండిగింజలు కరువయ్యాయి. డబ్బు మాత్రం కుప్పలుకుప్పలుగా వుంది; పిడికెడు మెతుకులకోసం రామయ్యారాజులుంగారు కటకటలాడిపోయారు. ఏం చేయడానికి పాలుపోక ఏడుపు పర్యంతం అయింది.

సరిగ్గా అటువంటి సమయంలోనే వచ్చాడు వస్తాదు వాకయ్యా బికారిలా. "తమ్ముడూ! నా సర్వమూ నాశనం అయిపోయింది. ఇంక నువ్వే దిక్కు. పారశీక రాజు బంధించడానికి కూడా చూస్తున్నాడు. ఎలా కాపాడతావో ఏమో!" అని మొరపెట్టుకున్నాడు.

"నేను మాత్రం ఏమిచేయను అన్నయ్యా! నాకే ఒక్క బియ్యపుగింజ దొరకడం లేదు. నీకేం పెట్టను? ఎలా పోషించను?" అని బిక్కమొహం వేశాడు.

అక్కడితో యిద్దరి పనీ అయిందనిపించింది పెద్ద దెయ్యానికి.

(సశేషం)

చిన్నారి చెల్లాయి

ఎ. పి. చంద్ర

చిన్నారి చెల్లాయి
చిట్టి చేతులతోడ
తల్లివలె పనులెల్ల
తాగూడ చేసేను!

అమ్మతోడనె లేచి
బొమ్మరింటిని వూడ్చి
శ్రద్ధగా కలయంపి
చల్లి, ముగ్గులు వేయు!!

అన్నమూ, కూరలూ
అప్పచ్చు లెన్నెన్నొ
లక్కపిడతల, వంట
లక్కాయై వండేను!!

బొట్టు కాటుక పెట్టి
పట్టుపరికిణి గట్టి
చెక్కబొమ్మకు చేయు
చక్కగా ముస్తాబు!!

పాప ఏడ్చిన దనుచు
పరుగు పరుగున పోయి
ఎత్తుకొని హృదయాన
హత్తుకొని లాలించు!!


చినిపాప దిష్టిచే
చిక్కి సగమయ్యెనని
ఎర్రనీళ్ళను దెచ్చి
బుజ్జిచుట్టూ త్రిప్పు!!

ఆటపాటలయందు
సాటివారలలోన
మిన్న యనిపించుకొను
చిన్నపెద్దలచేత!!

చిన్నారి చెల్లాయి
చిట్టి చేతులతోడ
తల్లివలె పనులెల్ల
తాగూడ చేసేను!! ★

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ వేసుకోండి



ఒకే బిళ్ల చాలును

ఒక బిళ్ల వెల 13 నయా పైసలు

సారిడన్ నొప్పులకు వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మూడు విధములుగా పని చేస్తుంది. నొప్పిని పోగొట్టుతుంది, సేదదేరుస్తుంది, నవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్లనొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, మామూలు అస్వస్థతలు మొదలగు వాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము యిస్తుంది. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తి మోతాదు. పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల చాలును.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

JWT-VT 2000

ఆంతర్యం

(17వ పేజీ తరువాయి)

కొంతమంది స్నేహితులు కాంతారావు వ్యాపకం లేకుండా వుండటానికి అలవాటుపడిపోతున్నాడనీ, వివాహంచేస్తే బాధ్యతనేది తెలిసివచ్చి పరియైన మార్గంలోకి వస్తాడని రఘువయ్యగారితో చెప్పారు. ఆవిషయం కొంతవరకూ నిజమేనని ఆయన కూడా ఒప్పుకున్నారు

కాంతారావుకు వివాహమైనదగ్గర్నుంచి ఇంట్లో ఎక్కువసేపు గడిపేవాడు. కాంతారావు భార్య శశిరేఖ చాలా అమాయకురాలు. ఎంతసేపూ భర్త తనకెదురుగా వుంటే చాలునను కొనేదిగాని, వ్యాపకంగాని అర్జనగాని లేకపోతే తమ భవిష్యత్తు ఎలా గడుస్తుందా ? అన్న ఆలోచన ఆమెకూలేదు

రాఘవయ్యగారుగాని, ఇతరులుగాని వూహించిన మార్పేమీ కాంతారావులో కన్పించలేదు. వివాహమై రెండేళ్ళయినా కాంతారావు ఉద్యోగప్రయత్నం చెయ్యడంగాని, ఏదైనా పని చెయ్యాలన్న ఆత్రుతలోగాని వున్నట్టేలేదు. అయినా రాఘవయ్యగారు ఎక్కువగా విచారించలేదు.

అప్పటికి ధర్మారావు బి ఏ; బి ఇడి పూర్తిచేసి టీచరుపనిలో చేరాడు. తన అన్నగారి గురించి ఎంతో ఆలోచిస్తూ బాధపడేవాడు. తన తండ్రే అతనిని బాగా గారాబంచేసి పాడుచేస్తున్నాడని గ్రహించాడు. అనేకసార్లు తండ్రితో "అన్నయ్య కూడా ఏదైనా వుద్యోగప్రయత్నం చేస్తే బాగుండును" అన్నాడు ఆయన విని, విననట్లూరుకునేవారు.

ఎక్కువసార్లు ధర్మారావు ఈ సంగతి అంటుంటే, "కలిసి రావాలిరా ! మనచేతిలో ఏముంది చెప్పు?" అని విధిమీదకు తోసేసేవారు రాఘవయ్యగారు. అలాగే రోజులు గడిచిపోతూండేవి కాంతారావు ఒకసారి తండ్రి పనిచేస్తున్న జూటుమిల్లులోనే రెండు మూడు నెలలు పనిచేసి మానేశాడు. అతను మానెయ్యడానికి పెద్ద కారణమేమీ వుండదు. ఎవరైనా అతన్నేదైనా పని, 'ఎందుకు సరిగ్గా చెయ్యలేదు ?' అని అడిగితే అతను కోపం తెచ్చుకొని పనిమానేస్తాడు అలాగే యజమాని ఏదో అన్నాడని జూటుమిల్లుపని మానేశాడు.

ధర్మారావు ఈ సంగతి తెలుసుకొని అన్నతో, "అదేమిట్రా అన్నయ్యా ! వాడు ఏదో అన్నాడని పనిమానేస్తే ఎలాగరా ? బుర్ర అమ్ముకొన్నతర్వాత సరిగ్గా పనిచెయ్యాలిగాని, వాడేదో అన్నాడని అసలు మానేస్తే ఎలా ?" అన్నాడు. కాంతారావు ఏమీ జవాబు చెప్పలేదు.

రాఘవయ్యగారు ధర్మారావుమాటలు విని, "వాడికి పౌరుషం జాస్తిరా ఎవరైనా వాడి నేమైనా అంటే వాడు పడడు" అన్నారు

తండ్రికూడా అన్నను వెనకేసుకొని రావడం ధర్మారావుకు చాల కష్టం కలిగించింది" అలాగైతే వుద్యోగమే చెయ్యడం కష్టంకదా నాన్నా !" అన్నాడు

"అవునురా వాడితత్వానికి ఉద్యోగం లాభంలేదురా. వ్యాపారం ఏదైనాచేస్తే మంచిది" అన్నాడు రాఘవయ్యగారు.

ధర్మారావు మెల్లిగా ఆలోచించాడు. తండ్రి చెప్పింది నిజమే. ఉద్యోగమంటే ఒకడన్న మాటల్ని పట్టించుకోకుండా ఉండగలిగినవాడికే సాధ్యమవుతుంది. తన అన్నకి మాట అనిపించుకోకుండా వుండగల సమర్థతలేదు. మాట అనిపించుకొన్నా పని చేయుగల ఓర్పులేదు. తండ్రి చెప్పినట్లు ఏదైనా వ్యాపారం చెయ్యగలడేమో ? మళ్ళీ కాంతారావుకి ఆ తెలివితేటలుకూడా లేవని ధర్మారావుకి అనుమానం. ఏమైనా, ఒక చిన్నకిళ్ళీకొట్టు పెట్టించిచూడాలి అన్నచేత అనుకున్నాడు.

ఒకొక్క కార్యం చెయ్యాలని అనుకుంటూండగానే నెలలూ, సంవత్సరాలూ గడిచిపోతాయి. కాంతారావుచేత కిళ్ళీకొట్టు పెట్టించాలని రాఘవయ్యగారూ, ధర్మారావూ ఆలోచిస్తూండగానే రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. కారణమేమంటే అసలువ్యక్తైన కాంతారావుకి శ్రద్ధలేదు. తక్కినవారికి తీరికలేదు.

ఒక యువకుడికి ఒక ప్రియురాలు ఉంది. ఆమెను అతడు ఎన్నిసార్లు ముద్దు పెట్టుకున్నా ప్రతిసారి కళ్లు మూసుకుంటుంది. అలా ఎందుకుమూసుకుంటుందో వానికి అర్థం గాక ఒక స్నేహితుని అడిగాడు. దానికి కారణం ఏమిటో చెప్పమన్నాడు. ఒకసారి అద్దంలో చూసుకుంటే సంగతి వానికే తెలుస్తుందని వాని స్నేహితుడు చెప్పాడు. వానికి అది అర్థం గాక తెలిసేలాగ వివరంగా చెప్పమన్నాడు దానికి.

పి. రవీందర్ రెడ్డి (హనుమకొండ)

ఈ రెండేళ్ళలోనూ ధర్మారావుకి పెళ్ళికావటం, భార్య కాపరానికిరావటంకూడా జరిగింది. నిర్మల, అంటే ధర్మారావుభార్య, చాలా తెలివైనది ఆమె ఈ ఇంట్లో ప్రవేశించగానే తోటికోడలూ, బావగారూ, వాళ్ళ రెండేళ్ళ సుపుత్రుడూ ఆ యింట్లో ఘరానా అతిథులలాగ చలామణీ అవుతున్నారని, కష్టమంతా తన భర్తదేనని గ్రహించింది అనతికాలంలోనే అన్నదమ్ములిద్దరూ విడిపోవడం శ్రేయస్కరమనీ, దానివల్ల బావగారికి సంసార బాధ్యత తెలిసివస్తుందనీ, భర్తకు బోధపరిచేది. ధర్మారావు ఇన్నాళ్ళూ ఈ విషయం ఈ దృష్టితో ఆలోచించలేదు. పైగా తండ్రికి అన్నమీదవున్న ప్రేమ తెలుసునుకాబట్టే ఎలాగా తండ్రి బ్రతికుండగా అటువంటిది జరగడం కల్ల.

భర్త అభిప్రాయాల్నీ, ఇంట్లో పరిస్థితుల్నీ నిర్మల బాగా అవగాహనచేసుకుంది. అయినా అవకాశం వచ్చినప్పుడల్లా భర్తకు, మామగారికి పెద్దకొడుకుయందున్న పక్షపాతం అసహజమనీ, ధర్మారావూ, రాఘవయ్యగారూ ఓర్పు పట్టబట్టే కాంతారావు అలా చెడిపోయాడనీ చెప్తూండేది. ధర్మారావు భార్యమాటల్ని విని మెల్లమెల్లగా ఆలోచిస్తూ, అవి చాలావరకూ నిజాలని నమ్మే స్థితికి వచ్చాడు.

కిళ్ళీకొట్టు పెట్టిస్తే కాంతారావు బాగుపడతాడేమోనని, నాలుగైదు వందలు ఖర్చుపెట్టి కొట్టు తయారుచేయించి, కొన్ని సోడాబుడ్లు, స్టేషనరీ సామానులు వగైరాకూడా పెట్టించి కొట్టు తెరిపించారు కొడుకుచేత రాఘవయ్యగారు. అప్పుడప్పుడు తనూ, ధర్మారావూ వెళ్ళి అజమాయిషీ చేస్తూండేవారు.

కొన్నిరోజులు మందంగా నడిచిన తరువాత అమ్మకం హెచ్చు కానారంభించింది రోజుకి అయిదూ పదీ మిగులుతూండేవి. కాని ఆ డబ్బు ఇంట్లో ఖర్చుకివ్వటంకాని, లేకపోతే కొట్లో మరికొన్ని సరుకులు ఖరీదుచేసి పెట్టడంగాని చేసేవాడుకాదు కాంతారావు. ఆ డబ్బు తన యిష్టంవచ్చినట్లు ఖర్చుపెట్టేవాడు. అప్పటికీ రాఘవయ్యగా రేమీ అనలేదు.

నిర్మలమట్టుకు భర్తను హెచ్చరిస్తూండేది. తోడికోడలికి బట్టలైనా సరిగ్గాలేవనీ, ఇంటి ఖర్చుకు కొంత బావగారి నడిగి తీసుకోమనీ, దానితో ఆమెకు బట్టలూ, నగలూ చేయించమనీ ధర్మారావుకు చెప్పేది ధర్మారావు అన్నను "వదినకు బట్టలూ అవీ కొనరా !" అని అంటే కాంతారావు అలాగే అనేవాడుకాని, కొట్టుమీద వచ్చిన డబ్బు ఒక దమ్మిడీ అయినా ఇంటికింద ఖర్చుపెట్టేవాడుకాదు. ధర్మారావుకీ కాంతారావు ఎందుకలా చేస్తున్నాడో అర్థమయ్యేదికాదు. నిర్మలకు రాను రాను సహనం నశించసాగింది.

చివరికిభార్యాభర్తలిద్దరూకాంతారావుకావాలనేఇంటి ఖర్చుకు డబ్బివ్వడం మానేస్తున్నాడనీ, తను గణించిన డబ్బంతా రహస్యంగా దాచుకుంటున్నాడనీ, అది భవిష్యత్తులో ఎప్పుడో అన్నదమ్ములిద్దరూ వేరైనతరువాత తన స్వంతానికి పనికి వస్తుందని అలా చేస్తున్నాడనీ అనుమానపడ్డారు అదే నిజమైననాడు తాము ఎంత తొందరగా వేరైతే అంత మంచిదనుకొన్నారు నిర్మలా, ధర్మారావులు.

రాఘవయ్యగారుకూడా ఇంట్లో పరిస్థితుల్ని కనిపెడ్తూనే వున్నారు ధర్మారావు వూహల్నీ, నిర్మల మాటల్నీ ఆయన అర్థంచేసుకున్నారు. అప్పుడప్పుడు పాతికా ముప్పై ధర్మారావు చేతిలో పెట్టూ, అది కాంతారావు ఇంటిఖర్చుకు తన చేతికిచ్చిన డబ్బు అని చెప్తూండేవారు ధర్మారావుకి ఈ విషయంలో తండ్రి అబద్ధం ఆడుతున్నాడనీ,

కాంతారావుతప్పును కప్పిపుచ్చటానికి ప్రయత్నిస్తున్నాడనీ తెలుసు. అయినా తండ్రియందుగల గౌరవంచేత గుంభనగా వూరుకొని ఆ డబ్బును భార్యకిచ్చేవాడు. ఎందుకంటే సంసారమంతా నిర్మలచేతిమీద నడిచేది.

కొట్టుపెట్టుకున్నైనా బ్రతకగలుగుతాడేమోనని ఆశపడిన తండ్రికి రెండుసంవత్సరాలలోపునే పూర్తిగా ఆశాభంగం కలిగించాడు కాంతారావు. కొట్టుకు వచ్చినవాళ్ళని నిర్లక్ష్యంచేసీ, ముక్కూమొహం ఎరగనివాళ్ళకు అరువులిచ్చీ, ఏరోజు వచ్చినడబ్బు ఆ రోజు తన ఇష్టం వచ్చినట్టు ఖర్చుచేసి కిళ్ళీకొట్టుకూడా నిర్వహించుకోలేక పోయాడు కాంతారావు. పైగా కొట్టు తాకట్టు పెట్టి రెండువందలు అప్పుకూడా వాడేశాడు. పొడాబుడ్డన్నీ బ్రద్దలైపోయాయి. రావలసిన కాతాలన్నీ వచ్చే ఆశ లేకుండా పోయింది. పైగా పరపతి ఏమాత్రం సంపాయించుకోలేకపోయాడు కాంతారావు.

మళ్ళీ యథాప్రకారం ఇంట్లో సోమరితనంగా బీడీలుకాలుస్తూ కూచోడం ప్రారంభించాడు. రాఘవయ్యగారు మనస్సులో ఏం బాధపడ్డారో భగవంతుడికే తెలియాలిగాని, పైకి మాత్ర మేమీ అన లేదు. ధర్మారావూ, నిర్మలా చాలా బాధపడ్డారు. కాంతారావు బాగుపడే మార్గమేమీ వారికి తోచలేదు. ఇంటి ఖర్చుకేనా ఇవ్వకుండా తనకితాను నిరవాకం చేసుకుంటున్నాడేమో ననుకొన్న వూహకూడా, నిజంకాదని రుజువైంది

రాఘవయ్యగారికి పెద్దకొడుకువిషయం తెగని సమస్య అయి బెంగలాగ పట్టుకొని చివరకు మనోవ్యాధిక్రింద పరిణమించింది. తను పిల్లల్ని పెంచటంలో ఏ లోపమూ చెయ్యకపోయినా ధర్మారావు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావడం అవే అవకాశాలుగల కాంతారావు వట్టి అప్రయోజకుడవడం ఆయనను ఎంతో బాధించేది కాంతారావు కొద్దిగా గణించినా ఆయన తృప్తిపడేవారు. కాని అతనికి ఉద్యోగంచేయ్యడం చాతకాదు, వ్యాపారం చెయ్యడం తెలియదు.

నిర్మల బాధపడడం సహజమే! అసలామె ఎంతో మంచిదికాబట్టే ఇన్ని రోజులైనా ఓపిక పట్టింది. లేకపోతే పెద్దవాడైన బావగారూ, భార్యా బిడ్డలతో ఇంట్లో హాయిగా కూర్చొని తినడం, చిన్నవాడైన తన భర్త నానా కష్టాలూ పడి సంపాదించిన డబ్బు తమ బట్టలకూ, సరదాలకూ ఏమీ మిగుల్చుకోకుండా ఇంటిక్రింద ఖర్చుపెట్టడం ఏ స్త్రీ సహించగలదు? రాఘవయ్యగారికి నిర్మలంటే చాలా ఆపేక్ష. పెద్దకోడలు తెలివైనది కాకపోవడంవల్లా, చిన్నకోడలు అన్నీ సర్దుకుంటూ సంసారాన్ని ఒద్దికలోకి తీసుకురావడం, మామగార్ని ప్రత్యేకంగా గౌరవించి కనుక్కుంటుండడంవల్ల నిర్మలంటే రాఘవయ్యగారికి గౌరవం కూడా వుంది.

రాఘవయ్యగారికి జబ్బు చేసింది శరీరంలో బలహీనత ఏర్పడింది మనస్సులో వ్యాకులత హెచ్చవసాగింది. డాక్టర్ని తీసుకురావడం, మందివ్వటం, సేవ చెయ్యటం అన్నీ నిర్మలా, ధర్మారావులే చేస్తున్నారు ఇంట్లో వుండికూడా కాంతారావు తండ్రి

అంతర్యం

గురించి కనుక్కొనేవాడు కాదు. పైగా ఎప్పుడూ మంచంమీదపడుకొని బీడీలు కాలుస్తూ ఆలోచిస్తూ వుండేవాడు

ధర్మారావు కాంతారావు తత్వాన్ని చూసి మండిపడిపోనారంభించాడు. ఏమైనాసరే త్వరలోనే వేరు కాపరం పెట్టాలని నిశ్చయించాడు. తండ్రికంత జబ్బుగా వున్నప్పుడుకూడా అన్న తనకు సాయంగా వుండకపోవడం, పైగా ఇంట్లోవుండికూడా తండ్రికి సేవచెయ్యకపోవడం చూసి ధర్మారావు తండ్రికి జబ్బు తగ్గగానే ఈ విషయం ఏదో తేల్చుకోవాలనే నిర్ణయానికి వచ్చాడు.

చిన్నకొడుకు పడుతున్న చిరాకంతా రాఘవయ్యగారు గమనిస్తూనే వున్నారు. ఆ విషయంలో చిన్నకొడుకుదేమీ తప్పులేదు. బహుశా తన తదనంతరం వారిద్దరూ వేరవక తప్పదేమోననుకుంటూండేవాడాయన. నిజంగా వాళ్ళిద్దరూ వేరైతే తన పెద్దకొడుకు గతేమిటి?

రెండవ తరగతి పెట్టెలో ఎక్కిన ఒక అమ్మాయికి ప్రకృతి దృశ్యములంటే చాలా సరదా. అందుకని ఆమె రైలు వెళుతున్నప్పుడు ఈ కిటికీనుంచి ఆ ఆ కిటికీవద్దకు, ఆ కిటికీనుంచి ఈ కిటికీవద్దకు మారుతున్నది.

అదే పెట్టెలో ఎక్కిన ఒక యువకుడు చాలాసేపటి నుంచి ఇది చూస్తున్నాడు. పోనుపోను అతనిలో ఓర్పు సన్నగిల్లినది. అతడిక ఉండబట్టలేక "ఏమండీ! మీ రీ విధంగా మారుతుంటే రైలు పట్టీలు కొడుతుందని భయంగావుంది" అన్నాడు

కె. వి. చలపతిశాస్త్రి (గుడివాడ)

రాఘవయ్యగారికి జబ్బు ఎక్కువై అవసాన దశ సమీపించింది. డాక్టరు ఆయన రెండు, మూడు రోజులలో చనిపోతాడని చెప్పాడు. అది విన్న కొడుకులూ, కోడళ్ళూ కళ్ళమ్మట సంతత ధారాపాతంగా అశ్రువులు కారుస్తున్నారు. ఆయన చాలా నీరసంగా వున్నారు. చిన్న కొడుకును దగ్గరకు పిల్చారు. నీరసంగా, మెల్లిగా ఆయాసంతో మాట్లాడ నారంభించారు

"నాయనా! . . . . . అన్నీ తెలిసినవాడివి. నాదొక . . . కోరిక. . . .తీర్చాలిరా!" అన్నారు అతికష్టంగా మాట్లాడుతూ.

"చెప్పండి, నాన్నా! మీరేంచెయ్యమన్నా చేస్తాను" అన్నాడు ధర్మారావు దుఃఖం ఆపుకోలేక ఏడుస్తూ.

"నాకు. . . .ఇద్దరు. . . . కొడుకుల. . . . మీదా . . . .ప్రేముంది. నిన్ను. . . .చిన్నప్పటి నుంచీ. . . .కష్టపెడుతున్నాను. కానీ. . . చూడు బాబూ! ఈ అయిదువేళ్ళూ. . . .ఒక్కలా గుండవు నీ అన్న. . . . .సమర్థుడు. . . .కాలేదు. అది నా కర్మ. . . . .వాడిని . . .నీ చేతుల్లో పెడుతున్నాను" అన్నారు రాఘవయ్యగారు కొడుకు వైపు చూస్తూ.

ధర్మారావు తండ్రి ఉద్దేశాన్ని గ్రహించాడు. తండ్రికి అన్నమీదవున్న ప్రేమ తెలుసు. తనకీ బాధ్యత తప్పదు! అయినా ఎంతైనా అతను తన అన్న! తను కాకపోతే అతన్నింకెవ రాదరిస్తారు?

"అలాగే నాన్నా! నువ్వావిషయంలో నిశ్చింతగా వుండు" అన్నాడు ధర్మారావు తండ్రితో. తండ్రియొక్క జబ్బు, అతని కోరికా, ఆయనకూ తమమీదవున్న ప్రేమా, అన్నీ అతనికి జ్ఞాపకం వచ్చాయి. తన అన్న అసమర్థుడు. దాని గురించి తను అతనిమీద కోపంతెచ్చుకొని లాభంలేదు. అతనికోసం తను కొంత త్యాగం చెయ్యవలసిందే! అది తండ్రి కోరిక.

కొడుకు మనోభావాల్ని కనిపెట్టి రాఘవయ్యగారు, అతని చెయ్యి తన చేతుల్లోకి తీసుకొని కొడుకువైపు, సంతోషంగా చూశారు ఆనాటి రాత్రే రాఘవయ్యగారు మరణించారు

కర్మచేస్తున్న రోజుల్లో అందరి మనస్సులూ విచారాతిరేకంచేత స్తబ్ధమైపోయాయి తండ్రి పోవడం ధర్మారావునీ, కాంతారావునీ సమంగానే బాధించింది. నిర్మలకు మామగారు పోవడం తీరని వెల్తిలా కన్పించింది.

పదిహేనురోజుల తర్వాత ఒకనాడు సాయంకాలం ధర్మారావు పడక కుర్చీలో కూర్చుని ఆలోచించసాగాడు తండ్రికి తను ఇచ్చిన వాగ్దానం గురించి. ఆ విషయంలో తను కొంచెం తొందరపడ్డానేమో అనుకున్నాడు పైగా భార్య కీవిషయం చెప్పలేదు

ధర్మారావుకి, గతించిన విషయాలన్నీ జ్ఞాపకానికి రాసాగాయి. తల్లిపోయినబిడ్డల్ని—తమను—తండ్రి ఎంత కష్టపడి పెంచాడో, ఆయన ప్రేమ ఎలాటిదో గుర్తుకొచ్చింది. మాతాపితరులు బిడ్డలందర్నీ సమానంగానే ప్రేమిస్తారు. తన చదువుకోసం, అక్కల పెళ్ళిళ్ళకోసం తండ్రి ఎన్నెన్ని కష్టాలు పడ్డాడో లెక్కలేదు తాను ప్రయోజకుడవబట్టి తండ్రి తనగురించి బాధపడనక్కరలేకపోయింది. తన అన్న అప్రయోజకుడవడంవల్ల, తండ్రి ప్రేమ బాహ్యంగా చూపించినట్లు కన్పించింది; కాని అన్న విషయంలో అలాగున్నా, అంతర్యంలో తండ్రి తనను తక్కువచేసిం దేమీలేదు.

ఆ బాధ్యతనే తండ్రి తన కప్పగించాడని ధర్మారావు కర్థమైంది తనతండ్రి ఎంత గంభీర స్వభావంగలవాడో ధర్మారావు గ్రహించాడు. (తను వేరింటికాపురం పోవడంలోని సంకుచితత్వం ధర్మారావుకి తెలిసింది) తండ్రి అప్పగించిన బాధ్యతనే నిర్వర్తించదల్చుకున్నాడు. ఆ నిర్ణయానికి రాగానే ధర్మారావు కేదో తృప్తి లభించినట్లయింది. ★



"పెళ్ళికాని పిల్లలు''లో హరనాథ్, రమణాచలం, పద్మనాభం, జగ్గయ్య, రామకృష్ణ.

సంక్షిప్త వార్తలు

ప్రభుత్వంచే కథాచిత్రాల నిర్మాణం

పూనాలోని ప్రభాత్ స్టూడియోను చేపట్టాలని ప్రభుత్వం చేసుకున్న నిర్ణయ ఫలితంగా ప్రభుత్వమే కథా చిత్రాల నిర్మాణాని కుద్యమించి నవ శకాన్ని స్థాపిస్తుందా అనే సంశయం చిత్ర రంగంలో ప్రబలుతోంది.

భారత చలన చిత్రశాఖ ఈ విషయంపై చాలా కాలంగా పరిశోధనలు జరుపుతోందనీ, ఈ వరకే రెండు కథా చిత్రాలు తయారు చేయటం జరిగిందనీ తెలుస్తోంది శాంతారాం అధవాలే దర్శకత్వం వహించిన 'మిట్టీబన్ గయూసోనా'' కథా చిత్రం నిర్మాణం పూర్తయింది. యం. కృష్ణస్వామి దర్శకత్వాన 'గ్రామ చరిత్ర' అనే తమిళ కథా చిత్రం నిర్మాణంలోవుందిట.

భారతీయులకు సార్వజనీన చిత్రాలు: భక్తవత్సలం సలహా

మన మనస్సులపైన చలన చిత్రాల ప్రభావం అమితమైందని, కేవలం వ్యాపారార్థం, పెద్దలకోసం నిర్మించే చిత్రాలను బాలురు చూడకుండా నిషేధించాలనీ శ్రీ భక్తవత్సలం న్యూఢిల్లీలో అన్నారు.
దేశంలో గాఢ సమైక్యత రావాలంటే ఆ భావం చిన్నతనంనుంచి పిల్లలో పెంపొందాలనీ, అందుకు గాను చిన్నాపెద్ద భేదంలేకుండా అందరు చూచేచిత్రాలను మన నిర్మాతలు నిర్మించాలనీ కూడ శ్రీ భక్తవత్సలం, బాల చలన చిత్ర సంస్థనిర్మించిన జలదీప్'కు తమిళ తర్జుమా 'కలింగరై విలక్కం'ను న్యూఢిల్లీ సప్రూ భవనంలో ప్రదర్శించిన సందర్భంలో అన్నారు.

వంగచిత్ర నిర్మాతగా రమేష్ నాయుడు

సుప్రసిద్ధ నిర్మాత, సంగీతదర్శకుడు శ్రీ రమేశ్‌నాయుడు త్వరలో ఒక వంగచిత్రం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు ఈ చిత్రానికి శ్రీ నాయుడే సంగీతం సమకూరుస్తారట

రాజసులోచనచే నాట్యశిక్షణా కేంద్రం

ప్రసిద్ధ నటి శ్రీమతి రాజసులోచన కూచిపూడి నాట్యశిక్షణాలయాన్ని త్వరలో నెలకొల్పబోతున్నారు. ఈ కేంద్రంలో చేరేవారికి శిక్షణ నిమిత్తం శ్రీ సి ఆర్ ఆచార్యులు అనేవారిని రప్పించటం జరిగింది. ఈ శిక్షణా కేంద్రానికి విజయదశమినాడు ప్రారంభోత్సవం జరుగుతుంది

మొట్టమొదటగా కీలుబొమ్మల చిత్రం

శాంతినికేతన్‌లో శిక్షణపొంది ఇటీవలే వచ్చిన అజయచక్రవర్తి కీలుబొమ్మలతో చిత్రం నిర్మించారు ఇలాంటి చిత్రం రావటం ఇదే ప్రథమం.
ఈ బొమ్మలను శ్రీ అజయచక్రవర్తి స్వయంగా తయారుచేసి చిత్రానికి ఛాయా దర్శకత్వంకూడా వహించారట.

*　　*　　*


ప్రముఖతార మాలాసిన్హా ప్రప్రథమంగా గుజరాతీ చిత్రంలో పాటలు పాడబోతున్నది. ఈమె బిపిన్‌గజ్జార్ నిర్మించబోయే సంగీత చిత్రం 'తానారిరి' లో పాడుతుంది. ఈ చిత్రంలో ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు తాన్‌సేన్‌గా రాజేంద్ర కుమార్ నటిస్తున్నారు.

భారతీయ చలనచిత్రాలపై ఉద్గ్రంథం

భారతీయ చలనచిత్రాలపైన అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంవారు ఒక ఉద్గ్రంథాన్ని ప్రచురించేందుకు పథకం సిద్ధం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలోని చలనచిత్రాల కోర్సు అధ్యాపకులు ఎరిక్‌బర్నే, టెలివిజన్, చలన చిత్రా



'బాటసారి'లో లక్ష్మీరాజ్యం



దొంగలనుండి, క్రూరమృగములనుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాల ఉపయోగకరమైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది, శక్తిమంతమైనది. దీని పెద్ద శబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

ధర	నెం.	333	444	555
	రు.	6	8	13

25 తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరుకేసు రు. 4. పోస్టేజి రు.2. లైసెన్సు అనవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

AMERICAN TRADING COMPANY
(WAP), JULLENDER CITY.




యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.

రుచి



సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును.
హోటళ్లలో వాడబడుచున్నది.
నానాకాస్మటిక్సు, విజయవాడ-2.




రు. 6 కే
రిస్టువాచి!

15 జ్యూయల్సుగిస్టు వాచీలు 5 సం॥ గ్యారంటీ గలవి — చెయిన్‌పద్ధతిన రు. 6/-లకే వస్తుంది.

పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి!


SWISS WATCH Suppliers,
(A P W) Faridabad, (Punjab)

గృహములో వాడదగిన సినిమాగు
ప్రొజెక్టరుకు ఆర్డరు యివ్వండి



మీకుటుంబమునకు ఆనందదాయకమైన వినోద కాలక్షేపం, అద్భుతములు, సాహసములు సినిమాటోనే మా ప్రొజెక్టర్‌తో చూడవచ్చును టార్చి తోగాని లేక ఏ సి/డి సి ఎలెక్ట్రిసిటీతో పని చేయించవచ్చును 35 ఎం ఎం ఫిలింవాడవచ్చు. సినిమావలె చిత్రములు తమంతటతామే వివిధ రంగులలో కదలుచుండను. ఖరీదు రు 15/-; 40′ ఫిలిం & 4′×3′ స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకం ఉచితం పోస్టేజిరు4-50 డీలక్స్ స్పెషల్ రు25; 60′ఫిలిం, స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకము ఉచితం. పూర్తితృప్తి లేనిచో డబ్బు వాపసు. కొద్దిస్టాకు వున్నది. నేడే ఆర్డరు పంపండి.

HollywoodCinemaCorpn(Regd)
(WAM), 2194, Kalyanpura
Delhi -6



సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ



లనుగూర్చి చదువుతున్న ఎస్. కృష్ణస్వామి ఈ గ్రంథాన్ని రచిస్తారు

వచ్చే సంవత్సరం జరుగబోయే 50 వ చలన చిత్ర వార్షికోత్సవసందర్భంలో ఈ గ్రంథాన్ని ప్రచురిస్తారు

భర్తపై నేపథ్యగాయని ఫిర్యాదు

ప్రముఖ నేపథ్యగాయని గీతాదత్ తన భర్త గురుదత్ చిత్ర నిర్మాణ సంస్థపై నేపథ్య గాయక సంఘానికి ఫిర్యాదు చేసింది

తన భర్త నిర్మిస్తున్న 'సాహిబ్ బీ బీ ఔర్ ఘులాం' అన్న చిత్రంలో పాటలకెన్నో పర్యాయాలు అభ్యాసం చేయటం జరిగిందనీ, చివరకు ఈ పాటల రికార్డింగు వేరొక గాయనిచే జరుగవచ్చనీ, తాను అంగీకరించిన ఒడంబడికలో మరొక వ్యక్తి ప్రవేశించరాదని, అలా ప్రవేశించేముందు గాయక సంస్థ అనుమతి తీసుకోవాలనీ ఆమె వాదం

సంస్థ కార్య నిర్వాహకవర్గం ఈ విషయం పరిశీలించింది. ఆ చిత్రంలో గీతా పాడవలసిన పాటలు మరెవ్వరిచేతా పాడించరాదని, అలా పాడించే పక్షంలో తగిన చర్య తీసుకుంటామని చిత్రం సంగీత దర్శకుడు హేమంతకుమార్‌కు తెలియ జరిచింది

రాజకీయాలపై కళావిజయం

ఒకప్పుడు తమ పార్టీసిద్ధాంతాలకు, విశ్వాసాలకు విరుద్ధంగావుండే మతవిషయక పాత్రలు ధరించటానికి నిరాకరించిన తమిళనటులు యం. జి. రామచంద్రన్ (ద్రవిడమున్నేట్రకజగం), యం. ఆర్. రాధ (ద్రవిడకజగం) మనసుకాకపోయినా ధోరణి మార్చుకొన్నారు

ఇప్పుడు యం. ఆర్. రాధ విభూతి, రుద్రాక్షలు సంప్రదాయిక వస్త్రధారణంగల శుద్ధశైవుని పాత్ర ధరిస్తున్నారు

ప్రఖ్యాతనటి శ్రీమతి అంజలీదేవి నిర్మిస్తున్న చిత్రంలో శ్రీ రాధ, మాంత్రికుడు, సాధు, రాజ పురోహితుడు పాత్రలు ధరించబోతున్నారు

అదేవిధంగా శ్రీ యం. జి రామచంద్రన్ కూడా 'పల్లవన్ వాళ్వాన్' చిత్రంలో ఒక గడ్డపుసాధువేషం ధరించి భగవన్నుతి చేస్తారు

ఇలాంటి పాత్రలు ధరించినంతమాత్రాన తమ మానసిక విశ్వాసం, మూఢాచారంపట్ల ప్రాతికూల్యం పిసమాత్రం తగ్గలేదని ఈ నటులు అన్నారు


దీనివల్ల రాజకీయాలపైన కళ విజయం సాధించిందన్నమాట.

విజయవాడలో హందోనో

దుర్గా డిస్ట్రిబ్యూటర్సు సొంత డిస్ట్రిబ్యూషన్‌కు శ్రీ ప్రారంభోత్సవ సందర్భంలో, నవకేతన్‌వారి 'హందోనోం' చిత్రాన్ని స్థానిక పత్రికా ప్రతినిధులకు అలంకార్ థియేటరులో చూపించారు. శ్రీ గిరిజా ప్రసాద్ అధ్యక్షత వహించారు ఇప్పెల నరసింహారావు తేనీటివిందు ...



భాస్కర్ ప్రొడక్షన్స్ వారి మోహినీ రుక్మాంగద లో జమున.



సినిమానటి ఋష్యేంద్రమణి కుమారుని వివాహ సందర్భంలో తీసిన చిత్రంలో వరుడు చి. హరిబాబు, వధువు చి. సౌ. శ్రీలక్ష్మి.



ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి నసురాల్‌లో వాసి, బి. సరోజాదేవి

వార్తాభరణం

బాబూ మూవీస్ సాంఘిక చిత్రం

బాబూ మూవీస్ అనే సంస్థ, దర్శక, నిర్మాత శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో ఒక సాంఘిక చిత్రం నిర్మిస్తున్నారు

తమిళంలో ప్రజామోదం పొందిన మోడరన్ థియేటర్స్‌వారి 'కుముదం' ఈ చిత్రానికి ఆధారం

బాబూమూవీస్‌వారు గతనెల 20 వ ప్రారంభించి ఒక సెట్ను పని పూర్తిచేశారు

ఇందులో నాగేశ్వరరావు, సావిత్రి, వాసంతి, జానకి, సూర్యకాంతం, రంగారావు, నాగభూషణం ప్రభృతులు పాల్గొన్న ఈ చిత్రానికి కథ : కె యస్. గోపాలకృష్ణ, సంభాషణలు : ఆచార్య ఆత్రేయ ఛాయ : పి. యల్. రాయ్. పాటలు దాశరధి, కొసరాజు, శ్రీశ్రీ.

దక్షయజ్ఞం

వరలక్ష్మి ఫిలింస్ పేరిట శ్రీ కడారు నాగభూషణం దర్శకత్వం వహించి నిర్మిస్తున్న "దక్షయజ్ఞం" ఇప్పటికి 7 రీళ్ళకుపైగా పూర్తయింది పార్వతిగా దేవిక, శివుడుగా రామారావు, దక్ష ప్రజాపతిగా రంగారావు, దక్షుని భార్యగా కన్నాంబ, చంద్రుడుగా రామకృష్ణ, రోహిణిగా రాజశ్రీ, నారదుడుగా రఘురామయ్య పాల్గొంటున్నారు

తమిళ, తెలుగు భాషల్లో నిర్మిస్తున్న ఈ చిత్రానికి కళ : తోట, మేకప్ భద్రయ్య, ఛాయ : లక్ష్మణ్ గోరే, నృత్యం పసుమర్తి, సంగీతం . ఎస్. హనుమంతరావు నిర్వహిస్తున్న ఈ చిత్రాన్ని వీనస్ స్టూడియోలో చిత్రీకరిస్తున్నారు

దక్షుడు చంద్రుని కిచ్చిన శాపాన్ని శివుడు పరిహరించగలడని నారదుడుచెప్పే ఒక సన్నివేశాన్ని ఇటీవల చిత్రీకరించారు


చిట్టి తమ్ముడు

విజయగోపాల్ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న చిట్టి తమ్ముడు ఇప్పటికి 10 రీళ్ళకుపైగా పూర్తయింది

ఈ చిత్రానికి ప్రసిద్ధ అమెరికన్ నవలా రచయిత మార్క్‌ట్వేన్ రచించిన "ఆలివర్ ట్విస్ట్" నవల ఆధారం కథానాయకుని (ఆలివర్) పాత్రను వెంకటరమణ అనే బాల నటుడు ధరిస్తున్నాడు

రాజసులోచన, దేవిక, సూర్యకాంతం, సంధ్య, రమణారెడ్డి, రాజనాల, కె వి యస్ శర్మ, కాంతారావు, కుటుంబరావు మొదలైనవారు పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకులు కె. బి జి తిలక్ ఛాయ : లక్ష్మణ్ గోరే సంభాషణలు: కొండేపూడి పాటలు ఆరుద్ర, కళ: తోట, సంగీతం : పెండ్యాల.

ఫిల్మ్‌సెంటరులో తయారవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు ముంగమూరి (బదర్)



'పెళ్ళికాని పిల్లలు'లో జగ్గయ్య

కృష్ణుడుగా హరనాథ్

బి ఎ. యస్ వారు నిర్మిస్తున్న భీష్మ చిత్రంలో వర్ధమాననటుడు హరనాథ్ కృష్ణపాత్ర ధరిస్తున్నారు.

శ్రీ కృష్ణుని సమక్షంలో నిండుకొలువుకూటంలో భీష్ముడు పాండవులతో యుద్ధం వలదని దుర్యోధనునకు బోధించే సన్నివేశాన్ని ఇటీవల వాహినీ స్టూడియోలో చిత్రీకరించారు

ఈ సన్నివేశంలో హరనాథ్ (కృష్ణుడు), యన్. టి. రామారావు (భీష్ముడు), ధూళిపాళ సీతారామ శాస్త్రి (దుర్యోధనుడు), గుమ్మడి వెంకటేశ్వరరావు (కర్ణుడు) ప్రభృతి ప్రముఖ నటులు పలువురు పాల్గొన్నారు

నాటకరంగంలో దుర్యోధనపాత్ర నిర్వహణలో అశేష ప్రజానీకం మన్ననలు పొందిన శ్రీ ధూళిపాళ ఈ చిత్రంలో దుర్యోధనుడుగా, సీతారామ కళ్యాణంలో రాముడుగా ప్రశస్తిగాంచిన యువ నటుడు హరనాథ్ అతి గంభీరమైన కృష్ణపాత్రగా ధరించటమూ ఈ చిత్రంలోని విశేషాల్లో కొన్ని

ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు బి. ఎ. సుబ్బారావు, ఛాయ : రహమాన్

సమాచార చిత్రం 'ఏడుకొండలవాని మహాత్మ్యం'

కల్యాణరావ్ అండ్ కంపెనీ పక్షాన నిర్మాత, దర్శకుడు శ్రీ యస్ దుర్గారావు తిరుపతి బ్రహ్మోత్సవాలను 'ఏడుకొండలవాని మాహాత్మ్యం' అన్నపేరుతో చిత్రంగా నిర్మించారు

సుమారు 4000 అడుగుల నిడివిగల ఈ చిత్రానికి వ్యాఖ్యారచన సముద్రాల. వ్యాఖ్యానం గుమ్మడి, శ్లోకపఠనం : ఘంటసాల, సంగీతం పెండ్యాల సమకూరుస్తారు

* *

చదువుతున్నంతసేపూ చిత్రాన్ని చూస్తున్నా మనేభావన కలిగించేటట్లు, సారధీవారి పక్షాన శ్రీపోతుకూచి సాంబశివరావు రచించిన వెండితెర నవల 'కలిసి వుంటే కలదు సుఖం' మా కార్యాలయానికి చేరింది. ★



'తండ్రులు—కొడుకులు'లో గుమ్మడి



శ్యామప్రసాద్ మూవీస్‌వారి 'స్వర్ణగౌరి'లో కృష్ణకుమారి

కుదరలేదు చివరకు ఆమె భర్తకువేరే వూరిలో ఉద్యోగం యిప్పించి అక్కడ వేరే కాపురం పెట్టిన కొద్ది రోజులలో ఆ వ్యాధిపోయింది ఏ కారణంచేత యీ సొఫెగస్ బిగుసుకుపోయేదో అదే మానసిక కారణంచేతనే గర్భాశయమూ, దానిని అనుసరించిన గొట్టములూ బిగుసుకుపోయి కడుపులోనూ బాధ కలిగేది సంయోగం బాధాకరమయ్యేది. మనస్సుకీ అనిచ్ఛాధీన కండరముల సంకోచ వ్యాకోచాలకూ చాలా సంబంధం వున్నది అల్లాగే అటువంటి కండరములతో ఏర్పడిన అంగములలోవున్న గ్రంథుల స్యందనములకూ మనస్థితికీ చాలా సంబంధం వున్నది. ఫేరింగ్సు చివర ఆరంభమై, మలాశయం చివర అంతమయ్యే జీర్ణనాళం (Alimentary Canal) అంతా అనిచ్ఛాధీన కండరములతో ఏర్పడివున్నదే ఇందులో ఎక్కడయినా స్పేజం రావచ్చును. స్పేజం కేవలం మానసిక కారణాలవల్లనే వస్తుందని చెప్పడానికి వీలులేదు. కాని అణుచుకున్న మనో వ్యథ స్పేజం రావడానికి ముఖ్య కారణాల్లో ఒకటి

ఈ సొఫెగస్ పై భాగంలో స్పేజం ఏర్పడ్డట్లే, దాని చివరిభాగం డయాఫ్రమును చొచ్చుకుని కడుపులో ప్రవేశించేచోట ఉండేస్ఫింక్టరు లోనూ స్పేజం యేర్పడవచ్చును

నరాగ్రములు కండరపోగుల్లో అంతమయ్యే చోటును 'సైనాప్స్' (Synapse) అంటారనీ, కండర సంకోచ వ్యాకోచములలో అది ప్రముఖ పాత్ర నిర్వర్తిస్తుందనీ గత వ్యాసములలో తెలియజేశాను. ఇక్కడ నరాగ్రము కండరపోగును అతుక్కొని వుండదనీ, అంటుకుని వుంటుందనీ తెలియజేశాను. ఈ సైనాప్సులలో ఏదో మార్పు వచ్చినందున కండరములు, అతి సంకోచములు పొంది స్పేజం ఏర్పడుతుందని చాలామంది అభిప్రాయం ఏ కారణంచేతనో యీ సొఫెగస్‌లోనుంచి ఆహారం క్రిందికి దిగగానే యీ స్ఫింక్టరు తెరుచుకోక కొద్దిగానో, పూర్తిగానో బిగుసుకుపోతుంది ఆ బిగుసుకుపోవడాన్నిబట్టి, దానిపైనవుండే యీ సొఫెగస్ భాగం ఉబ్బడం జరుగుతుంది. కండరములతో నిర్మించబడిన ఏనాళమైనా తన తరంగ చలనానికి ఆటంకం ఏర్పడ్డప్పుడు ఆ ఆటంక కారణానికిబట్టి ఒక ప్రక్కనో, అన్ని ప్రక్కలనో ఉబ్బడం జరుగుతుంది. జీర్ణనాళము, రక్తనాళములు, వీటితో యీ స్థితి తరుచు ఏర్పడుతూ వుంటుంది. నాళము

మనము-మన దేహస్థితి

(13-వ పేజీ తరువాయి)

ఆటంకానికి పైన సమానంగా కూజాలాగా ఉబ్బడాన్ని భాండీకరణము అనవచ్చును. ఇంగ్లీషులో యీ స్థితిని "ఏకలేషియా" (Achalasia) అంటారు 'కలేసిస్' అంటే వ్యాకోచం, ఏకలేసియా అంటే వ్యాకోచం లేకపోవడం

ఈ స్థితి ఏర్పడడానికి చాలాకాలం పడుతుంది మొదట్లో ఆహారం పోవడం కొంచెం కష్టంగా వుంటుంది తరవాత ఘనపదార్థములు తీసుకున్నప్పుడు అవి కడుపులోకి పోడానికి ఏదో ఆటంకం కలిగినట్లు వుంటుంది తరవాత ఆ ఆటంకం అధికమై ఆదిలో ఘనపదార్థములూ, తరవాత ద్రవ పదార్థములూ కూడా వెనక్కుతిరిగి నోటిలోకి వస్తవి. ఊపిరాడనట్లు గుండెలు ఆగి పోయినట్లు వుంటుంది స్టెర్నంకింద నెప్పి యేర్పడి హృద్రోగం వచ్చిందా అన్న భీతి కలుగుతుంది. కాని యీ నెప్పి మింగినప్పుడే యేర్పడి, అన్నం వెళ్ళి పోగానే తగ్గుతూ వుంటుంది మొదట్లో తినగానే వెళ్ళిపోయినా, యీ సొఫెగస్ సాగినకొద్దీ వాంతి కావడం ఆలస్యం అవుతూ వుంటుంది బాధ అధికం అవుతూ వస్తుంది కొందరు గర్భవతులలో గర్భధారణ ఫలితంగా యేర్పడ్డ విష పదార్థముల వల్ల యీ దుస్సంకోచం (స్పేజం) ఏర్పడి, యీస్థితి త్వరగానే యేర్పడవచ్చును

ఈ స్థితి మరీ ముదిరి ఆహారమే లోనికిపోని స్థితి యేర్పడ్డప్పుడు తప్ప రోగి అంతగా చిక్కిపోవడం జరగదు ముదిరింతరవాత, రక్తక్షీణత, కృశించిపోవడం జరుగుతుంది ఇవే పరిస్థితులు యీ సొఫెగస్ క్రిందిభాగంలో కేన్సరు ఏర్పడ్డప్పుడూ ఏర్పడతవి ఎక్సురే సహాయంతో యీ స్థితిని తేలికగా నిరూపించి తగిన చికిత్స చేయవచ్చును. కాని రోగులు, సహాయంచేయగల స్థితిలో రావాలి.

భాండీకరణంలో, వాంతిలో రక్తం సాధారణంగా కనుపించదు కాని యీ సొఫెగస్‌లో కేన్సరు ఏర్పడ్డప్పుడు వాంతిలో రక్తం తరుచు కనుపిస్తుంది స్టెర్నం వెనుక నొప్పి, కేన్సర్లతో మొదటినుంచి ఏర్పడి, క్రమంగా ఎక్కువౌతుంది. రోగి త్వరగా క్షీణించి పొందు రోగానికి గురిఅవుతాడు

పై రెండు స్థితులూ ముదిరినప్పుడు యీ సొఫెగస్‌సాగి, చివరకు పగిలి ప్రాణమోసం రావచ్చును. లేక ఒక ప్రక్కన అర్ధ గోళాకారంగాఉబ్బి బాధగలుగ వచ్చును. కేన్సరు కణములు ప్రక్క అవయవములుగ లోకిపోయి అక్కడ కూడా కేన్సరు ఏర్పడవచ్చును. ఒకప్పుడు దుర్నివార్యమైన కేన్సరువ్యాధి కిరణ చికిత్సతోనూ, శస్త్ర చికిత్సతోనూ పూర్తిగా నివారించబడుతున్నది అయితే రోగులు ఆ వ్యాధి మరీ ముదిరి పోకముందే రావాలి

కొన్ని రోగ పరిస్థితులలో యీ సొఫెగస్‌గోడకూ పరిసరములలోవున్న నిర్మితులకూ, రోగఫలితంగా అతుకులు (Adhesions) ఏర్పడతవి ఈ సొఫెగస్ గోడలోని కండరములు శక్తిహీనములైనప్పుడు (మింగినప్పుడు ముద్దను క్రిందికి తోసేశక్తిపోయి, ఆ గోడ ప్రక్కకుసాగి అర్ధగోళాకృతిగల సంచీలాగాసాగి అందులో ఆహారంచేరి కుళ్ళి యిన్‌ఫ్లమేషన్ యేర్పడవచ్చును ఈ స్థితిని 'డైవర్టిక్యులం' అంటారు నేరుగా పోవలసిన దానిని ప్రక్కకు మళ్ళించడాన్ని 'డైవర్ట్' చేయడం అంటారు ఈ స్థితి నాళాకృతిగల అన్ని అంగములలోనూ ఏర్పడవచ్చును మానుమీద బుడిపెలలాగా యివి కనుపిస్తవి ఇవి చిన్నవైనప్పుడు ఏ బాధా వుండదు కాని క్రమంగా ఇవి సాగి పెద్దవైనప్పుడు వీటిలో ఆహారంచేరి కుళ్ళి దుర్వాసన, వాంతి, మింగడంలో కష్టం కలిగించవచ్చును చిన్న బుడిపెలకు ఏ చికిత్సా అక్కర్లేదు పెద్దవై పై లక్షణాలు ఏర్పడితే శస్త్రచికిత్సకంటె మార్గాంతరంలేదు.

ఈ సొఫెగస్‌లో క్రిందిభాగంలోవున్న వెయినులు పగిలి రక్తస్రావం యేర్పడవచ్చును అక్కడఉన్న అల్సర్లలోనుంచికూడా రక్తస్రావం యేర్పడవచ్చును. ఈ అల్సర్లు అంతకంతకులోతై యీ సొఫెగస్ గోడను తిని రంధ్రం ఏర్పరచవచ్చును ఈ స్థితిలో ఇవన్నీ చాలా అరుదుగా యేర్పడే వ్యాధులు. నోరు పూసినట్లే ఈ సొఫెగస్ కూడా పూచివుండవచ్చును అందుకు కారణం రిబోఫ్లేవిన్ అనేవిటమిన్ బి సముదయంలో ఒకభాగం ఆహారంలో లోపించడం, పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం మింగలేని వస్తువులు మింగడం ఆహారం నమలకుండా అల్లాగే మింగడం ఇవన్నీ యీ సొఫెగస్‌లో అల్సర్లు ఇన్‌ఫ్లమేషన్ ఏర్పరుస్తవి. ★

వాని వంశము వీరపురుష సమృద్ధమై వెలుగుచున్నది

స్వర్గముకంటె శ్రేష్ఠమైనది వేరేయేమియును లేదా? ఉన్నది. స్వర్గముకంటెను శ్రేష్ఠమగు తేజస్సు ఒక్కటే వున్నది అది వ్యష్టి సమిష్టి సృష్టంబయుండు శ్రేష్ఠము విశ్వముకన్నను, సర్వముకన్నను శ్రేష్ఠము. అది అనుత్తమము. అనగా అంతకన్న ఉత్తమము అనునదిలేనిది ఉత్తమలోకములన్నింటియందును ఆ జ్యోతిస్సు ప్రకాశించుచున్నది. హృదయమధ్యమున వున్న పురుషునియందు ఏ తేజమున్నదో, అదియే ఈ తేజస్సు. "ఇదంవావఅస్మిన్ అంతఃపురుషేయత్ ఇదంజ్యోతి తత్ ఏవ"

ఈ పురుషుని గురించియే గాయత్రి చెప్పుచున్నది అసలు గాయత్రి మహిమయే మహీయ

హరివంశం

(15-వ పేజీ తరువాయి)

మైనది వేదము "తావాన్ అస్యమహిమా" అన్నది. ఆ మహిమ మెట్టిది? ఋక్కులచేత చెప్పబడుచున్నట్టిది. తదేతదృచాభ్యనూక్తం అని వేదము చెప్పుచున్నది. ఈ మహత్తుకన్నను గాయత్రిచేత చెప్పబడు పురుషుడు జ్యేష్ఠుడు. "తతోజ్యాయాగ్‌ంశ్చ పూరుషః" ఆ పురుషుడే పరబ్రహ్మము.

సర్వభూతములుగల జగత్తు పరబ్రహ్మమునందొక్కపాదము. సర్వానిభూతాని అస్యపాదం. మరి మూడు పాదములు మిగిలియున్నవి అవి తక్కిన మూడు పాదములును ఆ మూడు పాదములును అమృతమయములగుపరమపదము. అమృతస్యదివి అస్య త్రిపాత్

అట్టి పురుషుని ఏ విధముచూడవలయును? ఈ శరీరమును స్పృశించుము ఏమి అనుభవమగుచున్నది? వేడిమి అనుభవమగుచున్నది అది తేజస్సు యొక్క దర్శనము చెవులను మూసికొనుము. ఏమి అనుభవమగుచున్నది? ధ్వని అనుభవమగుచున్నది వినడము అనుభవమగుచున్నది ఆ వినడము వృషభము చేయు ధ్వనివలె, రథము నడచునప్పుడు కల్గు ధ్వనివలె, అగ్నిజ్వాలలచేతనగు ధ్వనివలెను అనుభవమగుచున్నది. అది ఆ తేజస్సును వినుట. అది బ్రహ్మ పదార్థదర్శనము కల్గుట. అది బ్రహ్మ పదార్థమును వినుట. హృదయగుహాయందలి తేజస్సును ఎరుగుట ★

మనమూ-మన రాష్ట్రం

(11-వ పేజీ తరువాయి)

పరిమితం పోతే ఒక ప్రైవేటు పెట్టుబడిదారులే శరణ్యం. స్థానికంగా రాష్ట్రంలో పెట్టుబడిదార్లు బహుస్వల్పం. ఇతర రాష్ట్రాలవారు ముందుకు రావాలి. ఎవరైనా, ఎక్కడైనా కొత్త పరిశ్రమలు నెలకొల్పాలంటే అందుకు ముఖ్యంగా—ముడి సరుకులు సమీపంలో ఉండటం, చౌకగా విద్యుత్తు, రవాణా సదుపాయాలు, కార్మికజనం ఇన్ని ఉండాలి. విద్యుచ్ఛక్తి రేట్లు, అమ్మకంపన్ను కొంత తగ్గించడంతో సరిపోదు అదీగాక మనం సప్లై చేసేది ప్రియంగా ఉండే థర్మల్ విద్యుత్తేగాని, జల విద్యుత్తు కాదు మన పొరుగున్న ఒరిస్సాలో పరిశ్రమలు ఈ పదేళ్ళలో విపరీతంగా పెరగడానికి కారణం మాచ్‌ఖండ్, డుడుమా, హిరాకుడ్ జల విద్యుత్తు పుష్కలంగా లభించే వీలుండటమే. మనకు మాచ్‌ఖండ్ జల విద్యుత్తు పూర్తిగా వినియోగంలోకివచ్చి, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లు పూర్తి అవుతేగాని పరిశ్రమాభివృద్ధికి ఇప్పుడున్న ఈ లోపం తీరదు పోతే రవాణా సదుపాయాలు చూద్దామా బహుస్వల్పం కొత్త రైలుమార్గాల కోసం ఎంత ప్రయత్నించినా ఫలితంలేకపోయింది. ఇప్పుడున్న రైలుమార్గాలమీద ఎగుమతికి తగినన్ని వాగన్లు కూడా దొరకవు (ప్రత్యేక రైల్వే మండలి ఉంటేగదా) ఇక రేవులా విశాఖ (పెద్దరేవు) కాకినాడ (చిన్నరేవు) తప్ప సముద్రంమీదుగా ఎగుమతులకు ఉపయోగించేవిలేవు హైదరాబాద్‌నుంచి విజయనగరంమీదుగా విశాఖకు కలుపుతో ఒక రైలు మార్గం వేయండని మొరపెట్టుకున్నాం కాని ఆలకించినాథుడులేడు. హైదరాబాదు ప్రాంతం పరిశ్రమల సరుకు విదేశాలకు ఎగుమతి కావాలంటే ఇటు చుట్టుతోవన విశాఖకు రావాలి లేదా అటు మద్రాసు, బొంబాయి పోవాలి మరో గత్యంతరం లేదు పరిశ్రమలు నెలకొల్పేవారికి సరుకు ఉత్పత్తే ప్రధానంగాదు. దానిని ఎగుమతి చేయగలగటం కూడా ముఖ్యం. అందుకే రైలు, రేవు సౌకర్యాలున్న బొంబాయి, కలకత్తా, మద్రాసులవంటి మహా నగరాలలో ఎన్నో పరిశ్రమలు వెలుస్తున్నాయి.

ఇన్ని సదుపాయాలు కల్పించి, ఇతర రాష్ట్రాల వారిని విరివిగా ఆకర్షించగల స్థితిలో ఉన్నప్పుడే రాష్ట్రంలో పరిశ్రమాభ్యుదయానికి తగిన వాతావరణం, రంగస్థలం ఏర్పడిందని అనుకోవాలి.

* * *

రాయలసీమలో శాశ్వతంగా క్షామాన్ని నివారించేందుకు కేంద్రప్రభుత్వం ఒక బృహత్పథకాన్ని తయారుచేసిందని అక్టోబర్ 15 న ఆ పథకం గురించి హైదరాబాదులో కేంద్ర రాష్ట్ర మంత్రుల మధ్య చర్చలు జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇటీవల చెప్పారు. ఆ చర్చలు ప్రారంభమైతేగాని అది ఎన్నికోట్ల రూపాయల పథకమో, అమలవడానికి ఎన్నేళ్ళు పడుతుందో చెప్పలేం.

క్షామం వచ్చినప్పుడల్లా రెండేసి కోట్ల చొప్పున గత అర్ధశతాబ్దంలో (ముఖ్యమంత్రి లెక్క ప్రకారం) 100 కోట్లు ఖర్చు చేశారు తాత్కాలిక సహాయం క్రింద చేసిన ఖర్చే అవడంచే ఇదంతా వృధా అయింది శాశ్వత క్షామ నివారణ గురించి ఆలోచనలు చేస్తూనే ఉన్నారుగాని, అందుకు జరిగిన కృషి మాత్రం నాస్తి. అదిగాక ఇంతవరకు ప్రభుత్వముగాని, ప్రభుత్వం నియమించిన కమిటీలుగాని, చిన్న నీటి వనర్లతో ఈ సమస్య పరిష్కారమవుతుందన్న దృష్టితో వ్యవహరించారు రాయలసీమలో ప్రాజెక్టులు కట్టవలసిన పెద్ద నదులేమీ లేవుగనుక ప్రతివారి దృష్టి చిన్న నీటి వనర్లపై పడటం సహజం అవి అవసరమే కాని, వర్షాధారమైన ప్రాంత మవడంచేత వరసగా ఒకటి రెండేళ్ళు వానచినుకు లేనప్పుడు వాటివల్ల అట్టే ప్రయోజనం కనిపించడంలేదు.

కేంద్రప్రభుత్వపు బృహత్పథకం కూడా కేవలం చిన్న నీటివనర్లే ముఖ్య మనుకున్నట్లయితే శాశ్వత క్షామనివారణకు అది తోడ్పడజాలదు. వర్షాభావం వల్ల పంటలు పోయినా ప్రజలకు బ్రతుకుతెరువుండే ఉపాయం కనిపెట్టాలి. అందుకు పరిశ్రమలను అభివృద్ధిచేసి ఇప్పుడు వ్యవసాయంమీద బ్రతికే జనంలో వీలైనంత ఎక్కువమందిని ఇతర ఉపాధి మార్గాలకు మళ్ళించడం ఒక్కటే మార్గం. రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధి కావలసినంత అవకాశం ఉందని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అందులో అతిశయోక్తి ఏమీ లేదు విస్తారమైన ఖనిజ సంపద ఉంది. రేపు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయితే, జల విద్యుత్తు చౌకగా కోరినంత లభిస్తుంది. ఈ బృహత్పథకంలో ఒకటి, రెండు కొత్త రైలుమార్గాలను చేర్పించడానికి ప్రయత్నిస్తే పరిశ్రమల అభివృద్ధికి కావలసిన [illegible] హంగులూ ఏర్పడతాయి. అయితే ప్రధాన వస్తువైన పెట్టుబడి ఎక్కడనుంచి వస్తుందని ప్రశ్నించవచ్చు. నిజమే. స్థానికంగా పెద్ద పెట్టుబడిదార్లెవరూ లేరు రాష్ట్ర ప్రభుత్వానికి శక్తి చాలదు. రాయలసీమ క్షామాన్ని నిర్మూలించాలన్న శ్రద్ధ, ఆసక్తి నిజంగా ఉంటే, కేంద్రం సహాయపడవలసింది ఇక్కడే. రాయలసీమకు ప్రాణప్రదమైన శ్రీశైలం ప్రాజెక్టును తక్షణం మంజూరుచేయడం, ప్రస్తుత ధోరణి మార్చుకుని కొత్త రైలుమార్గాలకు అనుమతించడం, వీటితోపాటు, కొన్ని పబ్లిక్‌రంగం పరిశ్రమలనుకూడా రాయలసీమకు మళ్ళించటం జరగాలి అంతేకాని బృహత్పథకాన్ని తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం నెత్తిన కొడితే ఒరిగేదేమీ లేదు. అటువంటి పథకా లెవరైనా తయారు చేయవచ్చు. ఉన్న యిబ్బందల్లా అమలు జరపడంలోనే కనుక కేంద్రప్రభుత్వం తాము తయారుచేసిన ఈ బృహత్పథకం అమలుకు బాధ్యత, భారం సంపూర్ణంగా వహిస్తేనే తప్ప రాయలసీమకు మోక్షంలేదు. ★



హైద్రాబాదులో రోడ్డురవాణాసంస్థ ఇటీవల ప్రవేశపెట్టిన క్రొత్తరకం బస్సు

(9-వ పేజీ తరువాయి)

లించగా అవి ఇంకా అందంగా కనిపించాయి. నొక్కు నొక్కుల జుట్టుతోవి! తలవెంట్రుకంత సన్నమైనవి! ఇన్నాళ్లయి ఆ వీధిలో తిరుగుతున్నా ఎప్పుడూ తారసిల్లనివి! ఆమె ఎవరో! . శేఖరం లేచి వెళ్లబోయినాడు. కడుపులో బావురు మంది. ఆకలి .. ఆకలి వేస్తున్నది! 'ఇంత అన్నం తినేసి వెళ్లి చూద్దునా—అన్నానికి రాను—ఆకలి లేదు అన్నానుగా—అంటేనేం ఇప్పుడు ఆకలైంది.'

శేఖరం తలగుడ్డ విప్పి పారేసి, నెమ్మదిగా వంటింట్లో ప్రవేశించాడు

"సరే పెట్టు—తినకపోతే నీకు కోపం అన్నాడు ఉద్ధరిస్తూ. తొందరగా లేచి వాళ్లమ్మ వెండికంచం వేసి అన్నీ వడ్డించింది. తిన్నంత తిని, పారేసినంత పారేసి, ఇన్ని నీళ్ళు తాగి లేచి వెళ్లి చెయ్యి కడుక్కున్నాడు. కడుక్కున్న చేతులు తుడుచుకోకుండానే వెళ్లి సైకిలుమీద లంఘించాడు. సైకిలు డిటెక్టివ్‌గారి మోటారు సైకిల్లా [illegible]. ఇందాకటి స్థలం వచ్చింది. శేఖరం ఆగాడు .... ఒక కాలు మాత్రమే కింద పెట్టాడు అటూ [illegible] చూశాడు .... ఒకప్రక్క దాబా కనిపించింది. రెండోప్రక్క మామూలు చిన్న యిల్లు! చిన్న యింట్లోకి తొంగి చూశాడు. ఎవడో ముసలాడు దగ్గుతూ అరుగుమీద కనిపించాడు 'ఛా' అను కున్నాడు ఆ భువనైకసుందరి చచ్చినా ఈ పూరి కొంపలో నివసించదు. ఈ దాబా యిల్లే అయి ఉండాలి. పైగా తలవెంట్రుకలు ఎగిరి రావ టానికి దాబా ముఖ్యం కూడాను. ఆ యింటి ముందుదాకా వచ్చాడు. వీధి గుమ్మంలో ఓ అబ్బాయి ఓ అమ్మాయి ఆడుకుంటున్నారు.

"ఇదిగో అబ్బాయీ, అమ్మాయీ—మాట" అన్నాడు శేఖరం నెమ్మదిగా.

వాళ్ళు రాగానే వాళ్ళ నోళ్లల్లో పిప్పరమెంట్లు పెట్టినట్టు—చెయ్యిపెట్టి తీసేసి—

"నే నడిగినదానికి సమాధానం చెబితే యిస్తాను. ఇట్టా [illegible]" అని వాళ్లను దూరంగా తీసుకు పోయాడు

"మీ రిద్దరూ ఏమవుతారు ?"

"ఇతను మా బాబీ" అంది పిల్ల.

"అది సరే, ఏమవుతారూ అని."

వాళ్ళ కర్థం ఐనట్టు లేదని అతనే తెలుసు కున్నాడు.

"మీ అక్కయ్య ఏం చేస్తోంది ?"

"నాకు అక్కయ్య లేదు" అంది పిల్ల.

"నీకు ?"

"లేదుగా" అన్నాడు పిల్లాడు.

కొంపదీసి అమ్మ కాదుగద! శేఖరం అమాంతం సైకిలెక్కి పారిపోదా మనుకున్నాడు.

"మీ యింట్లో ఎవరెవ రుంటారు ?"

"మా అమ్మ .... నాన్న మరేమో .... తాతయ్యా. పిన్ని ... "

"అహా. పెళ్ళి—మీ పెళ్ళికి చిన్నాన్న ఉన్నాడా? అలా మీకు చిన్నాన్న ఉన్నాడా ?"

"లేదుగా. వస్తాను" అన్నాడా అబ్బాయి నవ్వుతూగా.

అది అర్థమైంది శేఖరానికి. 'రక్షించావుగదురా నా తండ్రి చిన్నవాడ వంటూ" అనుకున్నాడు. కో అలా తను యిద్దరికీ యిచ్చి ఏదన్నా కొనుక్కోండి అన్నాడు. వాళ్ళు వెళ్ళాక మళ్ళీ సందేహం ఒకటి వచ్చిపడింది. 'లేదుగా, వస్తాను' అంటే ఇంకో పూర్ణుండి కాదుగదా! కాకపోయినా ఎవడన్నా ఉన్నాడేమో! ....

వీధి గుమ్మంలో అతను పారేసిన చెప్పుదెబ్బైంది చుట్టూన చూశాడు—మెరుపల్లే తళుక్కుమంది! శేఖరం గుండెలు కొట్టుకున్నాయి. అవే! సందేహం లేదు. 'ఈ తలవెంట్రుకలు మీవిలా ఉన్నై. పారేసుకున్నారు' అని వెళ్ళి యిచ్చేస్తే ? నవ్వుతుంది ఏమో, 'ఎందుకు తీశావు నువ్వు ?' అని తిడితే ? శేఖరానికి తోచలేదు. ఎట్లా? ఆమె ఎవరు? .... పెళ్ళయిందా లేదా ... కాకపోతే పేరూ అదీ ఏమిటి ? .... ఇవన్నీ తెలుసుకోవాలి. ఇంక అక్కడుండటం దుర్లభంగా తోచింది. సైకిలెక్కి సరాసరి యిల్లుచేరి, మళ్ళా పడకగది చేరాడు.

"నాన్నా—చంద్రం — అట్లా ఉన్నావేం" అన్నాడు తండ్రి—వస్తూ.

"ఎట్లా ఉన్నానూ — బాగానే ఉన్నాను నాకేం పిచ్చెత్తనూ లేదు — నేనేం ప్రేమలోనూ ఇరుక్కోలేదు. మామూలుగానే ఉన్నాను. ఎందుకో చిరాగ్గా ఉన్నాను. అంతే" అన్నాడు శేఖరం. శేఖరం తండ్రి వెళ్ళిపోయాడు. తను ఎన్ని అడిగినా వీ డిట్లా వెర్రిగా వాగుతాడు గాని, సంగతి చెప్పడని, శేఖరం బెస్టు ఫ్రెండయిన రామ్మూర్తికి కబురుచేశాడు—రామ్మూర్తి ద్వారా సంగతి లాగాలని.

తండ్రితో మాట్లాడాక, శేఖరం దగ్గర కొచ్చాడు రామ్మూర్తి.

"ఏం జరిగిందిరా ?" అన్నాడు రామ్మూర్తి.

"ఏమీ జరగలేదనే"

"ఏం జరగాలనీ ?"

రామ్మూర్తిని కూచోపెట్టుకుని జరిగిన విషయం అంతా చెప్పాడు శేఖరం "ఎట్లాగయినా నువ్వు వివరాలు లాగాలి. నా మనస్సు మనస్సులో లేదు. నాకు జీవించే ఆశ లేదు. నా జీవితం దుర్భరమైపోతుంది. నా కెందుకీ బ్రతుకో ? సారా సీసాలు తాగుతూ ఎక్కడెక్కడో తిరుగుతాను రామ్మూర్తీ—నన్ను రక్షించు" అన్నాడు శేఖరం భోరున

"నేను కనుక్కుంటానులే. విచారించకు" అని లేచాడు రామ్మూర్తి.

ఆ సాయంత్రానికే రామ్మూర్తి వివరాలు తీసుకొచ్చాడు. ఆ అమ్మాయి పేరు సావిత్రి — పెళ్ళి కాలేదు — సంబంధాలు చూస్తున్నారు. — ఇంటర్ చదువుతూ ఆపేసింది — పెద్ద స్థితిమంతురాలు కాదు !

"డబ్బుదేముందోయ్ — నీ మనస్సు కలిసింది, అదే చాలు" అన్నాడు రామ్మూర్తి.

"అది చాలదు పెళ్ళో ?" అన్నాడు శేఖరం.

"మాట్లాడదామా."

"[illegible]"

ఆ మర్నాటి ఉదయం కోస్తానే సైకిలుమీద సావిత్రి వీధిలో తిరగసాగాడు శేఖరం. తా నీ సైకిలు మీద నుంచి పోతూవుంటే, సావిత్రి తన సైకిలు ఎక్కి ఎదురుగా వస్తూ తన సైకిలును ఢీకొట్టాలి. తాను 'సారీ' అంటాడు ఆమె తల వంచి. అని వెళ్ళిపోతూవుంటే ఆమె, 'నెవర్ మైండ్' అని అదోలా చూస్తూ అక్కడే ఉండిపోతుంది! అందుకని, ఏడు గంటలు మొదలుకొని పది గంటల దాకా ముమ్మూరు మూడు ట్రిప్పులు కొట్టాడు. పదో గంట ప్రాంతంలో సావిత్రి డాబామీద కనిపించింది. శేఖరం చూశాడు. సావిత్రి చూసింది. ఇదే వాళ్ళు మొదటిసారి చూసుకోవటం. తొలి చూపులోనే ప్రేమించాలని ఆమె చూపు అటు తిరక్కుండా ,ధణాల్మని ప్రేమించేశాడు—పైగా మరింత! మామూలుగా సావిత్రి వెళ్ళిపోయింది .... ఈడురోమని శేఖరం సైకిలూ వెళ్ళిపోయింది.

"ఇదండీ సంగతి. మీరు మరి వెనకా ముందూ చూడకుండా వాడికి పెళ్ళి చెయ్యాలి. లేకపోతే వాడు గొడవ చేస్తాడు" అన్నాడు రామ్మూర్తి, సంగతంతా శేఖరం తండ్రి దగ్గర వెల్లడించి.

ఇంటి యజమానురాలు :- (పని మనిషితో) ఏమేవ్! ఆ పింగాణి ప్లేట్లు కాస్త జాగ్రత్తగా పట్టుకెళ్ళు.

పనిమనిషి :- ఫరవాలేదమ్మగారూ! ఇవి తేలికే. పడినా నా కాలుకేం దెబ్బ తగలదులెండి.

వి. వి. రమణారావు (విశాఖపట్నం)

"వాళ్ళెవరో, కుల మేమిటో, గోత్ర మేమిటో, ఆస్తిపాస్తు లేమిటో ...."

"ఓ పక్కనించి మీ ఏకైక కుమారరత్నం బెంగటిల్లిపోతూవుంటే మీరింకా కులగోత్రాలు, ఆస్తిపాస్తులూ అంటూ కూచోండి. నాకేం".

"అయితే తప్పదా ?"

"తప్పదు, మీరయినా వెళ్ళండి, వనిషినయినా పంపించి మాట్లాడించండి." ఆతర్వాత శేఖరం తండ్రి భార్య దగ్గర విషయం అంతా చెప్పి—

"ఇదే సంగతి మనం మరి వెనకా ముందూ చూడకుండా వీడికి పెళ్ళి చెయ్యాలి. లేకపోతే వాడు గొడవ చేస్తాడు" అన్నాడు.

"వాళ్ళెవరో, కుల మేమిటో, గోత్రమేమిటో ఆస్తిపా ."

"ఓ ప్రక్కనుంచి మన ఏకైక కుమారరత్నం బెంగటిల్లిపోతూఉంటే నువ్వింకా కుల గోత్రాలూ ఆస్తిపాస్తులూఅంటూ కూచో, నాకేం!"

"అయితే తప్పదా."

"తప్పదు. నే వెళ్ళి మాట్లాడి వస్తాను" అని లేచాడు

"మనం మగపెళ్ళివారం. మన మెట్లా పోతామండీ ?"

అదీ నిజమే అనిపించింది ముసలాయనకు.

"ఐనా అటువంటివన్నీ ఆలోచిస్తూ కూర్చో టానికి ఇది సమయంకాదు కాబోలే" అన్నాడు.

"ఐతే పురోహితుని పంపండి" అన్నదామె పూర్తి తట్టి.

"ఆఁ, అదన్నీ ఎందుకు. సొంతం వెళ్ళితేనే కదా మగపెళ్ళివారం వెళ్ళినట్టు" అంటూ లేచి పురోహితుని కోసం కబురుచేశాడు ముసలాయన.

శేఖరం పడకగది. శేఖరం దిగులుగా జుట్టు దువ్వుకోకుండా అద్దం ముందు కూచొని అద్దం లోకి చూసుకుంటూ ఉండగా అద్దం వెలవెలా బోయింది. 'సావిత్రీ' అన్నాడు అద్దంలోకి చూస్తూనే. 'ఊఁ' అని వినిపించింది. వెనక్కు తిరిగాడు—సావిత్రి! పొద్దున్న డాబామీద ఏ భంగిమలో ఎట్లా కనిపించిందో అట్లాగే—అట్లాగే—కనిపించింది. శేఖరం 'సావిత్రీ' అంటూ లేచి చరుచన వెళ్ళి ఆమెను కౌగలించుకున్నాడు. కౌగలించుకున్న వెంటనే సావిత్రి కోటుస్టాండుగా మారిపోయింది! 'సావిత్రీ' అని అరిచాడు. ఇంకో మూల కనిపించింది సావిత్రి పకపక నవ్వుతూ. ఈసారి అటు వెళ్ళి 'సావిత్రీ' అని మళ్ళీ కౌగలించుకున్నాడు. అంతలోనే సావిత్రి పూలు పెట్టుకునే పొడుగాటి గాజుకుండీలాగా మారిపోయింది. మారిపోవటమే కాదు — శేఖరం కౌగిలికి ఆ పూల కుండీ నేలమీద పడి ముక్కముక్కలైపోయింది — '—భగిలె తునాతునకలై.....' అని శేఖరం మంచంమీద కూలబడ్డాడు.

"నాయనా, లే బాబూ. పురోహితుడు వెళ్ళాడు. అయ్యో—ఈ కుండీ ఎవరిట్లా పగలగొట్టారు?" అంటూ వాళ్ళమ్మ వచ్చింది.

"ఏ కుండీ అమ్మా ?" అంటూ శేఖరం లేచి, చూసి—"ఇంకెవరు ? పనిమనిషే ఐ ఉంటుంది. దానికి మరీ పొగరెక్కువైంది. దీని కిట్లాకాదు. చెప్తాను. దాన్ని పిలిచి ముందు ఆ పెంకులన్నీ ఏరి బయట పారెయ్యమను. అమ్మా హోప్లెను ఉంది. ఇప్పుడే దాన్ని అడక్కు. ముందు పారేయనీ. తర్వాత చెప్తాను దీని సంగతి! అమ్మా!" అన్నాడు.

మర్నాడు సాయంత్రం రామ్మూర్తి శేఖరం ఇంటికి రాగా తల్లిదండ్రు లిద్దరూ విచారగ్రస్తులై కనిపించారు. ఒకప్రక్క తల పట్టుకుని కూచుని ఉన్న తండ్రీ, ఇంకోమూల గోడకు జేరబడి ఉన్న తల్లీనూ.

"ఏమయిందండీ ?" అన్నాడు ఆత్రుతగా రామ్మూర్తి.

"ఏం చెప్పమంటావోయ్, వాడేమో అట్లా ఉన్నాడు—సంగతేమో యిట్లా ఉంది" అన్నాడు ముసలాయన.

"ఎట్లాఉంది ?"

"సావిత్రి మన శేఖరం కంటె వో సంవత్సరం పెద్దది బాబూ పైగా ఆమెకు పెళ్ళి నిశ్చయం అయిపోయిందట కూడాను"

"ఆఁ!" అన్నాడు రామ్మూర్తి.

"ఆఁ!" అన్నాడు తండ్రి.

"ఈ సంగతి చెబితే నా పసివాడు ఏమైపోతాడు ? వాడి మనస్సు ఎంత క్షోభ పడుతుందో, ఇంత చిన్న వయస్సులోనే వాడికీ కష్ట

చంద్రశేఖరుని కథ

లెందుకు తీసుకొచ్చావురా నారాయణమూర్తి" అన్నది తల్లి.

"ఏ నారాయణమూర్తి ? మా స్నేహితుడేనా ?" అన్నాడు రామ్మూర్తి ఆత్రుతగా.

"కాదు నాయనా, భగవంతుడు ... నో ఏడు కొండలవాడా—వెంకటరమణా .... మా అబ్బాయిని మళ్లా మామూలు మ[illegible] చెయ్యి .." అని దణ్ణం పెట్టుకుంది

"నేను చెప్తాను వాడికి సావిత్రి వంటి మంచి పిల్లను చూడండి వెంటనే పెళ్లి చేదాం" అని 'శేఖర శయనాగారానికి' దారితీశాడు రామ్మూర్తి.

గదిలోకి వస్తూనే రామ్మూర్తి ప్రారంభించాడు.

"శేఖరం—నువు విచారించకు. నేను చెప్పింది విను 'ఎంతవారికిగాని దైవ మలంఘ్యము ప్రాప్తించిన వ్యసనమునకు ప్రతీకారము విచారింపవలె గాని, రిచ్చపడి యుండ దగదు. .' అని మనం మిత్రలాభములో చదువుకొన్నాము. ఎంతటి వారికైనా కష్టాలు తప్పవు వచ్చిన కష్టాలను దాటగల్గటమే మానవ లక్షణం. కష్టసుఖాలు కావడి కుండలు. సుఖదుఃఖాలు లేనిదే మానవజన్మ పూర్తి కాదు వెలుగునీడలవలె ఈ సుఖదుఃఖాలు మానవ జీవితంల పగలూ రాత్రులవలె ...."

"దేనికయ్యా ఈ ఉపోద్ఘాతం ?" అని అరిచాడు శేఖరం

"నువు లేవకు. కూచునే ఉండు ఏంలేదు . సావిత్రేం పెద్ద రంభ కాదు, ఉర్వశంతకన్నా కాదు, మేన కంతకన్నా కాదు ... "

"అనవసరంగా నువు సావిత్రిని ... "

"చెప్పింది విను సావిత్రిని మించినవాళ్ళ ఈ లోకంలో లక్షల మంది ఉన్నారు."

"ఉంటే ఉండనీ. అంతమంది నా కెందుకు ?"

"మధ్యలో రాకు" అని, రామ్మూర్తి లేచి— నెమ్మదిగా నాలు గడుగులు ముందుకు నడిచి— ఆగి — కుడిచేతిని కుర్చీమీద ఆనించి — గోడ వంకే చూస్తూ— "నువ్వు సావిత్రిని మరిచి పోవాలి శేఖరం" అన్నాడు గంభీరంగా.

"నేనా—అసంభవం ! ఐనా ఏమిటిది ? స్నేహితుడివనీ, నాకు న్యాయం చేస్తావనీ, నన్ను ఉద్ధరిస్తావనీ, నా మొరంతా నీకు చెబితే చివరకు నువ్వనేది ఇదా ! వెళ్ళు .... నీ ముఖం నాకు చూపించకు ... కృతఘ్నుడా !"

"సంగతి విన్నా శేఖూ! సావిత్రి నీకంటే పెద్దదిరా "

"ఆఁ!"

"అవున్నా—పైగా ఆమెకు పెళ్లి కాబోతోంది. శుభలేఖలు అచ్చేయించేశారు "

"ఆఁ!"

"ఆఁ అందుకనే నువ్వు ఇంకో అమ్మాయిని చేసుకుందువుగాని."

"నువ్వే చేసుకో. నాకొద్దు ... నాకొద్దు . . సావిత్రి ! ." అని శేఖరం ఒకసారి కేకపెట్టి దిండుమీద తల బాదుకుని, ఏడవసాగాడు.

నో నిముషం ఏడ్చి— తపేమని లేచి నించుని—

"పెద్దయితే ఏం—తప్పా ! రాముడి కంటె సీత పెద్దది కాదూ, బలరాముడి కంటె రేవతి పెద్దది కాదూ . సునిల్‌దత్ కంటే నర్గీస్ పెద్దది కాదూ .. "

రామ్మూర్తి మాట్లాడలేదు

"మాట్లాడవేం ?"

"ఇవన్నీ ఒప్పుకున్నా—శుభలేఖలు వేయించేశారుగదయ్యా !"

"అవన్నీ చింపి పారేస్తే సరి !"

రామ్మూర్తి నవ్వాడు "నువ్వు శుభలేఖలు చింపెయ్యగలవు గాని, ఆ వివాహమనే కాగితాన్ని చింపెయ్యలేవు నాయనా" అన్నాడు

"ఛీఛీ ఆడదాన్ని నమ్మరాదు సావిత్రి నన్ను మోసం చేసింది ... నన్ను మోసం చేసింది ... మోసం చేసింది . సం చేసింది . చేసింది . సింది .. " అంటూ కుమిలి కుమిలి దుఃఖించ సాగాడు శేఖరం. ప్రక్కనే కూచుని రామ్మూర్తి శేఖరం వీపుమీద చేత్తో చిచ్చికొడుతూ ఉండగా, తల్లిదండ్రులు ప్రవేశించారు

"ఎట్లా ఉంది బాబూ" అన్నాడు తండ్రి.

"శ్ ... కాసేపట్లో నిద్రపోతాడు" అన్నాడు రామ్మూర్తి.

"శబ్దం చెయ్యకుండా వెళ్లిపోవే" అన్నాడు భార్యను.

"నా తండ్రిని నేను చూడొద్దా" అన్నదామె ఏడుపు ఆరంభించబోతూ.

"చూద్దురుగాని—టిక్కెట్టేం లేదు ఇప్పుడిక్కడ ఏడవకండి వాడు బాగానే ఉన్నాడు" అన్నాడు రామ్మూర్తి

ఆమె వెనకాలే భర్త వెళ్లిపోయినాడు

కొన్నిదినాల అనంతరం—

"పెళ్లి జరిగిపోతోంది—నా సావిత్రికి . నా సావిత్రికి .... " అంటూ శుభలేఖ చూస్తూ ఏడవసాగాడు శేఖరం. సరిగ్గా ఇంకో ఆరేడు నిమిషాల్లో పుస్తె కడతాడు. వాడెవడో, వాడు . వాణ్ణే తన్నాలి .... నా సావిత్రిని నాకు కాకుండా చేస్తున్నాడు ...... "

శేఖరం చెవుల్లో మంగళ వాయిద్యాలు ఘోషించసాగినై. సావిత్రి పెళ్లి కూతురు ముస్తాబులో వయ్యారంగా కూచుని, మధ్య మధ్య తన భర్తకేసి చూస్తోంది సావిత్రి వంటి అందగత్తెను పొందబోతున్నందుకు ఆ భర్త మరింత మురిసిపోతున్నాడు . మంగళ వాయిద్యాలు తారస్థాయిలో వినిపించసాగినై. శేఖరం రెండు చెవులూ మూసుకున్నాడు ... ఎట్లా . తన సావిత్రి తనకు కాకుండా పోతోంది . ఈ పెళ్లి జరగాల్సిందేనా... ఏ గాలివానో వచ్చి ఆగిపోరాదూ ... దేవుడా ! ఐదు నిమిషాల్లో గాలివాన తెప్పించరాదుటయ్యా నీకో నమస్కారం పెట్టుకుంటాను ! లేకపోతే, ఉన్నట్టుండి అక్కడికి వెళ్లి సరిగ్గా తాళి కట్టబోతున్న సమయంలో "ఆ—పం—డి" అని కేకపెడితే ?—పెడితే ఆపుతారు అనుకుందాం. తర్వాత జరిగేది ? ఎందుకాపా రంటారు. సావిత్రి నా భార్య అంటాను ... అంటే పిచ్చివాడు అని అంతా తనను

బయటకు తోసేస్తారు కుర్ర వెధవలు 'మజ్నా మూరో' అని రాల్లేసి చావగొడతారు ! . ఇదేం లాభంలేదు .... ఒకవేళ సావిత్రే ఈ పెళ్లి జరగడం ఇష్టంలేక పీటలమీద కూచోకపోతేనో ! ఆ పెళ్లి దుస్తులతోనే దొంగతనంగా పారిపోయి ఏ రైలో ఎక్కిపోరాదా, ఆ రైలు పెట్టెలో తనే ఉండరాదా ! ఆ గదే రైలుపెట్టయింది కాస్సేపు సావిత్రీ తనూ . పెద్ద శయనాగారం అయింది .... తోట అయింది . . పూలవనం ఐంది . . . ఈలోపల అక్కడ పెళ్లి అయింది ! చేతి గడియారం చూసుకుని శుభలేఖ నేల పారేసి భోరుమన్నాడు.

శేఖరం ఆరాత్రి భోజనం చెయ్యలేదు. కాపినీళ్లు తాగి పడుకున్నాడు. రాత్రంతా నిద్ర లేదు. ఆలోచనలు .... కలలు . వూహాలు 'తనువులు వేరైనా మన మనసు ఒకటే గదా ! అని కలవరింతలతో తెల్లారింది లేచి బయటకు వచ్చాడు. ఆకారంతా దెయ్యాల దిబ్బల్లే ఉన్నది. ఇళ్లన్నీ కూలిపోయి ఉన్నైన చెట్లు చచ్చిపోయాయి. ఎక్కడ గాలి లేదు. అంతటా గాలివాన ! .. నీరు . సముద్రాలు .... దిబ్బలు .. నదులు .... ఎండలు . . . ప్రవాహాలు . భూమి బీటలు వారుట .. రాబందులు శవాలు అంతా ఒక 'అతివాస్తవిక' చిత్రమై గోచరించింది ఇక తను చెయ్యాల్సిందేమిటి—చావాలి ! అంతే ! సావిత్రి లేని ఈ జీవితం తన కెందుకు ! వద్దు ! అద్దంలో చూసుకొన్నాడు. జుట్టు రేపుకొన్నాడు ... చొక్కా వోమూల చింపుకున్నాడు . కళ్లు తేలవేశాడు . .. మేడమెట్లు దిగి ఎవరూ చూడకుండా వెళ్లి తోటలో చెట్టుకింద కూచున్నాడు. "హాం" అన్నాడు అది తూచుకుని చూసుకున్నాడు ఆరు కిలోల బరువుంది చాలదని మరో "హాం" ఇచ్చాడు ఇది ఆరు టన్నులుంది ! 'హాం హాం హాం హాం హాం . " అని నవ్వాడు క్రింద ఇసుకలో చూపుడు వేలుతో 'సావిత్రి' అని రాశాడు . చెరిపాడు ... రాశాడు

శేఖరానికి అక్కడ ప్రశాంతత కనిపించలేదు. మేడెక్కి పళ్లు తోముకొని, మొహం కడుక్కొని స్నానం అదీ చేశాడు—కడుపుకు ఆకలవుతోంది గదా అని దానికొక్కస్త టిఫిన్ పడేశాడు ఈ బీభత్స జనాభా గలాభాల వాతావరణం నుంచి దూరంగా ఎక్కడికన్నా పోవాలి ! ...

వెళ్లి వెళ్లి, వెళ్లి వెళ్లి, ఊరవతల శ్మశానం చేరుకొన్నాడు. 'ఆఖరికి అందరూ ఇంతేగదా, నేను యింతేగదా' అనుకున్నాడు శ్మశానం అంతా పరికిస్తూ . . . తను ఎక్కడేనా కూచోవాలి. ఏ చెట్టు కిందేనా ప్రశాంతంగా కూచోవాలి . . . అన్నట్టు—చెట్టు మామూలుగా ఆకులూ, అలములతో వుంటే ఎట్లా ? . . ఎండి మోడై ఉండాలి! అంతా గాలికాడు ఎక్కడా కనిపించలేదు ఒక అతను ఎవరో వస్తూవుంటే అడిగాడు—"ఇక్క డెక్కడయినా ఎండిపోయిన మోడుచెట్టును చూశారా?'

"చూడలేదండీ ఈ వూళ్లో ఆ చెట్లు లేవు గాని, ఇక్కడికి ఉత్తరదిశగా ఆరుమైళ్ల దూరం పోతే ఒక అమ్మవారి దేవాలయం కనిపిస్తుంది. ఆ ఆలయానికి దక్షిణ మూలన పెద్ద వనం ఒకటి కనిపిస్తుంది. ఆ వనంలోంచి పోతే తూర్పు పడమరలకు మధ్యగా కాబోలు, వో మోడుచెట్టుండొ అని నా అనుమానం. సరేగాని, అగ్గిపెట్టె ఉంటే యిస్తారూ ?"

"తీసుకురాలేదండీ."

అతను వెళ్లిపోయాడు. వెళ్లిపోయిన వెంటనే శేఖరానికి భయం వేసింది. అగ్గిపెట్టె అడిగాడు కదా, దెయ్యం కాదుగద ! దెయ్యాలే అగ్గిపెట్టె లడుగుతాయి. పైగా ఇది దెయ్యంపేట. శేఖరం వెనక్కు తిరిగి చూడకుండా గబగబా శ్మశానం దాటాడు. చుట్టూ చూశాడు. అన్నీ పచ్చగా ఉన్న చెట్లే కనిపిస్తున్నాయి. కాలం కాని కాలంలో ఈ సావిత్రికి పెళ్లయిందేం ఖర్మ—అనుకున్నాడు. కాస్త దూరంలో చిన్న మోడు ఒకటి కనిపించింది. ఏం లాభం—క్రింద కూచోటానికి అంతా బురద ! ఒక రాయి ఏదన్నా వేసుకుని కూచుందామని, చుట్టూ ఎంత వెదకినా, దాని దుంపతెగ—ఒక్క రాయీ దొరికి చావలా. ఇంకేం చెయ్యాలి? ఎట్లా తన జీవితం గడవాలి ? .... మోడుచెట్టు నీడలోన గడపరాని కడవరాని ఈ జీవితం వృథా ! వృథా ! ...

రాళ్లు కనిపించకపోయినా శేఖరానికి దూరంగా పుల్లలు ఏరుకుంటూ నలుగురు అయిదుగురు కుర్రాళ్లు కనిపించారు కనిపించట మేమిటి—బ్రహ్మాండమైన వూహ మెరిసింది "కుర్రాళ్లా" అని పిలిచాడు. వాళ్లొచ్చారు

"ఇదిగో, ఈ రూపాయి మీరంతా పంచుకుని, వోపని చెయ్యాలి, చేస్తారా ?"

"చేస్తాం, చేస్తాం"

"ఇదిగో, ఇక్కడీ చెట్టుంది చూశారా— ఈ చెట్టెక్కి మీరు ఆ ఆకులూ అలములూ, కొమ్మలూ అన్నీ పీకి పారెయ్యాలి పారేసి, చెట్టును మోడును చెయ్యాలి"


"వో" అని వాళ్లంతా చెట్టెక్కారు. చేతి కందిన ఆకులూ, కొమ్మలూ లాగి పారెయ్యసాగారు

"ఇదిగో అబ్బాయిలూ ! మరి ఆ పెద్ద కొమ్మలు విరపకూడదు. ఆకులు మాత్రం లాగేసి అవి అట్లానే ఉంచండి. చిన్న చిన్న కొమ్మలన్నీ లాగెయ్యండి ఆఁ .... అట్లా . అట్లా ..." అంటూ కిందపడ్డ ఆకుల్ని కొమ్మల్ని తను దూరంగా విసిరెయ్యసాగాడు

కాస్సేపటికి వాళ్లు కిందికి దిగి—"ఐపోయింది రూపాయివ్వండి" అన్నారు. శేఖరం యిచ్చేశాడు

"ఇంకో రూపాయిస్తే ఆ చెట్టు కూడా పీకి పోగు పెడతాం" అని వో కుర్రవాడన్నాడు.

"ఇంకొద్దురా నాయనా. వెళ్లండి" అన్నాడు శేఖరం వాళ్లు వెళ్లిపోయాక చెట్టుకేసి చూసి గొణుక్కున్నాడు—"పిల్ల మొహం ఈడ్చా రూపాయీ పట్టుకుపోయి, అక్కడక్కడ ఆకు లుంచేశారే వూఁ, కానీ—గుడ్డిలో మెల్ల" అని కింద చతికిలబడ్డాడు సావిత్రి గుర్తొచ్చింది 'హాం' అన్నాడు ఫైనల్‌గా. సావిత్రి పేరు కింద రాశాడు. చెట్టుకు జేరబడ్డాడు. వీపున ఏదో



చంద్రశేఖరుని కథ

గుచ్చుకుంది. ఈ వెధవ చెట్లు ఒకలా ఉగలడే తాయా అనుకున్నాడు

"సా. వి. . త్రి .' అన్నాడు గట్టిగా.

దూరంగా నది ప్రవహిస్తోంది. పిట్టలు అరుస్తున్నాయి. చాకలివాళ్లు గుడ్డ లుతికే శబ్దం వినిపిస్తోంది .. మోదుచెట్టు కింద శేఖరం కదిలి, కాస్త సర్దుకుని నిట్టూర్చాడు. 'సావిత్రి' అన్నాడు. ఏమిటోలా కనిపించింది. ఎంతసేపని ఇట్లా సావిత్రి సావిత్రి అనుకుంటూ కూచోటం! ఇట్లా తను ఒంటరిగా ఈ నిర్జనప్రదేశంలో సావిత్రీ అంటూ ధ్యానం చేస్తూంటే కొంపదీసి ఆ పాత సావిత్రి ప్రత్యక్షం కాదుగదా! శేఖరానికి చిరాకేసింది. 'ఇదేం బాలేదు' అనుకున్నాడు ఒక ఐడియా తట్టింది ఇట్లా పగలు కాకుండా, అర్ధరాత్రివేళ, నడిరోడ్డు మధ్య, దీపస్తంభం కింద కూచుని, కుక్కను పట్టుకుని—'జగమే మాయా, బ్రతుకే మాయా' అని పాడితే! అది కొంత బావున్నట్టు తోచింది కాబోలు—శేఖరం లేచి యింటి దారి పట్టాడు!

ఆ మర్నాడు సావిత్రి అత్తవారింటికి పోతూ ఉంటే వీధి చివరన నించొన్న శేఖరం కళ్ళు తుడుచుకుంటూ 'పయనమయ్యే ప్రియతమా, నను మరచిపోకుమ" అన్నాడు—మాట వరసనీ పాట వరసన పాడదాం అనుకుంటూవుంటే, ఎవడో వో బాటసారి ప్రత్యక్షమై అతన్ని నోరు మెదపనివ్వకుండా చేశాడు సావిత్రి వెళ్లిపోయింది! ఆమెను చూడాలంటే ఆ అత్తవారి వూరేదో కనుక్కుని అక్కడికి పోవాలి శేఖరం వెనకాలే వెళదా మనుకున్నాడు. వెళ్ళి ఏం ప్రయోజనం! ఈ మధ్య దారిలో ఎడారా ఏమన్నానా—ఇద్దరూ ఇసుక తుఫానులో చెయ్యీ చెయ్యీ పట్టుకుని చచ్చేందుకు!

కొన్నాళ్లు గడిచింది. శేఖరం ఎవరితోనూ సరిగ్గా మాట్లాట్టంలేదు—అన్నం తినటంలేదు — నిద్రపోవటమూ లేదు చదువుకు ఏనాడో నామం పెట్టేశాడు కనీసం పత్రికల్లో ప్రేమ కథలు కూడా చదవటంలేదు! అంతా దిగులు వ్యథ. జీవితం వృథా! తల్లీ దండ్రీ రామ్మూర్తీ అందరూ ఎంతో చెప్పారు. అందరికీ ఒకటే సమాధానం—'సావిత్రి'.

"నా బాబుకు ఆ రాక్షసేదో మందు పెట్టింది. లేకపోతే ఇంతగా పిచ్చివాడై పోతాడా! నా బాబును రక్షించు నారాయణమూర్తీ" అని అతని తల్లి బావురుమంది.

"నాన్నా నువు సావిత్రిని మరిచిపోరా ఆమె ఇంకోరి భార్యరా. పైగా నీకంటె పెద్దదిరా" అన్నాడు తండ్రి

"ఆ సావిత్రిని నాకంటె వో సంవత్సరం ముందుగా ఎందుకు పుట్టించావయ్యా వో బ్రహ్మదేవుడా" అని అరిచాడు శేఖరం

"నువ్వు అట్లా బెంబేలు పడరాదు శేఖరం! ఐందేదో ఐంది. నువు సంతోషంగా, హాయిగా, సుఖంగా ఉండాలి రా, ఏ సినిమాకో పోదాం" అన్నాడు రామ్మూర్తి.

"హాయిగా నా బ్రతుకే ఒక సినిమా. ఇక ఈ జీవితం ఇంతేరా రామ్మూర్తీ. నా కింక బ్రతకాలని లేదు ....."

"బాబూ" అంది వాళ్లమ్మ.

"నాయనా" అన్నాడు తండ్రి.

శేఖూ" అన్నాడు రామ్మూర్తి.

కిటికీ దగ్గరనుంచుని బయటి వాతావరణాన్ని చూడటం తప్ప సమాధానం ఇవ్వలేదు శేఖరం

ఆ మర్నాడు రామ్మూర్తి శేఖరం తండ్రి వాళ్ళంతా కూచుని ఆలోచించి, శేఖరానికి వెంటనే పెళ్ళిచెయ్యాలని తీర్మానించారు. చక్కని పిల్లను చూసివచ్చారు. శేఖరంతో ఆ మాటఅంటే అటువంటి మాట గనక మళ్లీ మాటాడితే మాట దక్కదన్నాడు.

"ఎట్లాగయ్యా రామ్మూర్తీ" అన్నాడు తండ్రి.

రామ్మూర్తి గంటసేపు అటూ యిటూ తిరిగి ఆలోచించి తల(బద్దలు కొట్టుకుని, వో వూహ వన్నాడు. పన్ని మునలాయన చెవిలో చెప్పగా ఆయన ముఖం వికసించింది.

"ఒరేయ్ శేఖరం—నీ వ్యవహారం నాకేం నచ్చలేదు. నేను సాక్షాత్తు నీ తండ్రిని. నన్నూ నా మాటనూ ధిక్కరిస్తున్నావు" అన్నాడు కోపంగా.

"నాన్నా"

"నాన్న !. . . . ఇకనుంచి నేన్నీకు నాన్ననూ కాను — నువ్వు నాకు కొడుకువూ కావు నాకు కొడుకు పుట్టనేలేదనుకుంటాను"

"నాన్నా"

"నాన్న ! . . . నీకు నాన్న కావాలనివుంటే నాన్న మాట విని పెళ్ళి చేసుకో లేదా ఈ ఆస్తిలో నీకు దమ్మిడీరాదు !" అని చరచరా నిష్క్రమించాడు మునలాయన

"నాన్నా" అని చేతులు చాచి శేఖరం ఆయన వెనకే వెళ్ళి "నాన్నా" అని గుమ్మంమీదపడి ఏడిచాడు. ఆ వెంటనే శేఖరం విస్తుపోయాడు తన తండ్రికి ఇంత కోపం రావటం తను ఎప్పుడూ ఎరగడు. ఎప్పుడూ లేనిది హఠాత్తుగా ఆయనకు తనమీద ఇంత కోపం వచ్చిందంటే తను అంత కోపం తెప్పించాడన్నమాట అందువల్ల ఆయన అన్నంత పనీ చేసి తీర్తాడు ఈ ఆస్తి తనకు ఇవ్వక పోతే రేపొద్దున్న తను దేశదేశాలూ ఎట్లా తిరగటం! ఒంటరిగా ఒక్కడూ సోఫాలో కూర్చొని నృత్యాలు అయిష్టంగా చూచి, వాళ్ళకు డబ్బూ అదీ ఎట్లా ఇవ్వటం! ఈ తండ్రి ఉన్నవాడున్నట్లుండక—గట్టి చిక్కు తెచ్చిపెట్టాడే! శేఖరం చాలాసేపు ఆలోచించి, ఒక నిర్ణయం చేసుకొన్నాడు తను ఆ అమ్మాయిని పెళ్లాడేస్తాడు పెళ్ళాడితే వచ్చిన నష్టం ఏముంది! దానివల్ల తన ఆస్తి తనకు దక్కుతుంది ఆ పిల్లను ఇంట్లో పడేసి, తను ఎన్ని దేశాలయినా తిరగవచ్చును అందువల్ల 'చేసు కుంటాలే' అని చెప్పదలచుకుని, వాళ్ళ నాన్న దగ్గరకు వెళ్ళి — "చేసుకుంటాను" అన్నాడు

"ఏమిటి — ప్రాయశ్చిత్తమా"

"కాదు — పెళ్ళి"

వాళ్ళ నాన్నకి ఆశ్చర్యంవేసి "ఎవర్ని ?" అన్నాడు

"అదే నువు స్థిరపరిచానన్నావుగా ఆ అమ్మాయిని"

"ఓహో" అనుకుని "ఆహా" అనుకున్నాడు. మునలాయన తలతాటిస్తూ.

"నువు చెప్పిన వూహ దివ్యంగా పని చేసిందయ్యా రామ్మూర్తీ. వాడు పెళ్ళికి ఒప్పుకున్నాడు. బలే నాటకం ఆడించావు. ఇంద కాఫీ తాగు" అన్నాడు మునలాయన రామ్మూర్తి రాగా. "థాంక్స్" అన్నాడు రామ్మూర్తి రెంటికీ చెందేట్టు.

ఒక గొప్పింటి అమ్మాయిని, చక్కనిదాన్ని తీసుకొచ్చి కడు వైభవంగా పెళ్ళి చేశారు శేఖరానికి. ఆ వైభవాన్ని ఒక్క ముక్కలో చెప్పాలంటే—పెళ్ళికొచ్చినవారికి తాంబూలాలు ఇవ్వటానికి—మూడు వేల వందల తమలపాకులు ఖర్చయినాయట! పెళ్ళి కూతురు పేరు రత్నం.

"అందంలోనూ, గుణంలోనూ, పేరులోనూ రత్నమే" అన్నది శేఖరం తల్లి. పెళ్ళి జరిగిన మూడు రోజులకు శోభనం ఏర్పాటు చేశారు. సాయంత్రమే గైరుహాజరైపోయాడు పెళ్ళి

ఒక ధనవంతుడు, ఆయన కొడుకు ఒకసారి ఒక పెద్దపట్టణం పనిమీద వెళ్లారు. కొడుకు ఒక పెద్ద హోటల్లోను, తండ్రి ఒక చిన్న హోటల్లోను బస చేశారు. ఈ విషయం తెలుసుకుని ఒక పెద్ద మనిషి ఆశ్చర్యంగా ఆయన్ను "ఏమిటండీ విచిత్రంగా వుందే," అని అడిగాడట. దానికి తండ్రి నవ్వుతూ "ఇందులో ఆశ్చర్యపడటానికి ఏమీ లేదు. బాగా సంపాదించి ఇవ్వడానికి మా వాడికి తండ్రి వున్నాడు. మరి నాకు లేడుగా" అన్నాడు.

ఎం. ఆర్. విశ్వేశ్ (వస్ట్ బొకారో)

కుమార్డు! అందరూ నచ్చచెప్పి తీసుకొచ్చారు. ఏదో ఆస్తికోసం అని పెళ్ళి చేసుకుంటే, శోభనం ఏర్పాటుచేసి మా యిద్దర్నీ ఆ గదిలోపెట్టి తాళం వేస్తారుట—అనుకున్నాడు కోపంగా ఏం చెయ్యలో అతనికి పాలుపోలేదు "సావిత్రీ సావిత్రీ" అన్నాడు

"ఈ బ్రతుకు ఇంక దుర్భరంరా రామ్మూర్తీ. ఈ అమ్మాయితే నేను కాపురం చెయ్యలేను. ఈ రాత్రితో నా జీవితం ఆఖరు. ఏ బావిలోనో పడి చస్తాను ఆ రత్నం నాకొద్దు.. " అని అరిచాడు

"నీకు దిగులు తగ్గుతుందని పెళ్ళి చేస్తే ఇంకా దిగులు హెచ్చవుతోందేమిట్రా! నీవు అధైర్య పడకు దేవు డిచ్చిన భార్య—ఈమె కాదనకు" అన్నాడు రామ్మూర్తి అతను ఎంత చెప్పినా శేఖరం వినలేదు నిజంగానే భోరున ఏడిచాడు

"వీడు మరి పిచ్చెత్తిపోతున్నాడండీ — జాగ్రత్తగా చూసుకోవాలి ఇంతకూ ఆ యిల్లాలు ఏం నోచుకుందో !" అన్నాడు విచారంగా రామ్మూర్తి శేఖరం తండ్రితో.

"నన్ను ఇంకేం చెయ్యమన్నావయ్యా ?" అన్నాడు మునలాయన గుడ్లలో నీళ్ళు తిరుగుతూ

పూల పాన్పుమీద శేఖరం దిగులుగా కూచుని వుండగా దేదీప్యమానంగా వెలిగిపోతూ రత్నం గదిలో అడుగుపెట్టింది. ఆమె వంక శేఖరంచూచి 'సావిత్రీ' అంటూ లేచి వచ్చి—'నువ్వా' అని, కాస్సేపు అక్కడే నించుని—వెళ్ళిపోయాడు. రత్నం మాట్లాడలేదు. అట్లాగే నించునివుంది. కిటికీదగ్గర నుంచుని బయట వెన్నెల చూస్తున్న శేఖరం అమాంతం రత్నం దగ్గరకొచ్చి—

"అమ్మాయ్! నువు అభమూ శుభమూ ఎరుగని దానివి నా యిష్టం లేకుండా నీకి పెళ్ళి చేశారు. నా మనస్సంతా ఇంకో అమ్మాయిపై నవుంది. నిన్ను నేను అన్యాయం చేస్తున్నానని నువ్వు అనుకో వచ్చును. ఇటువంటి పాపి బ్రతికేకంటే చావటం మేలు. ఏ బావిలోనో పడి చస్తాను. నావల్ల నీకు అపకారం జరిగినందుకు నన్ను క్షమించు. నా కీ జీవితం ఇంక దుర్భరం......దుర్భరం...." అంటూ తలుపు తీసుకుని చరచరా బయటకు వెళ్ళిపోయినాడు! "ఏమండీ, ఏమండీ" అంటూ రత్నం కూడా అతని వెనక పడింది.

కాస్సేపు పోయాక తన కుమారరత్నం, కోడలు రత్నం ఎట్లావున్నారో అని మునలాయన ఆ ప్రాంతాలకు రాగా, గది తలుపులు బారుగా తీసివున్నై. లోపలకు చూస్తే ఎవరూ లేరు 'నాన్నా' అని పిలిచాడు ఆత్రుతగా. 'బాబూ' అన్నాడు ఇంకా ఆత్రంగా. ఈ కేకలకు అతని భార్య కూడా లేచి వచ్చింది

"ఏమేవ్—అబ్బాయి కనిపించటంలేదే" అన్నాడు కాళ్ళు తడబడుతూ

"ఆ! నాయనా, నాయనా ....." అని ఆమె యిల్లంతా పరుగెత్తసాగింది.

"సాయంత్రం అంతా చచ్చిపోతాననే అంటున్నాట్ట నా తండ్రి, ఏ అఘాయిత్యం చేశాడో!" అని మును లాయన భోరు భోరున ఏడుస్తూ పెరటి తలుపులు తీసివుండటం గమనించాడు. "వాడితోపాటు ఇదీ బావిలో దూకిందా భగవంతుడా' అని ఆత్రుతగా పెరటి గుమ్మం దాటబోయి టక్కున ఆగాడు.

బావి దగ్గరగావున్న కొబ్బరి చెట్టుకింద, చందమామ వెలుగులో శేఖరం గుండెలమీద జేరబడి రత్నం చందమామ చూస్తోంది ఆమె మెడలో రెండు చేతులూ వేసి, దగ్గరగా లాక్కుంటూ—"నువ్వుండగా ఆ చందమామ అనవసరం రత్నం" అన్నాడు శేఖరం

ఈ దృశ్యం చూసిన మునలాయనకు వూపిరి ఆడలేదు కలా, నిజమా అనుకుంటూవుంటే రత్నాన్ని తన వేపుకు తిప్పుకుని ఆమె గడ్డంకింద చెయ్యిపెట్టి, శేఖరం తన ముఖం దగ్గరకు లాక్కుంటూవుండగా మునలాయన సిగ్గుపడిపోయి, చటుక్కున వెనక్కు తిరిగాడు అప్పుడే అక్కడికివచ్చి ఈ దృశ్యంచూసి విస్తుపోతున్న అతని భార్య కనిపించింది "నరుసూ" అని రపేమని ఆమెను కావలించుకున్నాడు మును లాయన—అమిత గాఢంగా. ★

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

దిగుమతి చేసుకోవాలా అన్న విషయంమీదనే దిగుమతుల సలహాసంఘం ప్రధానంగా చర్చించింది ఆర్థిక శాస్త్రవేత్తలు, అసోసియేటెడ్ చేంబర్ల ప్రతినిధులు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అధికప్రాముఖ్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. పరిశ్రమలశాఖ సహాయమంత్రి దేశాన్ని త్వరితగతిని పారిశ్రామికం చెయ్యాలని వాదించారు. వాణిజ్యసంఘాల సమాఖ్య ప్రతినిధుల్కు ఆయునను సమర్థించారు "ఇప్పుడున్న పరిశ్రమల ఉత్పత్తిశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలనే నెపంమీద, దేశ పారిశ్రామికాభివృద్ధిని బలిపెట్టలేము" అని మంత్రిగారు ప్రభుత్వ విధానాన్ని వెల్లడిస్తూ ఒక ప్రకటన చేశారు ఈ సమావేశం సెప్టెంబరు 11 వ తేదీన జరిగింది బొగ్గు కొరతను పరిశీలించేందుకు సెప్టెంబరు 13 వ తేదీన 'కుంభమేళా' వంటి మరొక సమావేశం ఏర్పాటైంది. శ్రీ ఎస్ ఎల్ కిర్లోస్కర్ తయారుచేసిన ఒక నివేదికను ఈ సమావేశం పరిశీలించింది అందులో ఆయన వివిధ విషయాలను ప్రస్తావిస్తూ 'ముడిపదార్థాల కొరత, ముఖ్యంగా బొగ్గు కొరత, విరివిగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలో, కొత్త పథకాలనుగూర్చి ఆలోచించే ముందు, ఇప్పుడున్న పరిశ్రమల నిర్వహణ, అభివృద్ధులను పరిశీలించటం అవసరం' అని పేర్కొన్నారు.

సరిగ్గా ఇలాంటి వాతావరణమే ఎగుమతుల సలహా సంఘం సమావేశంలో కూడా కనిపించింది. ఎగుమతులు పెంచేందుకు సరుకుల వినియోగాన్ని చట్టరీత్యా పరిమితం చెయ్యాలనే సూచన వినవచ్చింది అంతేకాని ప్రాథమిక సమస్యలను పరిష్కరించుకొనే ధ్యాసమాత్రం ఏకోశానా వ్యక్తం కాలేదు ప్రజల జీవనప్రమాణం పెరుగుతోంది. దీనివల్ల వారి అవసరాలు అధికమవుతున్నాయి

ప్రభుత్వం మార్కెట్‌లో అయినకాడికి ధనం గుమ్మరిస్తున్నందువల్ల ఈ అవసరాలు ఇంకా ఎక్కువయ్యాయి ఇందుకు చక్కెరవ్యవహారమే నిదర్శనం ఈ పరిశ్రమతాలూకు బుద్ధివంతులు విదేశీమారకం అర్జనపట్ల ఎంతో ఆసక్తి ప్రదర్శిస్తున్నారు అయితే, దేశంలో చక్కెర ధరలు పెంచడానికి అనుమతించాలనీ, ఇతర సదుపాయాలు కలిగించాలనీమాత్రమే వీరు కోరుతున్నారు చక్కెరకు ఈనాడు అధికధరలు చెల్లించవలసిరావటం మామూలు అయింది దీనికి తోడు వినియోగదారుడు ఎగుమతులకోసం సబ్సిడీ కూడా చెల్లిస్తున్నాడు. మన సరుకుల నాణ్యత, పోటీకి తట్టుకోగల ధరలు, వీటివల్లనే ఎగుమతులు పెరుగుతాయికాని, మంత్రులు మారినంతమాత్రాన పెరగవు ఇందుకు దేశంలో పోటీకి అవకాశం ఉండాలి

బొగ్గుకొరతను పరిశీలించేందుకు జరిగిన సమావేశంకూడా అధికవ్యయంతో బుగ్గయింది ఈ బొగ్గునిల్వల ఎల్ల ఒకే ప్రాంతమీద ప్రతిఘటన ఎదురైంది ఏం లాభం? ఆబొగ్గు మంత్రిని కదిలించగలిగితేనా? సమావేశంలో ప్రకటించిన వివిధాభిప్రాయాలను పరిశీలించగలమనిమాత్రమే ఆయన వాగ్దానం చేశారు

దీన్నే ఉదాహరణపూర్వకంగా పరిశీలిద్దాం. కాన్పూరులో బొగ్గు నిల్వ ఏర్పడిందనుకోండి. ఈ బొగ్గును తీసుకువెళ్లే ప్రత్యేక రైలు తిరిగి వచ్చేటప్పుడు గనులవద్దకు ఏమి తెస్తుంది? ఈ విషయం బొగ్గుశాఖ కనవసరమేననుకోండి. రెండోది. లక్నో, అలహాబాదుల్లోని పరిశ్రమలకు బొగ్గును మోటార్లబండ్లద్వారా రవాణా చేసుకోవాల్సి వస్తుంది

ఇప్పు డేర్పడ్డ బొగ్గుకొరతకి కేంద్ర ప్రభుత్వానికి చెందిన నాల్గు పెద్ద సంస్థలు ప్రముఖ భూమికలు నిర్వహించాయి అన్నిటికన్న మిన్న ప్రణాళికా సంఘం ఈ సంఘం అటు ద్వితీయ ప్రణాళికావసరాలకు తగ్గ బొగ్గును రవాణా చేసేందుకు రైల్వే సంస్థకు తగిన నిధులు ఏర్పాటు చేయనూ లేదు, ఇటు రవాణా సదుపాయాలకు తగినట్లుగా అభివృద్ధిని అదుపులో ఉంచనూలేదు పైగా మద్య నిషేధంతో సహా అన్ని విషయాలపైన చక్కని వ్యాసాలు తయారుచేయుటంలో మాత్రం మంచి ప్రావీణ్యం సంపాదించుకొంటున్న దీసంస్థ

ఈ జాబితాలో రెండవస్థానం వాణిజ్య, పరిశ్రమల శాఖది 'ఇప్పుడు ఉన్న పరిశ్రమలలో కొన్ని తాత్కాలికమైన ఇబ్బందులకు లోనయ్యాయనే నెపంతో, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరచే బృహత్కార్యక్రమానికి అంతరాయం కలిగించడానికి ప్రభుత్వం అంగీకరించదు' అని ఆ శాఖ మంత్రివర్యులు చెప్పనేచెప్పారు సరే, కుటుంబ నియంత్రణపైన అంత ధనం ఎందుకు 'దుబారా' జరుగుతున్నట్లుట? పైన చెప్పినట్లుగానే, ఏదో తాత్కాలికంగా ఆహారకొరత ఏర్పడిందే అనుకోండి అంతమాత్రాన జనాభా పెరుగుదలను నిరోధించవలసిన అవసర మేమిటిట? కనుక జనాభా అభివృద్ధిసిద్ధాంతం ఎంత అసంగతంగా ఉందో తెలుస్తోంది

బొగ్గుగంద్రగోళానికి మూడో కారణం రైల్వే శాఖ ఆయాచోట్లకు బొగ్గును చేర్చేందుకు తగిన లైన్ కెపాసిటీ గానీ, వాగన్లుగానీ లేవని నిష్కర్షగా ఒప్పుకోటానికిబదులు రైల్వేశాఖ తమ విజయాలను చాటి చెప్పుకునేందుకు సంవత్సరం నుంచీ, అంకెలగారడీ చేస్తోంది.

బొగ్గుభాగవతంలో అతిముఖ్యమైనది, బొగ్గుగనులశాఖ నిర్వహిస్తున్న పాత్ర. రెండు వ్యతిరేకమైన విధానాలను అనుసరించింది. కాగితంపై మాత్రం భూతలింగం సిఫార్సులు అమలుజరిపింది కాని వాటిని అమలుచేయుటంలో ఏవో కొన్ని లాంఛనప్రాయమైన ఇబ్బందులు చూపటంతో ఆ సిఫార్సులు నిరర్థకమయ్యాయి. 1961 మొదట్లో సమిష్టి ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య రంగంకూడా కొంత ప్రాముఖ్యం వహిస్తుందనీ, కొన్ని రకాల బొగ్గుగనులు (మెటలర్జికల్) వాణిజ్య రంగం యాజమాన్యంలోనే ఉన్నాయనీ తెలుసుకున్నది. దరిమిలా ఏవో కొన్ని సర్దుబాట్లు చేసుకున్నారు. ★

గళ్లనుడికట్టు-73

అడ్డం

1 అధరము.

3 మీగడ ఈవిధంగా ఉంటుంది.

5 ఆయువమట్టుకుకాదు.

7 బైరాగిరంగు.

9 బమ్మెర—

10 ఒక కొలమానము.

11 మూడు సూచించేమాట.

12 ఇంగ్లీషులో రమ్మన్నట్లు ఉన్నా కాయురీసము నకు సంబంధించినదే.

14 వేగము సరయము!

16 బరువుకు సంబంధించినది.

18 త్రాగడమా?

20 పరశురాముడిచేతిలోనిది.

21. గురువుకాదు!

22 బంగారు: అప్పారావుగారి పాట ఒకటి జ్ఞాపకం తెచ్చుకోండి!

23. పాతకముకాదు కారణము.

25 బర్మాలో ఒక వూరు.

29. చిలుక వన్నెలలో పాము.

30. అటునుంచి స్థానముకోసం చూడండి, వితానము అధికమయినదా?

నిలువు

1. చిన్నకాకపోతే?


2 విస్తృతి.

3 హమేషా—(ఈసంచికలోనే!)

4. మండూకము.

5 తర్వాత

6. తెరచాప—వాడుమానముపడితచో చూడండి



7 వేదుకల కూరగాయ.

8. సాయంత్రమనుకునేరు, ఒకసాధన విశేషము!

13. 10 అడ్డం చివర మార్చండి, స్త్రీ అయి పోతుంది.

15 పార్వతి, ఒకనది.

16. చిన్నతీక.

17. కత్తి కన్నా గొప్పదంటారు!

18. కపోతం.

19. భూతకాలం సూచించేది కలగాపులగమై పోయింది


24. ఎక్కువ మాత్రంకాదు.

26 కొండపక్కన ఉండేవూరు, ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు దొరికేచోటు గుర్తుకు రావాలి!

27. భూతము!

28 మనదేశంలో ఉక్కు పరిశ్రమ స్థాపించిన వ్యక్తి పేరు.

72-వ గళ్లనుడికట్టుకు జవాబు



★

"బెర్నార్డ్ షా" తలొంచుకొని ఏదో రాసుకుంటున్నాడు. ఇంతలో ఓ ఫోటోగ్రాఫరు వచ్చి "బెర్నార్డ్‌షా"ను ఫోటో తీసి వెళ్లిపోయాడు. మర్నాడు ఫోటోగ్రాఫర్ నుంచి "షా"కు ఒక ఉత్తరం వచ్చింది. "ఈ ఉత్తరంతో బాటు మీ ఫోటోను పంపియున్నాను. మీకు తెలియకుండా ఫోటో తీశాను. ఒక ఫోటో తియ్యడానికి మూడు వందలు రూ॥లు చార్జి పుచ్చుకుంటాను. కనుక మూడువందలు పంపిస్తారని ఆశిస్తున్నాను." వెంటనే బెర్నార్డ్‌షా ప్రత్యుత్తరం యిలా వ్రాశాడు. "ఈ ఉత్తరంతో బాటు నా 'సంతకం' పంపుతున్నాను. నా 'సంతకం' వెయ్యి రూ॥ల విలువ కల్గిందని నీకు తెలుసు, అందరికి తెలుసు. కనుక నీకు రావలసిన మూడు వందలుంచుకొని, మిగతా ఏడు వందలు తక్షణం పంపిస్తావని ఆశిస్తున్నాను."

పోతిరెడ్డి శ్రీమన్నారాయణమూర్తి,
(చిలకలపూడి)

వచ్చేవారం దసరా ప్రత్యేక సంచిక!

* అమూల్య–యద్దనపూడి సులోచనారాణి (కథ)
* మధుపత్రమ్–మృదంగ (కథ)
* మా హాస్టల్‌లో ఒకరోజు–విశాఖ
  (స్త్రీల హాస్టల్ జీవిత వివరాలు)
* స్త్రీ జనోద్ధరణ ఉద్యమం–
  మనదేశంలో ఈ ఉద్యమం (వ్యాసం)
* చదువుకున్న అమ్మాయి–మందరపు లలిత
* చీరలు–దేవిక చిత్రాలు
* కొన్ని వంటలు
* ఎప్పుడూ–ఇంతే ప్రత్యేకం
* వనితాలోకం, వ్యాసాలు, డిజైన్‌లు
* బాపు ప్రత్యేక కార్టూన్‌లు

రైల్వే ప్లాటుఫారంపై ఓ అమ్మాయి నిలబడింది. ఓ విద్యార్థి ఆమె చూచేట్లుగా ఎదురుగా షర్టు కాలరు సర్దుకుంటూ నిలబడ్డాడు.

కొంతసేపటికి ఆ అమ్మాయి, అతని దగ్గరికివచ్చి యిలా అంది.

"మీరెక్కడికి వెళ్తున్నారండీ?"

"అబ్బే! ఎక్కడికీ లేదండీ–ఇలా షికారు కొచ్చానండీ" అన్నాడు.

"మీరేం అనుకోకపోతే–నాకు–ఓ వాల్తేరు టిక్కెట్టు–తీసియిస్తారా?"

"ప్లీజ్!"

అని వయ్యారంగా అంది.

అతడు'అయి'సైపోయి"ష్యూర్లీ–యిలా యివ్వండీ"అంటూ డబ్బు తీసుకువెళ్ళి ఓ టిక్కెట్ తెచ్చి యిచ్చాడు. ఆమె "థాంక్స్! మీలాంటివాళ్లు ప్లాటుఫారంమీద తిరగటం మాలాంటి వాళ్ళకు చాలా ఉపయోగమంటూ వెనక్కి తిరిగి పోయింది.

బి. ఎ. రాజు (సామర్లకోట)


* * * *

తండ్రి :- "నువ్వు చదివి ఏడ్వడానికి ఈ పాత పుస్తకం చాల్లేరా!"

కొ :- "ఈ పుస్తకం ఇదివరకే ఒకడు చదివి ఏడ్చిందే నన్నా."

మధు (వేములవాడ)

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



గ్రా మో న్ము ఖు లు